# వరంగల్ వార్త



వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

గురువారం 12, జూన్ 2025 16 పేజీలు



అక్షరమే ఆయుధంగా అవినీతిని ఎండగడుతూ సృజనాత్మకతతో ముందుకు సాగుతున్న వార్త 29వ వార్షికోత్సవం సందర్భంగా యాజమాన్యానికి, సిబ్బందికి హార్థిక శుభాకాంక్షలు





నాయిని శ్రీనివాస్ - మండల అధ్యక్షులు
తుమ్మల శ్రీనివాస్ - ప్రధాన కార్యదర్శి
దాసరి క్రాంతికుమార్ - కోశాధికారి
ఊకే రామ్మూర్తి - ప్రధాన కార్యదర్శి



జెర్రిపోతుల శ్రీనివాస్ - ఉపాధ్యక్షులు
నద్దునూరి మంగమ్మ - ఉపాధ్యక్షురాలు
పోలేబోయిన నరేష్ - ఉపాధ్యక్షులు
బాణోత్ రమేష్ - ఉపాధ్యక్షులు



సూర్నపాక విజయ - సహాయ కార్యదర్శి
డెరంగుల రాంబాబు - సహాయ కార్యదర్శి
ఆడెపు జై ప్రసాద్ - సహాయ కార్యదర్శి
బొల్లి రామ్మూర్తి - సహాయ కార్యదర్శి

బీజేపీ బయ్యారం మండల కమిటీ





2లో..


## ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి పేదవాడికి ఇల్లు..

మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి


అక్షరమే ఆయుధంగా అవినీతిని ఎండగడుతూ సృజనాత్మకతతో ముందుకు సాగుతున్న వార్త 29వ వార్షికోత్సవం సందర్భంగా యాజమాన్యానికి, సిబ్బందికి హార్థిక శుభాకాంక్షలు



ఎం. విజయ నిర్మల
M. Sc (phy), B. Ed
Correspondent & Chairman



ఘనపారపు హరిబాబు
M. Sc (Psychology)
Director & principal

న్యూ సమైక్య డిగ్రీ కళాశాల
మహబూబాబాద్

అక్షరమే ఆయుధంగా అవినీతిని ఎండగడుతూ సృజనాత్మకతతో ముందుకు సాగుతున్న వార్త 29వ వార్షికోత్సవం సందర్భంగా యాజమాన్యానికి, సిబ్బందికి హార్థిక శుభాకాంక్షలు

కొత్తగూడ మండలం గ్రామ పంచాయతీ కార్యదర్శుల సంఘం
మహబూబాబాద్ జిల్లా

అక్షరమే ఆయుధంగా అవినీతిని ఎండగడుతూ సృజనాత్మకతతో ముందుకు సాగుతున్న వార్త 29వ వార్షికోత్సవం సందర్భంగా యాజమాన్యానికి, సిబ్బందికి హార్థిక శుభాకాంక్షలు

గూడూరు మండల ప్రజలు మహబూబాబాద్ జిల్లా

# ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి పేదవాడికి ఇల్లు..

## మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి.
## ములుగు జిల్లాకు వరాల జల్లు...
## జిల్లాకు మరో వెయ్యి ఇండ్ల మంజూరు
## ప్రతి పేద కుటుంబానికి ఇల్లు,పౌష్టిక ఆహారం అందించడమే లక్ష్యం : మంత్రి సీతక్క.

ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,

ములుగు జిల్లా పర్యాటనలో భాగంగా బుధవారం ములుగు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో హెలికాప్టర్ ద్వారా చేరుకున్న మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి,మంత్రి సీతక్క, మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు బలరాం నాయక్ లకు భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు,జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.,ఎస్పి శబరీష్ ఐపిఎస్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్ తదితరులు పూల మొక్కలు అందజేసి స్వాగతం పలికారు.అనంతరం ఇంచర్ల గ్రామంలోని ఇందిరమ్మ కాలనీ లో ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజా, నిర్మాణ పనులను మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి,మంత్రి సీతక్క,ఎంపీ బలరాంనాయక్,ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఎస్పీ డాక్టర్ శబరీష్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవిచందర్ లతో కలసి 23 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను పంపిణీ చేయడమే కాకుండా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.అనంతరం ఇంచర్ల ఎం.ఆర్. ఫంక్షన్ హాలులో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు పాల్గొన్నారు.

### ఇందిరమ్మ రాజ్యంలోప్రతి పేదవాడికి ఇల్లు నిర్మించి ఇవ్వడమే లక్ష్యం..మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి.

ఇందిరమ్మ రాజ్యంలో రాష్ట్రంలోని ప్రతి పేదవారికి ఇల్లు నిర్మించడమే లక్ష్యమని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ,సమాచార శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.గత పాలకులు చేసిన అప్పులను తీర్చుకుంటునే తల తాకట్టు పెట్టయినా అప్పులను తీర్చుతూ రాష్ట్ర ప్రజలకు సంక్షేమ ఫలాలను అందిస్తున్నామన్నారు.రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా 22 వేల 500 కోట్ల రూపాయలతో 4 లక్షల 50 వేల ఇందిరమ్మ ఇండ్లను నిర్మించాలని లక్ష్యంతో ముందుకు సాగుతుందని, గతంలో సైతం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు పూర్తి చేసిందని అన్నారు.పది సంవత్సరాలుగా గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ లలో నిర్మించి ఇస్తామని చెప్పి 10 సంవత్సరాల కాలంలో కేవలం 93 వేల ఇండ్లకు టెండర్లను పిలిచి 60 వేల ఇండ్లను మాత్రమే పూర్తి చేసిందన్నారు.ఇందిరమ్మ ప్రభుత్వం సంవత్సర కాలంలోనే నాలుగున్నర లక్షల ఇండ్లను నిర్మించాలని లక్ష్యంతో ముందుకు సాగుతుందని, ములుగు నియోజకవర్గానికి 3 వేల ఇండ్లు మంజూరు కాగా ఐటీడీఏ కు మరో 1500 ఇండ్లు మంజూరయ్యాయని, తాను మరో వెయ్యి ఇండ్లను మంజూరు చేస్తున్నానని హామీ ఇచ్చారు. ప్రతి గ్రామంలో విడతల వారీగా ఇండ్లను మంజూరు చేయడం జరుగుతుందని, మొదటి దశలో ఇండ్లు మంజూరు కాని వారు నిరాశ చెందవద్దని సూచించారు.ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులకు వెంటనే ఉచితంగా ఇసుక కోసం కూపన్లను అందజేయాలని రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేశారు. అటవీ శాఖ అధికారులు సైతం ఇండ్ల నిర్మాణ పనులను అడ్డుకోవద్దని అన్నారు. ఇండ్ల నిర్మాణ పనులు చేపట్టిన లబ్ధిదారులు త్వరితగతిన నిర్మాణ పనులను పూర్తి చేయాలని పనుల పురోగతిని బట్టి ప్రతి సోమవారం చెక్కులను అందించడం జరుగుతుందని అన్నారు.రానున్న రోజులలో జరగనున్న ఎన్నికలలో ప్రజలు తమకు అండగా ఉండాలని కోరారు.

### ప్రతిపక్షాలు ఓర్వలేకనే దుష్ప్రచారం..మంత్రి సీతక్క.

మాజీ ముఖ్యమంత్రి పేదలకు డబల్ బెడ్ రూమ్ లు అందిస్తామని మోసం చేశారని, నేడు ఇందిరమ్మ ప్రభుత్వం ఇండ్ల నిర్మాణ పనులను చేపట్టడంతో దానిని ఓర్వలేక ప్రతిపక్ష నాయకులు, కుట్రలు పన్నుతూ దృష్ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రతి పేదవాడికి ఇల్లు కట్టించడంతోపాటు, కడుపునిండా తిండి తినడానికి సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టామన్నారు.జిల్లాను పూర్తిస్థాయిలో పర్యాటక ప్రాంతంగా మార్చడానికి నిధులు కేటాయించడం జరిగిందని,70 కోట్ల రూపాయలతో రామప్పలో పనులు చేపట్టడమే కాకుండా 30 కోట్ల రూపాయలతో ఐలాండ్ అభివృద్ధి పనులు చేపడుతున్నామన్నారు. ప్రతి మహిళ మహిళా సంఘాలలో చేరి రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయాన్ని పొంది పలు రకాల వ్యాపారాలు చేస్తూ ఆర్థికంగా ఎదగాలని సూచించారు.ఇక్కడి ప్రాంతంలోని మహిళలకు ఇతర ప్రాంతాలలో ఎంతో ప్రాచుర్యం పొందిన బొంగు చికెన్ పై శిక్షణ శిబిరాలు నిర్వహించడం జరుగుతుందని,పేదల గూర్చి ఆలోచించే ప్రభుత్వానికి ప్రజలందరూ అండగా ఉండాలని కోరారు.

### ఏజెన్సీ ప్రాంతాల అభివృద్ధికి కట్టుబడిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మంత్రి సీతక్క రుణం తీర్చలేనిది. తెల్ల వెంకటరావు,

మంత్రి సీతక్క ములుగు జిల్లాను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్లడం ములుగు జిల్లాలోనే మా నియోజకవర్గంలోని రెండు మండలాలు కూడా జిల్లాతో పాటు అభివృద్ధి చెందుతున్నందుకు చాలా సంతోషంగా ఉందని అన్నారు.ఇంతవరకు ఏ మంత్రి వెళ్ళని తెలంగాణ రాష్ట్రానికి మారుమూల ప్రాంతమైన ములుగు జిల్లాలోని టేకులగూడెం అనే చిన్న ప్రాంతంలో కూడా స్వయంగా మంత్రుల ద్వారా ఇందిరమ్మ గృహాల శంకుస్థాపన జరగడం ప్రజల్లో ప్రభుత్వం పట్ల ఎంతో ధైర్యాన్ని ఇచ్చిందని అన్నారు.ఏజెన్సీ ప్రజలను దృష్టిలో ఉంచుకొని కేవలం నూట నలభై గృహాలు ఉన్న చిన్న గ్రామానికి కూడా ప్రత్యేక వాటర్ ట్యాంక్ ఏర్పాటు చేసి ఆ గ్రామానికి నీరు అందించిన ఈ ఘనత రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికే దక్కుతుందన్నారు.భద్రాచలం నియోజకవర్గలో 4500 గృహాలు మంజూరు అయ్యాయని ప్రతి పేదవాడికి పక్కా గృహం ఉండాలని ఉద్దేశంతో మరో అదనంగా 1000 గృహాలను ప్రభుత్వం మంజూరు చేసిందని రాబోయే కాలంలో ప్రజలు మళ్ళీ ప్రభుత్వానికి పట్టం కట్టాలని అన్నారు.ములుగు జిల్లాలో అభివృద్ధికి బాటలు...జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ మాట్లాడుతూ మెడికల్ కాలేజ్ మంజూరు, ఆయిల్ ఫాం ఫ్యాక్టరీ మంజూరు చేయడం, వీటితో పాటుగా ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం లో భాగంగా ములుగు జిల్లాకు అత్యధికంగా ఇందిరమ్మ గృహాలు మంజూరు చేసిన మంత్రి సీతక్కకు, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి జిల్లా ప్రజల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ములుగు జిల్లాకు దాదాపు 4,900 వరకు ఇందిరమ్మ గృహాలు మంజూరు అయ్యాయని , జిల్లాలోని ప్రతి గ్రామంలో అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేసి మంజూరు ఇవ్వడం జరిగిందని, ఎలాంటి అవకతవకలకు చోటు లేకుండా ఎంపిక చేసిన అర్హుల జాబితా ప్రజల ముందు ఉంచామని కలెక్టర్ వివరించారు. 720 ఇందిరమ్మ గృహాలను పైలెట్ గ్రామాలలో నిర్మాణం మొదలు పెట్టామని, వాటిలో 613 గృహాలకు గ్రౌండింగ్ కూడా పూర్తయిందని, 400 గృహాలు బేస్మెంట్ స్టేజ్ పూర్తయిందని , వాటిలో 300 గృహాలకు బేస్మెంట్ బిల్ లక్ష రూపాయలు కూడా అందించడం జరిగిందని పేర్కొన్నారు.చాలామంది లబ్ధిదారులకు ఇందిరమ్మ గృహాల విషయంలో అనేక సందేహాలు ఉన్నాయని వాటి నివృత్తి కోసం గ్రామాలలో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నామని ముఖ్యంగా బిల్లుల విషయంలో ఆందోళన కూడా ఉండేదని మొదటి విడతలో బేస్మెంట్ లక్ష రూపాయల బిల్ మంజూరు అవడంతో లబ్ధిదారులు చాలా సంతోషం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు.ఇందిరమ్మ గృహాల విషయంలో జిల్లా యంత్రాంగం అత్యంత ప్రతిష్టాత్మకంగా పనిచేయడం జరుగుతుందని ప్రభుత్వం రూపొందించిన విధివిధానాలను పాటిస్తూ లబ్ధిదారుల విషయంలో అర్హతల మేరకే ఎంపిక చేశామని చెప్పారు.లబ్ధిదారులకు కేవలం మూడు లేదా నాలుగు నెలల లోపే గృహ నిర్మాణం పూర్తవుతుందని, ఐదు లక్షల రూపాయల లోపు గృహ నిర్మాణం ఏ విధంగా చేయాలి అనే అంశాలపై కూడా ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. అనంతరం లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను మంత్రులు అందచేశారు.









## మందకృష్ణ పోరాట ఫలితమే ఎస్సీవర్గీకరణ

**- మందకృష్ణ సన్మానసభను విజయవంతం చేయాలి**

**- అసిస్టెంట్ ప్రొఫెసర్ పోడేటి శ్రీనివాస్‌మాదిగ**

*ఎడ్యుకేషన్ కేయూ, జూన్ 11 ప్రభాతవార్త :*
మందకృష్ణ పోరాటాల ఫలితమే ఎస్సీ వర్గీకరణ జరిగిందని, ఈనెల 13న కేయూ సెనెట్‌హాల్‌లో మందకృష్ణ సన్మాన సభను విజయవంతం చేయాలని మాదిగ ఎంప్లాయి ఫెడరేషన్ కేయూ అధ్యక్షుడు, అసిస్టెంట్ ప్రొఫెసర్ పోడేటి శ్రీనివాస్ మాదిగ పిలుపునిచ్చారు. మాదిగ ఎంప్లాయి ఫెడరేషన్ ఆధ్వర్యంలో కేయూ అతిథి గృహంలో బుధవారం సమావేశం ఏర్పాటు



చేశారు. సమావేశానికి ముఖ్య అతిథిగా అసిస్టెంట్ ప్రొఫెసర్ పోడేటి శ్రీనివాస్ మాదిగ హాజరై మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ పోరాట విజయం సాధించిన నేపథ్యంలో అలాగే అత్యున్నత పురస్కారమైన పద్మశ్రీ అవార్డు లభించిన సందర్భంగా ఎమ్మార్పీస్ అధినేత మందకృష్ణ మాదిగ ను కాకతీయ యూనివర్సిటీలో ఈనెల 13వ తేదీన సెనెట్ హాల్లో మధ్యాహ్నం రెండు గంటలకు మాదిగ ఎంప్లాయిస్ ఫెడరేషన్ సమక్షంలో సన్మానం చేయనున్నట్లు తెలిపారు. మూడు దశాబ్దాలుగా మంద కృష్ణ మాదిగ మడమ తిప్పకుండా రాజీలేని పోరాటం చేయడం వల్లే ఎస్సీ వర్గీకరణ నేడు అమలులోకి వచ్చిందని అన్నారు.దేశంలో ఎమ్మార్పీఎస్ తో పాటు మొదలైన ఉద్యమాలు కాలం పెట్టిన పరీక్షల ముందు నిలబడలేక నిర్వీర్యమైపోతే ఎన్నో సవాళ్లు ఎదుర్కొని లక్ష్యాన్ని సాధించిన ఏకైక కుల ఉద్యమం ఎమ్మార్పీఎస్ మాత్రమే అని అన్నారు. దీని విజయం నూటికి నూరు శాతం ఎమ్మార్పీఎస్ ను సమర్థవంతంగా నడిపించిన మంద కృష్ణ మాదిగకే చెందుతుందని అన్నారు.సుదీర్ఘ పోరాట ఫలితంగా సాధించుకున్న ఎస్సీ వర్గీకరణ ఫలాలను అందుకునే విధంగా మాదిగ ఉద్యోగులు విద్యార్థులు తమ నైపుణ్యాన్ని మెరుగుపరచుకోవాలని అన్నారు. విద్యా ,ఉద్యోగ రంగాల్లో గణనీయమైన ప్రగతి వైపు నడిచేలా మాదిగ విద్యార్థులు ముందుకు సాగాలని అన్నారు.. ఈ కార్యక్రమంలో మాదిగ ఎంప్లాయి ఫెడరేషన్ కేయూ ప్రధాన కార్యదర్శి సుజాత మాదిగ, డా.సంకినేని వెంకట్ మాదిగ, డా.పుల్ల శ్రీనివాస్, ఎమ్మార్పీఎస్ సీనియర్ నేత బొడ్డు దయాకర్, డా.కిషోర్, డా.ఒంటేరు రవీందర్, కిరణ్, బొచ్చు తిరుపతి, మంద భాస్కర్, డా.వడ్డేపల్లి మధుకర్, బోట్ల మనోహర్, కల్లేపల్లి ప్రశాంత్, ఎల్తూరి సాయి తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆటో కార్మికులను ఆదుకోవాలి

*ఎడ్యుకేషన్ కేయూ, జూన్ 11 ప్రభాతవార్త :*
తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత ఫ్రీ బస్ సౌకర్యం కల్పించడం వలన ఆర్థికంగా నష్టపోతున్న ఆటో కార్మికులను ఆదుకోవాలని ప్రజా వేదిక రాష్ట్ర చైర్మన్ డాక్టర్ తిరునహరి శేషు లేఖ ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. సుబేదారిలో జరిగిన సమావేశంలో పాల్గొన్న డాక్టర్ శేషు మాట్లాడుతూ మహాలక్ష్మీ గ్యారంటీలో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్‌టిసి బస్సులలో మహిళలకి ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడం వలన రాష్ట్రంలోని ఎనిమిది లక్షల మంది ఆటో కార్మికులకి ఆర్థికంగా నష్టం జరుగుతుందని,కాబట్టి మేనిఫెస్టోలో హామీ ఇచ్చిన విధంగా ఆటో కార్మికులకి సంవత్సరానికి 12 వేల రూపాయల ఆర్థిక సహాయం కాకుండా 15వేలరూపాయల ఆర్థిక సహాయం అందించడంతో పాటు ఆటో కార్మికుల సంక్షేమానికి ఆటో సంక్షేమ బోర్డు లేదా ఆటో కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, అలాగే ఇందిరమ్మ ఇళ్ల లాంటి సంక్షేమ పథకంలో ఆటో కార్మికులకు 10శాతం ఇళ్లను కేటాయించాలని ముఖ్యమంత్రి కి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా వేదిక నాయకులు నూతన కంటి ఆనందం, ఎర్రబొజ్జు రమేష్, సతీష్ పాల్గొన్నారు.



## పరీక్షల పర్యవేక్షణ అధికారిగా శ్రీదేవి

*ఎడ్యుకేషన్ కేయూ, జూన్ 11 ప్రభాతవార్త :*
హనుమకొండ సుబేదారిలోని కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్



సైన్స్ కళాశాల రసాయన శాస్త్ర విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా పనిచేస్తున్న డాక్టర్ ఎస్ శ్రీదేవిని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల పరీక్షల పర్యవేక్షణ అధికారిగా నియమిస్తూ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ జ్యోతి మాట్లాడుతూ కళాశాలలో జరిగే డిగ్రీ పీజీ ఇతర విశ్వవిద్యాలయాల పరీక్షల నిర్వహణ, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పోటీ పరీక్షల నిర్వహణ విధానాన్ని శ్రీదేవి పరిశీలిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల సహాయక రిజిస్టర్ శ్రీలత, డాక్టర్ నహీద, తదితరులు శ్రీదేవిని అభినందించారు.

## భూ భారతి సదస్సును సందర్శించిన మండల అధ్యక్షులు

*పర్వతగిరి, జూన్ 11, ప్రభాతవార్త*
మండలంలోని కల్లెడ,ముంజలకుంట తండ గ్రామాల్లో జరిగిన భూ భారతి సదస్సులో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాటోతు శ్రీనివాస్



నాయక్ పాల్గొన్నారు.భూ భారతి ద్వారా రైతులకు ఎంతో మేలు జరుగు తుందని శ్రీనివాస్ నాయక్ అన్నారు.ఈ ప్రజా ప్రభుత్వంలో రైతులు,రైతు కూలీలు,ప్రజల భూ భారతి కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని శ్రీనివాస్ నాయక్ తెలిపారు.మా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారథ్యంలో మా ప్రజా నాయకుడు కేఆర్ నాగరాజు నాయకత్వంలో ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారంటీలు కచ్చితంగా ఇచ్చిన మాట నిలుపుకునే దిశగా మా ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని జాటోతు శ్రీనివాస్‌నాయక్ అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముదురకోళ్ల రమేష్, తిరుపతి, రైతులు రైతు సంఘం నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, వివిధ హోధా పనిచేస్తున్న నాయకులు పాల్గొన్నారు.

## భూ సమస్యను పరిష్కరించాలని వినతి

*పర్వతగిరి, జూన్ 11, ప్రభాతవార్త*
మండలంలోని కల్లెడలో 2010లో అప్పటి ప్రభుత్వం ఎల్పీఎస్ కింద భూమి లేని నిరుపేద దళిత మహిళలకు 22 ఎకరాలు ప్రభుత్వం కొనుగోలు చేసి పంపిణి చేసిందని, ఇట్టి భూమిలో సుమారు నాలుగు ఎకరాల నకిలీ దస్తవేజులు సృష్టించి ఓ మహిళా పేరుమీదకి పట్టా చేయించుకొని అట్టి భూమిని స్థానికులకు విక్రయించారని గ్రామానికి చెందిన ఎస్సీలు తక్కల్లపల్లి చంద్రమ్మ, తక్కలపల్లి కొమురమ్మ, నక్క లక్ష్మణ్, తక్కలపల్లి, రాజు, పసుల రవి, దాసరి రేణుక, నక్క రాజు, చినపాక బాబు, నక్క రాములు, వీరస్వామి, వెంకటయ్య, తదితరులు బుదవారం నిర్వహించి భూభారతి కార్యక్రమంలో తహసీల్దార్ వెంకటస్వామికి వినతిపత్రం అందించారు. విచారణ నిర్వహించి అట్టి భూమిని తిరిగి ఎస్సీ నిరుపేద మహిళలకు అప్పగించాలని తహసీల్దార్ కోరారు.



## నేరాలు-దారుణాలు



## భీమునిపాదం వద్ద రైతుల పూజలు

*గూడూరు, జూన్ 11, ప్రభాతవార్త*
మండలంలోని సీతానాగారం శివారు కొమ్ములవంచ సమీపంలోని అటవీ ప్రాంతంలో ఉన్న భీమునిపాదం జలపాతం వద్ద ఆ ప్రాంత రైతులు



బుధవారం ప్రత్యేక పూజలు జరిపారు. ప్రతి సంవత్సరం మృగశిర కార్తెలోని మొదటి బుధవారం భీమునిపాదం జలపాతం వద్ద కొలువుతీరి ఉన్న దేవతలకు రైతులు పాలుపొంగించి ప్రత్యేక పూజలు చేయడం గత అనేక సంవత్సరాలుగా ఆనవాయితిగా వస్తున్నది. అదేవిధంగా బుధవారం ఏరువాక పౌర్ణమి కూడా కావడంతో భీమునిపాదం పరసర ప్రాంతాల్లో భూములు సాగుచేసుకునే రైతులు ఈ పూజలు నిర్వహించారు. పాలుపొంగించే కార్యక్రమంలో మైదం వెంకన్న, మద్ది సమ్మయ్య, కొమ్మినేని మహేందర్, మైదం పెద్ద వెంకన్న, రామనర్సయ్య పాల్గొన్నారు.

## కెసిఆర్‌ను కలిసిన బీరవెల్లి

*గూడూరు, జూన్ 11, ప్రభాతవార్త*



మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్‌ను మండలంలోని అయోధ్యాపురం గ్రామానికి చెందిన బిఆర్ఎస్‌పార్టీ రాష్ట్ర నాయకుడు బీరవెల్లి భరత్‌కుమార్‌రెడ్డి బుధవారం మర్యాదపూర్వకంగా కలిసారు. అదే విధంగా ఆయన తనయుడు, బిఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్‌ను కూడా భరత్‌కుమార్‌రెడ్డి హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిసి మాట్లాడారు.

## మృతుడి కుటుంబానికి యువకుల ఆర్థిక సాయం

*కాటారం, జూన్ 11, ప్రభాతవార్త*
కాటారం మండలంలోని గంగారరం గ్రామానికి చెందిన మంతెన శ్రీనివాస్ సరస్వతి పుష్కరాల్లో భాగంగా విధులు నిర్వర్తిస్తూ ఇటీవల మృతి చెందాడు.ఈ నేపథ్యంలో స్పందించిన గంగారం గ్రామ యువత, గ్రామస్తుల సహకారంతో రూ.28 వేలు బాధిత కుటుంబానికి అందచేశారు.ఈ సందర్భంగా యూత్ సభ్యుడు జిల్లేల ఓదెలు మాట్లాడుతూ మంతెన శ్రీనివాస్ కుటుంబ దీన గాథను తెలుసుకున్న గంగారం యువత ఇలాంటి కార్యక్రమానికి పూనుకోవడం అభినందనీయమని కొనియాడారు. రాబోయే కాలంలో ఇలాంటి కార్యక్రమాలతో మా గంగారం యువత ఎప్పుడూ ముందుంటుందని అందరికి తోడుగా ఉంటామని ఓదెలు స్పష్టం చేసారు.కార్యక్రమంలో నీలాల సమ్మయ్య, బాపు, గణేష్, మహేష్, కిరణ్,తదితరులు పాల్గొన్నారు.



కోటారం వార్త

# కారు టైర్ పేలి చెట్టు ను ఢీకొట్టిన కారు

భూపాలపల్లి, జూన్ 11, ప్రభాతవార్త

సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, సిపిఐ జయశంకర్ భూపాలపల్లి జిల్లా జిల్లా సెక్రెటరీ కొరిమి రాజ్ కుమార్ కారు కు ప్రమాదం జరిగింది. బుధవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు లో యూనియన్ మీటింగ్ కార్యక్రమాలు ముగించుకొని ఉదయం 8 గంటల సమయంలో టీఎస్ 25 ఎఫ్ 8274 గల తన కారులో భూపాల పల్లికి బయలుదేరి వస్తున్న సమయంలో ములుగు జిల్లా తాడ్వాయి కి రాగానే కారు ముందు టైర్ ఒక్కసారిగా పేలి కారు అదుపుతప్పి చెట్టును ఢీ కొట్ట దంతో అందులో ప్రయాణిస్తున్న ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజ్ కుమార్, తన డ్రైవర్ స్వల్ప గాయాలతో ప్రాణాపాయ స్థితి నుండి బయటపడ్డారు. అక్కడినుండి వెంటనే వేరే



కారులో నేరుగా భూపాలపల్లి సింగరేణి ఏరియా హాస్పిటల్ కు చేరుకొని చికిత్స చేయించుకున్నారు. రాజ్ కుమార్ కు డాక్టర్ల బృందం వైద్య పరీక్షలు నిర్వహించి ఎలాంటి ప్రమాదం లేదని తేల్చి చెప్పారు. రాజకుమార్ ఆరోగ్యం నిలకడగానే ఉందని వైద్యులు చెప్పారు. ప్రస్తుతం భూపాలపల్లి సింగరేణి ఏరియా ఆసుపత్రిలో డాక్టర్ల పర్యవేక్షణలో చికిత్స పొందుతున్నారు. పరామర్శించిన ఏఐటీయూసీ నాయకులు :ఏఐటీయూసీ జనరల్ సెక్రెటరీ రాజ్ కుమార్ ప్రమాద వార్త తెలుసుకున్న ఏఐటీయూసీ నాయకులు హాస్పటల్లో డిప్యూటీ జనరల్ సెక్రెటరీ వైవి రావు, సెంట్రల్ సెక్రెటరీ జూపాక రామచందర్, ఏఐటీయూసీ బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ మాతంగి రామ్ చందర్, అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీలు గురుజపెల్లి సుధాకర్ రెడ్డి, మధు గాని విజేందర్, గంగసారపు శ్రీనివాస్, కాంట్రాక్ట్ కార్మికుల ఇంచార్జ్ నూకల చంద్రమౌళి, ఎం ఆర్ సి రెడ్డి ఏఎల్పి ఫిట్ కార్యదర్శి గంగాధర్, సిపిఐ పట్టణ కార్యదర్శి సోతుకు ప్రవీణ్ కుమార్,సతీష్,జోసెఫ్, శ్రీకాంత్, తాళ్ల పోశం లు పరామర్శించినారు.

## భూ సమస్యల పరిష్కారం కోసమే భూభారతి రెవెన్యూ సదస్సులు

### జిల్లా అదనపు కలెక్టర్ అశోక్ కుమార్

మల్హర్ రావు, జూన్ 11, ప్రభాతవార్త



మండలంలోని వల్లెంకుంట మరియు మల్లంపల్లి గ్రామాలలో బుధవారం నిర్వహించిన భూ భారతి రెవెన్యూ సదస్సులను జిల్లా అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కారం కోసమే భూ భారతి రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతుందని,ఇట్టి సదస్సులను రైతులు, భూ యజమానులు వినియోగించుకొని తమ భూ సమస్యలు పరిష్కరించుకోవాలని అన్నారు.ఈ సందర్భంగా మండల తహసిల్దార్ రవికుమార్ మాట్లాడుతూ బుధవారం నిర్వహించిన భూభారతి రెవెన్యూ సదస్సులో వల్లెంకుంట గ్రామం నుండి 337 దరఖాస్తులు మరియు మల్లంపల్లి గ్రామం నుండి 68 దరఖాస్తులు రావడం జరిగిందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ శ్రీనివాస్ మరియు రెవెన్యూ సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

## దుద్దిల్ల శీను బాబుకు అభినందనలు తెలిపిన సొసైటీ చైర్మన్

మల్హర్ రావు, జూన్ 11, ప్రభాతవార్త



మండల కేంద్రమైన తాడిచర్ల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ ఇప్ప మొండయ్య ఇటీవల తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా నియమితులైన దుద్దిల్ల శ్రీనుబాబు ను బుధవారం హైదరాబాదులో మర్యాదపూర్వకంగా కలుసుకొని శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు.నిత్యం ప్రజల మధ్యలో ఉండి ప్రజాసేవకు పరితపించే నాయకుడికి పార్టీ సముచిత స్థానం కల్పించడం ఆనందంగా ఉందని చైర్మన్ అన్నారు. పిఏసిఎస్ డైరెక్టర్ ఒన్న తిరుపతి రావు మరియు కాంగ్రెస్ నాయకులు ఆకుల శ్రీనివాస్ పాల్గొన్నారు.

## విద్యుత్ ఘాతంతో పాడి గేదె మృతి

కాళేశ్వరం, జూన్ 11,ప్రభాతవార్త



మహాదేవపూర్ మండలం కాళేశ్వరం గంట లక్ష్మీ నారాయణకు చెందిన పాడి గేదె ఇప్పల బోర్ వద్ద చేనులో మేతకు వెళ్లగా కరెంటు వైర్ తెగిపడి ఉండడంతో అటువైపు వెళ్లిన గేదె విద్యుత్ వైర్ కు తగిలి మృతి చెందింది సుమారు 40 వేయిల విలువ గల గేదె మరణించడంతో పాలు అమ్ముకొని జీవనం కొనసాగిస్తున్న లక్ష్మీ నారాయణ కన్నీరు పెట్టుకున్నారు ఎలాగైనా ప్రభుత్వం ఆదుకొని తనకు న్యాయం చేయాలని నారాయణ వాపోయారు

## ఎన్‌హెచ్ఆర్‌సి జిల్లా ప్రధాన కార్యదర్శిగా వేల్పుల మహేందర్

### నియమించిన రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య

మల్హర్ రావు, జూన్ 11, ప్రభాతవార్త



మండలంలోని వల్లెంకుంట గ్రామానికి చెందిన వేల్పుల మహేందర్ ను జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షులు దుండ్ర కుమార్ యాదవ్ నియామక పత్రాన్ని అందజేశారు.ప్రజా సమస్యల పరిష్కారంలో రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు పని చేయాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా ఎన్ హెచ్ ఆర్ సి. జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమితులైన వేల్పుల మహేందర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని మండల కమిటీలతో పాటు గ్రామ కమిటీలను కూడా పూర్తి చేస్తామని, సమస్యల పరిష్కారంలో పేద ప్రజల పక్షాన కృషి చేస్తానని స్పష్టం చేశారు. తనకు ఈ పదవి రావడానికి అవకాశం కల్పించిన రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య సార్ కు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోట రాజయ్య, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కోటగిరి సతీష్, రాష్ట్ర కమిటీ సభ్యులు దయ్యాల సదయ్య, మంత్రి రాకేష్, టి రవికుమార్, జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు దుండ్ర కుమార్ యాదవ్ తదితరులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. వేల్పుల మహేందర్ నియామకంతో భూపాలపల్లి, పెద్దపల్లి జిల్లాల విద్యావంతులు, మేధావులు, సామాజిక ఉద్యమకారులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందిస్తున్నారు.

## పరిసరాల పరిశుభ్రత తోనే సంపూర్ణ ఆరోగ్యం

### ఎంఈఓ కోడేపాక రఘుపతి

చిట్యాల ,జూన్ 11 ప్రభాత వార్త:



విద్యా సంవత్సరం ప్రారంభమవుతున్న దృష్ట్యా ప్రభుత్వ పాఠశాలల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని పరిసరాల పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం అలబడుతుందని ఎంఈఓ కోడెపాక రఘుపతి అన్నారు. బుధ వారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో సానిటేషన్ సిబ్బంది మధ్యాహ్న భోజన కార్మికులకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ రఘు పతి మాట్లాడుతూ. ప్రతి మని షి ఆరోగ్యం ఉండాలంటే పౌష్టి కహారం తీసుకోవాలి,పరిసరాల పరిశుభ్రత పాటించాలని సూచించారు.. విద్యార్థుల ఆరోగ్యం, ఎదుగుదల శానిటే షన్, వంట కార్మికులపై ఉన్నా దని, సిబ్బంది తగిన జాగ్రత్తలు పాటించాలని కోరారు.. మెనూ ప్రకారం వంటలు చేస్తూ. నా ణ్యమైన భోజనంతయారు చేయాలి. వారానికి 3 రోజులు కోడిగుడ్లు,పప్పు, ఆకుకూరలుఅందించాలన్నారు. శానిటేషన్ సిబ్బంది ప్రతిరోజూ తరగతి గదులు, మరుగుదొడ్లు, పాఠ శాల పరిసరాలు శుభ్రంగా ఉం డేవిధంగా పనులు చేయాలని సూచించారు. ఈ సమావేశం లో ఆర్ పి లు కుసునవు కిరణ్ కుమార్, సరళదేవి, ఎమ్మార్సీ సిబ్బంది అకుల హరీష్, సీఆర్ పి అజ్మీరా రాజు నాయక్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నేడు కాళేశ్వరం లో భూభారతి సదస్సు

కాళేశ్వరం, జూన్ 11,ప్రభాతవార్త

మహాదేవపూర్ మండలం కాళేశ్వరం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నేడు ఉదయం కాళేశ్వరం గ్రామపంచాయతీ కార్యాలయంలో కాళేశ్వరం మరియు మజీద్ పల్లి శివారులో భూములు కలిగి ఉన్న రైతులు నేడు నిర్వహించే భూభారతి రెవెన్యూ సదస్సులో ఎటువంటి భూ సమస్యలున్న దరఖాస్తు చేసుకోవాలని మహాదేవపూర్ తాసిల్దార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు

## మృతుల కుటుంబాలకు అండగా ఉంటా

### ఎంపీ గడ్డం వంశీకృష్ణ

మహాదేవపూర్, జూన్ 11,ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం మేడిగడ్డ బ్యారేజ్ వద్ద గత శనివారం గోదావరిలో ఈతకు వెళ్లి మరణించిన అంబటిపల్లి గ్రామానికి చెందిన కుటుంబాలను పెద్దపల్లి పార్లమెంటు సభ్యులు గడ్డం వంశీకృష్ణ పరామర్శించారు వారి మరణం పట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షి స్తూ కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ ఇలాంటి విషాద సమయంలో బాధిత కుటుంబాలకు అన్ని విధాలుగా వ్యక్తిగతంగా ప్రభుత్వపరంగా అందుబాటులో ఉండి అధికారులు ప్రభుత్వ పెద్దలతో మాట్లాడి మృతుల కుటుంబాలకు న్యాయం జరిగేలా తగు చర్యలు తీసుకుంటానని వారు హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు

## 15న మహిళా ఉద్యోగుల బహిరంగ సభ

భూపాలపల్లి, జూన్ 11, ప్రభాతవార్త

ఈనెల 15 న సింగరేణిలో పనిచేస్తున్న మహిళా ఉద్యోగుల కోసం గోదావరిఖనిలో పెద్ద ఎత్తున బహిరంగ సభ నిర్వహించడం జరుగుతుందని ఐఎన్టియుసి మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు మద్దినేని శేషారత్నం వెల్లడించారు. బుధవారం భూపాలపల్లి ఏరియాలోని సింగరేణి ఆసుపత్రిలో మహిళా ఉద్యోగులతో మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సింగరేణి లో పనిచేస్తున్న మహిళా ఉద్యోగుల హక్కుల సాధనకు సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ సెక్రటరీ జనరల్ బి జనక్ ప్రసాద్ ఇప్పటికే విశేషంగా కృషి చేయడం జరుగుతుందని అన్నారు. సింగరేణి మహిళల ఐక్యత కోసం ఈనెల 15న గోదావరిఖనిలోని జనక్ భవన్లో పెద్ద ఎత్తున ర్యాలీ బహిరంగ సభ నిర్వహిస్తున్నందున మహిళా ఉద్యోగులు అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు. ఈ సమావేశంలో ఫిట్ సెక్రటరీ మెహబూబీ,అసిస్టెంట్ పిట్ సెక్రెటరీ శశి, హాస్పిటల్ ఇంచార్జ్ రామచందర్, యూత్ ప్రెసిడెంట్ ఆరుమూల రాజు, టెంపుల్ కమిటీ, సేఫ్టీ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో మీటింగ్ కండక్ట్ చేయడం జరిగింది. ఈ సమావేశం ఏరియా వైస్ ప్రెసిడెంట్ బేతల్లి మధుకర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.

## బడుల పున: ప్రారంభానికి అంతా సిద్ధం

ప్రభాతవార్త విద్యా విభాగం హనుమకొండ జూన్ 11:

జూన్ 12న పాఠశాలల పునః ప్రారంభానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీమతి వాసంతి తెలిపారు.పాఠశాల విద్యాశాఖ ఆదేశానుసరం గౌరవ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య గారి సూచనల మేరకు రేపు పాఠశాలల పునః ప్రారంభం కు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీమతి వాసంతి తెలియచేసారు. అన్ని పాఠశాలలో గ్రామ పంచాయతీ సిబ్బంది మరియూ స్వచ్ఛ వర్కర్స్ ఆధ్వర్యంలో తరగతి గదులు, పాఠశాల ఆవరణ, మూత్రశాలలు,వంట గదులు, వంట పాత్రలు పరిశుభ్రత చేస్తున్నట్లు తెలిపారు.పాఠశాల లను మామిడి తోరణాలతో, పువ్వులతో, బెలూన్ లతో అలంకరణ చేసి నూతన విద్యార్థులకు స్వాగతం పలుకుతున్నట్లు తెలిపారు. అన్ని పాఠశాల లో విద్యార్థులకు ప్రజా ప్రతినిధుల / అధికారుల చేత పాఠ్య పుస్తకాలు, ఏకరూప దుస్తులు, రాత పుస్తకాలు, కృత్య పుస్తకాలు అందచేస్తామని చెప్పారు.ఏకరూప దుస్తులుజిల్లా లోని 477 పాఠశాల లలోని 30922 మంది విద్యార్థుల కు గాను 28002(90!!) మంది విద్యార్థులకు ఏకరూప దుస్తులు సిద్ధం చేయడం జరిగింది రాత పుస్తకాలుజిల్లాలోని 336 ప్రాథమిక పాఠశాలలో ని 12018 విద్యార్థుల కు 43754 రాత పుస్తకాలు, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలో ని 20404 మంది విద్యార్థుల కు 2,03,659 రాత పుస్తకాలు అందచేయనున్నట్లు తెలిపారు.వర్క్ బుక్స్ (కృత్య పుస్తకాలు )జిల్లా లోని 12108 ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు రావలసిన 40742 కృత్య పుస్తకాలకు గాను 24447(60!!) వచ్చాయని వాటిని విద్యార్థుల కు అందచేస్తామని చెప్పారు.పాఠ్య పుస్తకాలుమొదట విడత గా విద్యార్థుల కు రావలసిన 2,60,240 పాఠ్య పుస్తకాల లో 2,48,140 (95!!)పుస్తకాలు రావడం జరిగిందని, వీటిని 120625 రోజున అందచేయడం జరుగుతుంది అని చెప్పారు.గ్రామస్థాయి లో ప్రతీ ఉపాధ్యాయుడు బడిబాట కార్యక్రమం లో పాల్గొని ప్రభుత్వ పాఠశాల లో విద్యార్థుల నమోదు సంఖ్య పెంచాలి ని సూచించారు.

## సాగుకు సన్నద్ధం!!

### ముందస్తుగా కురుస్తున్న వర్షాలు!!

### పొలం పనుల్లో రైతన్నలు

( పరకాల ప్రభాత వార్త)

కురుస్తున్న వానలతో భూములు అనుకూలంగా మారడంతో రైతులు వివిధ పంటలు సాగు చేయడానికి సన్నద్ధమయ్యారు. 10 గ్రామ పంచాయతీలోని గ్రామాలలో రైతులు పొలం బాట పట్టారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు పొలం పనులలో నిమగ్నమవుతున్నారు. పంట సాగు కోసం పొలాలను చదును చేసి సిద్ధం చేస్తున్నారు. ఎక్కువ శాతం రైతులు ట్రాక్టర్ యంత్రాలతోనే దున్ని చదును చేస్తున్నారు. ఎక్కువ శాతం రైతులు పంట సాగు చేసేటప్పుడు పంట ఎదిగినప్పుడు పంట కోసేటప్పుడు యంత్రాలతోనే పనులు చేయాల్సిన పరిస్థితి. ఖరీఫ్ సీజన్ లో మండలంలో ఎక్కువ శాతం పత్తి సాగు చేస్తున్నట్లు వ్యవసాయ అధికారుల ద్వారా తెలుస్తోంది. ఈ సారి దాదాపు మండల వ్యాప్తంగా పత్తి సాగు 42వేల ఎకరాలు సాగు చేయనున్నట్లు సమాచారం. ఈ సమయంలో నకిలీ పత్తి విత్తనాలు వచ్చే అవకాశం ఉందొచ్చని ? వాటిపై నిఘా పెట్టాలని మండల ప్రజలు రైతన్నలు సంబంధిత అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు.పత్తిపంటపై ఆసక్తి..మండలంలో పత్తి సాగు 42000వేల ఎకరాలు సాగవుతుంది. పత్తి తర్వాత 8500 వేల ఎకరాలు వరిపంట సాగు చేస్తున్నట్లు వ్యవసాయ శాఖ అధికారులు అంచనా వేసినట్లు సమాచారం. మండలంలో రైతులు పత్తి సాగు వైపు మొగ్గు చూపుతున్నట్లు తెలుస్తోంది. గతంలో కందులు, జొన్న, పెసర తదితర పంటలకు ప్రాధాన్యత ఇచ్చేవారు. ప్రస్తుతం వాటిని విడిచి ఎక్కువ శాతం పత్తిసాగు వైపు మొగ్గు చూయిస్తున్నారు. ప్రభుత్వం పత్తి విత్తనాలు సరఫరా చేయకపోవడంతో ప్రైవేట్ డీలర్ల దగ్గర కొనాల్సిన పరిస్థితి ఏర్పడిందని రైతులు వాపోతున్నారు. కురిసిన వర్షానికి విత్తనం మొలకెత్తుతుందనే ఉద్దేశంతో మండలంలో పొలాలలో దుక్కులు జోరుగా సాగుతున్నాయి. మరో పక్క పత్తి విత్తనాలను కూడా రైతులు విత్తుతున్నారు. గతంలో వర్షం పడలేదని ఎండలకు మొలకలు ఎండిపోయి మళ్లీ విత్తనం పెట్టవలసిన సందర్భాలు మండలంలో లేకపోలేదు.రైతులకు సాగుభారం..రైతులకు సాగుభారంగా మారిందని తెలుస్తుంది. గంటలో ఒక ట్రాక్టర్ ఎకరా పొలాన్ని దున్నడానికి గత రెండు సంవత్సరాల క్రితం ఎనిమిది వందల రూపాయలు రైతులు ట్రాక్టర్ యజమానికి చెల్లించేవారు. ప్రస్తుతం దాని కిరాయి రూ.1000 వరకు ఉందని రైతులు పేర్కొంటున్నారు. గత రెండు సంవత్సరాలతో పోల్చుకుంటే ప్రస్తుతం రూ.200 రూపాయలు గంటకు ట్రాక్టర్ కిరాయి పెరిగినట్లు రైతులు వాపోతున్నారు. వరి సాగు కోసం కార్జేట్లు (రోట వేటర్) చేయడానికి గంటకు ట్రాక్టర్ కిరాయి రూ.1400 నుంచి 1500 వరకు తీసుకొచ్చినట్లు సమాచారం.సబ్సిడీ యంత్రీకరణ పథకం నిల్..గతంలో వ్యవసాయానికి సంబంధించిన యంత్రీకరణ పథకంలో భాగంగా వ్యవసాయ పరికరాలను ప్రభుత్వం సబ్సిడీ కింద అందజేసేవారు. ప్రస్తుతం సబ్సిడీ కింద పరికరాలు ఇవ్వడం లేదని మండల రైతులు పేర్కొంటున్నారు. వ్యవసాయానికి యంత్రాలు అవసరం ఉంటాయి. రైతులకు యంత్రాలను సబ్సిడీ కింద అందుబాటులో ప్రభుత్వం ఉంచితే అవసరమున్న రైతులు వాటిని తీసుకుని పోయే అవకాశం ఉంటుందని రైతుల అభిప్రాయం.



## విద్యాలయాల్లో అన్ని ఏర్పాట్లను సిద్ధం చేసి ఉంచాలి....

### జిల్లా కలెక్టర్ ప్రావీణ్య..

ప్రభాతవార్త సుబేదారి:

విద్యాలయాలలో ఏర్పాట్లపై సాంఘిక సంక్షేమ గురుకుల ప్రిన్సిపాల్స్ తో సమీక్ష నిర్వహించిన కలెక్టర్ హనుమకొండ: 202526 విద్యా సంవత్సరం గురువారం నుండి ప్రారంభమవుతున్న నేపథ్యంలో విద్యాలయాల్లో అన్ని ఏర్పాట్లను సిద్ధం చేసి ఉంచాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అన్నారు. బుధవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో జిల్లాలోని బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ గురుకుల విద్యాలయాల ప్రిన్సిపాల్స్ జిల్లా కలెక్టర్ తో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా గురుకుల డిగ్రీ కళాశాలల్లోని వివిధ కోర్సులు, ప్రవేశాలకు సంబంధించిన పోస్టర్ను జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. గురుకుల డిగ్రీ కళాశాలలో అందిస్తున్న కోర్సులలో విద్యార్థులు చేరే విధంగా కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. గురుకుల విద్యాలయాల్లో ప్రభుత్వం నాణ్యమైన విద్యా బోధనతోపాటు కల్పిస్తున్న వసతులు, అత్యున్నత ప్రమాణాలు కలిగిన అధ్యాపకులతో విద్యా బోధన, క్రీడలు, కెరీర్ గైడెన్స్, ప్రాంగణ ఎంపికలతో పాటు జాతీయ, అంతర్జాతీయ విశ్వవిద్యాలయాలతో అనుసంధానం ఉన్న వివరాలను తెలియజేస్తూ గురుకులాల్లో విద్యార్థుల నమోదు శాతం పెంచేందుకు కృషి చేయాలన్నారు. గురుకులాల్లో వసతులను కల్పించేందుకు ప్రతిపాదనలు పంపించాలని సూచించారు. మడికొండ విద్యార్థినికి ఐఐటీ ఎంట్రన్స్ లో అత్యుత్తమ ర్యాంక్ మడికొండలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల కళాశాల విద్యార్థిని జి. సింధుజ జేఈఈ అడ్వాన్స్ లో అత్యుత్తమ ర్యాంకును సాధించినట్లు ప్రిన్సిపల్, జిల్లా సమన్వయ అధికారిణి ఉమామహేశ్వరి జిల్లా కలెక్టర్ కు వివరించారు. ఐఐటీలో ప్రవేశాలకు సంబంధించి 336వ ర్యాంకును సింధుజ సాధించినట్లు తెలిపారు. విద్యార్థిని సాధించిన ప్రతిభను తెలియజేస్తూ రూపొందించిన గోడపత్రికను కలెక్టర్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. పేద కుటుంబానికి చెందిన విద్యార్థినికి ఐఐటి ప్రవేశాలలో 336వ ర్యాంకు సాధించి స్ఫూర్తిగా నిలవడం పట్ల కలెక్టర్ అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి వై.వి. గణేష్, బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ గురుకుల విద్యాలయాల ప్రిన్సిపాల్స్ పాల్గొన్నారు.



## ఫలించిన అల్లం సర్ సైన్యం కృషి

### హన్మకొండ జిల్లా జర్నలిస్టుల పిల్లలకు 50 శాతం ఫీజు రాయితీ

### కలెక్టర్ ఆదేశాలతో సర్క్యులర్ జారీ చేసిన జిల్లా విద్యాశాఖాధికారి వాసంతి

### యూనియన్ జిల్లా కమిటీని అభినందించిన జర్నలిస్టులు

ప్రభాతవార్త సుబేదారి:

హన్మకొండ జిల్లాలో వివిధ ప్రచార, ప్రసార మాధ్యమాల్లో పనిచేస్తున్న జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్ పాఠశాలలో 50 శాతం ఫీజు రాయితీ కల్పిస్తూ జిల్లా విద్యాశాఖాధికారి వాసంతి బుధవారం సర్క్యులర్ జారీ చేశారు. తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ హన్మకొండ జిల్లా శాఖ ఆధ్వర్యంలో నిన్న మంగళవారం కలెక్టర్ ప్రావీణ్యను కలిసి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. కలెక్టర్ స్పందించి సర్క్యులర్ జారీ చేయాలని డీఈఓకు ఆదేశాలు జారీ చేసారు. కలెక్టర్ ఆదేశాలకు స్పందించిన డీఈఓ సర్క్యులర్ జారీ చేశారు. హన్మకొండ జిల్లా జర్నలిస్టుల పిల్లలకు 50 శాతం ఫీజు రాయితీ కల్పించిన కలెక్టర్ ప్రావీణ్య, డీఈవో వాసంతికి గిగేజూరి ( బీ 143 ) హన్మకొండ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మస్కపురి సుధాకర్, అర్షం రాజ్ కుమార్, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్ష కార్యదర్శులు బూరం ప్రశాంత్, తాళ్ళపల్లి వేణుగోపాల్, యూనియన్ నాయకులు పొగాకుల అశోక్, ప్రెస్ క్లబ్ కమిటీ సభ్యులు గోకారపు శ్యాం కుమార్, బొడిగె శ్రీనివాస్, యూనియన్ జిల్లా కమిటీ సభ్యులు సత్యనారాయణ, రాజేందర్, రాజన్న,సతీష్, ఆదర్శ్ తదితరులు కృతజ్ఞతలు తెలిపారు.




## ప్రభుత్వ డైట్ కాలేజీ హనుమకొండలో అతిది అధ్యాపకుల పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

ప్రభాతవార్త హనుమకొండ విద్యా విభాగం జూన్ 11:

స్థానిక ప్రభుత్వ జిల్లా విద్యా శిక్షణా సంస్థ( డైట్ ) హనుమకొండలో ఖాళీగా ఉన్న క్రింది అధ్యాపక పోస్టులకు అతిది అధ్యాపకులు (గెస్ట్ లెక్చరర్స్ )గా అర్హత మరియు ఆసక్తి ఉలిగిన అభ్యర్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని ప్రిన్సిపాల్ ఎం డి అబుల్ హై ఒక ప్రకటనలో తెలిపారు. గెస్ట్ లెక్చరర్స్ ఎంపిక సమయానికి 65 సం వయస్సు కలిగిన రిటైర్డ్/ నిరుద్యోగ అభ్యర్థులు ఆప్లై చేసుకోవచ్చుని, ఎంపికైన అభ్యర్థులకు నెలకు రూ.23,400 ; కో కరికులర్ అభ్యర్థులకు 15,600/ రెమ్యు నరేషన్ ఇవ్వబడునని తెలిపారు. సబ్జెక్టులవారిగా పోస్టుల వివరాలు :ఫిలాసఫీ/ సైకాలజీ/ సోషియాలజీ (2) సైన్స్ పెదగాజి 1, గణిత పెదగోజి 2 సోషల్ సైన్స్ పెదగోజి 1, లాంగ్వేజ్ పెదగోజీ ఆంగ్లం / తెలుగు 2, ఆరోగ్య /వ్యాయామ విద్య 1 విజువల్ ఆర్ట్స్ 1 మొత్తం 16 పోస్టులు. కావున, ఆసక్తి మరియు అర్హత గల అభ్యర్థులు పూర్తి చేసిన వ్యక్తి గత వివరములను ఫోటో తో జత చేసి, కళాశాలలో సంబంధిత అప్లికేషన్ ఫారంను పూరించి, విద్యార్హతలకు సంబంధించిన నిజప్రతులతో జూన్ 13 నుంచి 19 వరకు సమర్పించవచ్చని, తుది జాబితా జూన్ 21న ప్రకటించ బడుతుందని, జూన్ 24. నుండి 26. వరకు మెరిట్ ప్రాతిపదికన 1:5 నిష్పత్తిలో ఇంటర్వ్యూ నిర్వహించ బడుతుందని, ఎంపికైన అభ్యర్థుల జాబితా 28.6.2625 తేదీన ప్రక టిస్తారని, ప్రిన్సిపాల్ తెలిపారు.

## ప్రభుత్వ ఉపాధ్యాయ విద్యా (బి ఎడ్) కళాశాల హనుమకొండలో అతిది అధ్యాపకుల పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

ప్రభాతవార్త హనుమకొండ విద్యా విభాగం జూన్ 11:

స్థానిక ప్రభుత్వ ఉపాధ్యాయ విద్యా కళాశాల హనుమకొండలో ఖాళీగా ఉన్న క్రింది అధ్యాపక పోస్టులకు అతిది అధ్యాపకులు (గెస్ట్ లెక్చరర్స్)గా అర్హత మరియు ఆసక్తి ఉలిగిన అభ్యర్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని ప్రిన్సిపాల్ ఎం డి అబుల్ హై ఒక ప్రకటనలో తెలిపారు. సబ్జెక్టుల వారిగా పోస్టుల వివరాలుఫిలాసఫీ 1, సోషియాలజీ 1 సైన్స్ పెదగాజి ( ఫిసికల్ సైన్స్) 1, గణిత పెదగోజి 1,సోషల్ సైన్స్ పెదగోజి 1, తెలుగు పెదగోజి 1, కంప్యూటర్ ఎడ్యుకేషన్ ( ఐ సి టి) 1,ఆరోగ్య /వ్యాయామ విద్య 1 విజువల్ ఆర్ట్స్ 1 మొత్తం 9 పోస్టులు. అర్హతలు: సంబంధిత సబ్జెక్టులో పోస్ట్ గ్రాడ్యుయేషన్ మరియు ఎంఈడి.ఆసక్తి మరియు అర్హత గలగెస్ట్ లెక్చరర్స్ ఎంపిక సమయానికి 65 సం వయస్సు కలిగిన రిటైర్డ్/ నిరుద్యోగ అభ్యర్థులు ఆప్లై చేసుకోవచ్చుని, ఎంపికైన అభ్యర్థులకు నెలకు రూ.23,400 ; కో కరికులర్ అభ్యర్థులకు 15,600/ రెమ్యునరేషన్ ఇవ్వబడునని తెలిపారు. అభ్యర్థులు పూర్తి చేసిన వ్యక్తి గత వివరములను ఫోటో తో జత చేసి, కళాశాలలో సంబంధిత అప్లికేషన్ ఫారంను పూరించి, విద్యార్హతలకు సంబంధించిన నిజప్రతులతో జూన్ 13 నుంచి 19 వరకు సమర్పించవచ్చని, తుది జాబితా జూన్ 21న ప్రకటించ బడుతుందని, జూన్ 24. నుండి 26. వరకు మెరిట్ ప్రాతిపదికన 1:5 నిష్పత్తిలో ఇంటర్వ్యూ నిర్వహించ బడుతుందని, ఎంపికైన అభ్యర్థుల జాబితా 28.6.2625 తేదీన ప్రక టిస్తారని, కళాశాలలో జులై 1న రిపోర్ట్ చేయాలని ప్రిన్సిపాల్ తెలిపారు.

## భూభారతి చట్టంపై రైతులకు అవగాహన సదస్సు

### నిర్వహించిన స్థానిక తహాశీల్దార్

రాయపర్తి ప్రభాతవార్త జూన్ 11

ఈరోజు పోతిరెడ్డిపల్లి, కాట్రపల్లి గ్రామాలలో భూ భారతి రెవెన్యూ సదస్సులు శ్రీ గౌరవ.ఎం శ్రీనివాస్. తహసిల్దార్ ఆధ్వర్యంలో రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరిగింది. తహసిల్దార్ మాట్లాడుతూ రైతులకు భూమి సంబంధించిన ఎలాంటి ఇబ్బందులు ఉన్న తప్పులు ఏమైనా ఉంటే సవరించుకునేందుకు ప్రభుత్వం మాకిచ్చిన రైతుల అవగాహన సదస్సు ద్వారా పరిష్కరించుకోవాలి అవి తెలియజేశారు.ఇట్టి కార్యక్రమంము లో ప్రత్యేక అధికారి. గౌరవ, శ్రీనివాస్. మరియు. బి. శ్రీనివాస్ రెడ్డి, డిప్యూటీ తహశీల్దార్ , కిరణ్ కుమార్ ుు, . చంద్రమోహన్, గి. సంధ్యా రాణి తిళి, జయంతి. లక్ష్మీ, అబిలాష్ పంచాయతీ కార్యదర్శి,లు మురళికృష్ణ, పద్మ, శిరీష, రితి లు. ఎలయ్య, నర్సయ్య, అంకుష్ శితి లు రైతులు పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆకస్మిక తనిఖీ

ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,





రాయినిగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఆయుష్మాన్ ఆరోగ్యం మందిర్ పత్తిపల్లి, ఆయుష్మాన్ ఆరోగ్యం మందిర్ మదనపల్లి సెంటర్లలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ యన్.గోపాలరావు ఆకస్మిక తనిఖీ నిర్వహించారు.విధి నిర్వహణలో అలసత్వం వహిస్తే సిబ్బందిపై శాఖా పరమైన కఠిన చర్యలు తీసుకోబడతాయని సిబ్బందిని సున్నితంగా హెచ్చరించారు.వర్షాకాలంలో వచ్చే మలేరియా డెంగ్యూ వ్యాధుల నియంత్రణలో ఆరోగ్య సిబ్బంది ముఖ్యపాత్ర పోషించాలని గ్రామపంచాయతీ సిబ్బందితో సమన్వయపరచుకొని మురికి కాల్వలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని నీటి నిల్వలు ఉండకుండా చూసుకోవాలని నీటి గుంటలలో నీరు నిలువ ఉన్నట్లయితే వాటిలో ఆయిల్ బాల్ వేయాలని, త్రాగు నీటిని క్లోరినేషన్ చేయాలని, మురికి కాలువలపై టీనోపాస్ ను స్ప్రే చెయ్యాలని సిబ్బందికి తెలియజేశారు. అటు తర్వాత సిబ్బందితో గ్రామంలో ఇంటింటికి తిరిగి లార్వా కంటైనర్లను తొలగించారు.ప్రతిరోజు గృహ సందర్శన చేసి లార్వాలను తొలగించాలని ఆశా కార్యకర్తలకు సూచించారు. ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్లలో మూడు నెలల మందుల నిల్వలు ఉండేటట్లు చూసుకోవాలని, వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని పర్యవేంచి సకాలంలో షెడ్యూల్ ప్రకారము చిన్నపిల్లలకు వ్యాధి నిరోధక టీకాలు వేయించే బాధ్యత ఆశా కార్యకర్తలేదని ఒకరోజు ముందస్తు టీకాలు వేయించుకునే పిల్లల జాబితాను తయారు చేసుకోవాలని టీకాలు వేసే కేంద్రాన్ని తెలియజేసి టీకాలు వేయించుకునేటట్లు చూడాలని ఆశ కార్యకర్తలకు,ఆరోగ్య కార్యకర్తలకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో డెమో సంపత్ ఆయుష్మాన్ ఆరోగ్యం మందిర్ హెల్త్ ప్రొవైడర్స్ రవళి దీప్తి ఆరోగ్య కార్యకర్తలు ఉపేంద్ర కల్పనా భాస్కర్,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల నియంత్రణకు ఆరోగ్య శిబిరాల ఏర్పాటు

**జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఎన్. గోపాలరావు.**



**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయములో రాష్ట్రీయ బాల స్వస్తియా కార్యక్రమంలో పనిచేసే డాక్టర్లకు ఫార్మసి ఆఫీసర్లకు సమీక్ష సమావేశాన్ని నిర్వహించి వారిని ఉద్దేశించి మాట్లాడుతూ వర్షా కాలంలో వచ్చే వ్యాధులను నియంత్రణలో ఆరోగ్య శిబిరాలు నిర్వహణ పాఠశాల ఆశ్రమ ట్రైబల్ వెల్ఫేర్ పాఠశాలల్లో వైద్య శిబిరాలతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత, పోషకాహారం ప్రాముఖ్యత విద్యార్థులు విద్యార్థులకు అవగాహన కల్పించాలని తెలిపారు. అంగన్వాడి కేంద్రాలలోని పిల్లల ఐస్క్రీం ఈ నెలలోపు పూర్తి చేయాలని రాష్ట్ర కిషోర స్వస్త్య కార్యక్రమం కార్యక్రమంలోని 11 సంవత్సరాల నుండి 19 సంవత్సరాల వయసు గల బాల బాలికలకు ఆరోగ్య సమస్యల గుర్తింపు కార్యక్రమాన్ని చేపట్టాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో జిల్లా ఉప ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ విపిన్ కుమార్, ఆర్ బి ఎస్ కే జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ రణధీర్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పూర్ణ సంపత్ రావు,ఆర్ బి ఎస్ కే వైద్యాధికారులు,ఫార్మసీ ఆఫీసర్లు పాల్గొన్నారు.

## కంకర పరిచారు... తారుమరిచారు...

**అసంపూర్తి రోడ్లతో ప్రజల అవస్థలు**

**పనులు చేపట్టడంలో కాంట్రాక్టర్ల నిరక్ష్యం**

**కాంట్రాక్టర్ల తీరుతో అధికారులకు తలనొప్పి**

**రోడ్లు వేయాలంటూ ప్రజల వేడుకలు**



**ములుగు, జూన్ 11, ప్రభాతవార్త :** అసంపూర్తిగా ఉన్న రోడ్ల కారణంగా ప్రజలు నానా అవస్థ పడుతున్నారు. టెండర్ ద్వారా రోడ్డు పనులు దక్కించుకున్న కాంట్రాక్టర్లు నిరక్ష్యంగా వ్యవహరిస్తుండ డంతో ప్రజలకు శాపంగా మారింది. కాంట్రాక్టర్ల తీరుతో అధికారులకు సైతం తలనొప్పి తయారైంది. బిల్లుల చెల్లింపులో జాప్యం జరుగుతున్నందున పనులు ఆలస్యంగా చేపడుతున్నామని కాంట్రాక్టర్లు పేర్కొంటున్నట్లు తెలుస్తుంది. ములుగు మండలంలోని కాసిందేవిపేట గ్రామంలో గతంలో ఉన్న బీటీ రోడ్డును తవ్వి వదిలేశారు. గత ఆరు నెలల నుండి గ్రామస్తులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. పనులు చేపట్టాలని గ్రామస్తులు సంబంధిత అధికారులను వేడుకుంటున్నారు. ములుగు మండలం జాకారం నుండి ఇంచన్ చెరువు పల్లి గ్రామానికి వెళ్లే నాలుగు కిలోమీటర్ల రోడ్డును కాంట్రాక్టర్ తవ్వి వదిలేశారు. అలాగే కేశవాపూర్ నుండి రాజేశ్వరరావు పల్లి కి వెళ్లే రోడ్డును సైతం రెండేళ్ల క్రితం తవ్వి కంకర పోసి రోలింగ్ చేయ కుండానే వదిలి వేయడంతో ఆ గ్రామాలకు వెళ్లే ప్రజలకు నరకం కనిపిస్తుంది. ఇప్పటికైనా కాంట్రాక్టర్ లు స్పందించి ప్రజల సౌకర్యం కోసం రోడ్డు పనులు వెంటనే చేపట్టాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

## మోడీ సారధ్యంలోనే దేశ అభివృద్ధి సాధ్యం

**ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):** దేశ ప్రధాని నరేంద్ర మోడీ సారధ్యంలోనే దేశ అభివృద్ధి సాధ్యమవుతుందని బీజేపీ మండల అధ్యక్షుడు పైడాకుల మల్లేష్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షులు పైడాకుల మల్లేష్ అధ్యక్షతన మండల కార్యవర్గ సమావేశం నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా జింకల కృష్ణకర్ రావు హాజరై మాట్లాడుతూ.. నరేంద్ర మోడీ 11 సంవత్సరాల పాలనలో అవినీతి లేకుండా, శాంతి భద్రతకు భంగం కలగకుండా సుపరిపాలన అందిస్తున్నారని, ఉగ్రవాదాన్ని అణచివేస్తూ, దేశ అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నారని అన్నారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అమలు కానీ హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందని, రాష్ట్ర ప్రజలు అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని, ప్రజలు భారతీయ జనతా పార్టీ వైపు చూస్తున్నారని, రాబోయే రోజుల్లో రాష్ట్రంలో బీజేపీ పార్టీ అధికారంలోకి వచ్చి తీరుతుందని అన్నారు. అనంతరం బీజేపీ మండల కమిటీ ఎన్నిక నిర్వహించగా మండల ఉపాధ్యక్షుడు కారుబోతుల దేవేందర్, ప్రధాన కార్యదర్శులు సతీష్, వినోద్ కుమార్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు రమణారెడ్డి, కారుబోతుల యాదగిరి, తిరుపతి రెడ్డి, రాజ్ కుమార్, సురేష్, బూత్ ఉపాధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.



## రామప్ప అద్భుతమైన కట్టడం

ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):



మండలంలోని ప్రపంచ ప్రసిద్ధి గాంచిన యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప దేవాలయాన్ని బుధవారం వరంగల్ సీపీ కుటుంబసభ్యులు సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు హరీష్ శర్మ, ఉమాశంకర్ లు వారికి సాధరణ స్వాగతం పలికి స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం టూరిజం గైడ్ వెంకటేష్ ద్వారా ఆలయ చరిత్ర, కట్టడం గురించి అడిగి తెలుసుకున్నారు. ఆలయం చాలా అద్భుతంగా ఉందని, ఇక్కడి వాతావరణం ఆహ్లాదకరంగా ఉందని, శిల్పకళా నైపుణ్యం గురించి కొనియాడారు. అనంతరం రామప్ప సరస్సు, ప్రకృతి అందాలను తిలకించారు.

# ములుగు వార్త

## బడిబాట మరియు పాఠశాల ప్రారంభానికి సన్నద్ధత కావాలి

**ములుగు జిల్లా విద్యాశాఖ అధికారి జి. పానిని**

**ములుగు, జూన్ 11, ప్రభాతవార్త :** జిల్లాలోని మండల విద్యాశాఖ అధికారులు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు మరియు ప్రధానోపాధ్యాయులు పాఠశాల పునః ప్రారంభానికి సన్నద్ధం కావాలని ములుగు జిల్లా విద్యాశాఖ అధికారి జి. పానిని తెలిపారు.వేసవి సెలవుల అనంతరం జూన్12వ తేదీన (నేడు) పాఠశాల పున: ప్రారంభం అవుతున్న నేపథ్యంలో పాఠశాల ఆవరణ అంతా శుభ్రం చేపించి ఉదయం మామిడి తోరణాలతో అలంకరించి, పండుగ వాతావరణం లో పాఠశాల పునః ప్రారంభం చేస్తూ మెగా పి టి ఏం తల్లిదండ్రుల సమావేశం నిర్వహించి స్థానిక ప్రజా ప్రతినిధులను, స్వచ్ఛంద సంస్థలను, యూత్ సభ్యులను, విద్యాబిమానులను ఆహ్వానించి ప్రభుత్వ పాఠశాలల్లో అత్యధిక స్థాయిలో నమోదును పెంచేలా తగు చర్యలు తీసుకోవాల్సిందిగా ఆయన ఆదేశించారు.ప్రభుత్వ పాఠశాలల యొక్క గొప్పతనాన్ని వినూత్న కార్యక్రమాలను, ఉచిత పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు, రెండు జతల యూనిఫాం, ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్, డిజిటల్ బోధన వంటి కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో ప్రచారం చేయాలన్నారు. పాఠశాల ఆవరణను మరియు తరగతి గదులు, వంటగదులు, పాఠశాల బిల్డింగ్ పైకప్పు అన్నింటిని కూడా మీ గ్రామ పంచాయతీ సిబ్బంది ద్వారా శుభ్రపరచుటకు చర్యలు తీసుకోవాలనీ,పాఠ్యపుస్తకాలు మరియు నోటు పుస్తకాలు ఎం ఆర్ సి నుండి మీ విద్యార్థుల సంఖ్యను అనుసరించి తీసుకొని విద్యార్థులకి అందజేయుటకు సిద్ధంగా ఉండాలనీ కోరారు.టైలర్ ల నుండి ఏకరూప దుస్తులు తీసుకొని పాఠశాలలో సిద్ధంగా ఉంచుకోవాలి.ఈ విద్యా సంవత్సరం 202526 ప్రభుత్వ పాఠశాలల్లో నమోదును పెంచడానికి ప్రతి ఉపాధ్యాయుడు మరియు ప్రధానోపాధ్యాయులు శక్తివంచన లేకుండా కృషి చేయాలనీ డిఇఓ పేర్కొన్నారు.

## కాళేశ్వరంపై కాంగ్రెస్ దుష్ప్రచారాన్ని తిప్పి కొట్టిన కేసీఆర్


**టిఆర్ఎస్ నియోజకవర్గ ఇన్చార్జి బడే నాగజ్యోతి**



**ములుగు, జూన్ 11, ప్రభాతవార్త :** కాలేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ పార్టీ చేస్తున్న దుష్ప్రచారాన్ని కెసిఆర్ తిప్పి కొట్టారు. తెలంగాణా తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ కాళేశ్వరం ప్రాజెక్ట్ పై విచారణ సందర్భంగా బిఆర్కె భవన్ వద్ద చేరుకున్న ఎమ్మెల్యేలు, ఎంపీలు, మాజీ ఎమ్మెల్యేలతో కలిసి ములుగు బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి, మాజీ జెడ్పి చైర్ పర్సన్ బడే నాగజ్యోతి చేరుకున్నారు. ఘోష్ కమిషన్ ముందుకు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ ఆధారాలతో సహా క్లారిటీ ఇచ్చారు.

## ములుగు జిల్లా మాజీ జడ్పీ చైర్మన్ కుసుమ జగదీష్ కి నివాళులు

**జిల్లా మాజీ ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు పోరిక విజయ్ రామ్ నాయక్**



**ములుగు, జూన్ 11, ప్రభాతవార్త :** మల్లంపల్లి మండల కేంద్రంలో ములుగు జిల్లా మాజీ జడ్పీ చైర్మన్ కుసుమ జగదీష్ ద్వితీయ వర్ధంతి సందర్భంగా కుసుమ జగదీష్ కుటుంబ సభ్యుల సమేతంగా వారి సమాధికి పూల మాలవేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ములుగు జిల్లాకు వారు చేసిన సేవలు మరియు ఆనాడు టిఆర్ఎస్ పార్టీ పటిష్టంగా ఉండడానికి కారణమైన కుసుమ జగదీష్ సేవలు మర్చిపోలేనివనీ,మల్లంపల్లికి జెడి మండలం నామకరణా నికి బిఆర్ఎస్ పార్టీ కృషి ఎంతో ఉందనీ ములుగు జిల్లా మాజీ ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు పోరిక విజయ్ రామ్ నాయక్ అన్నారు.ఈ కార్యక్రమంలో ములుగు పిఎసిఎస్ డైరెక్టర్ బైకని సాగర్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు మరియు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఒత్తిడి లేని విద్యను అందించడమే ప్రభుత్వ లక్ష్యం

**అంగన్వాడీ కేంద్రాలు పిల్లలతో కళకళలాడాలి**
**అమ్మ మాట అంగన్వాడీ బాట కార్యక్రమం ప్రారంభం**

**ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):** అంగన్వాడీ కేంద్రాలు పిల్లలతో కళకళలాడాలని, ఎలాంటి ఒత్తిడి లేని ఆట పాటలతో కూడిన పూర్వ ప్రాథమిక విద్యను చిన్నారులకు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి సీతక్క అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువస్తున్న "అమ్మ మాటఅంగన్వాడీ బాట" ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని బుధవారం ములుగు ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని వెంకటాపూర్ మండలంలోని నల్లగుంట గ్రామంలో గల అంగన్వాడీ కేంద్రంలో జిల్లా మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా సంక్షేమ అధికారి తుల రవి అధ్యక్షతన నిర్వహించగా ఈ కార్యక్రమానికి రాష్ట్ర పంచాయితీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ తో కలిసి "అమ్మ మాట అంగన్వాడీ బాట" కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ.. సామాన్యుడికి విద్య అందని ద్రాక్షలా ఉండకూడదని, రాష్ట్రంలో 3సంవత్సరాలు నిండిన ప్రతి బిడ్డ ఆట పాటలతో కూడిన పూర్వ ప్రాథమిక విద్యను అభ్యసించాలనే గొప్ప లక్ష్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని, అందులో భాగంగానే ఈ రోజు ఈ "అమ్మ మాటఅంగన్వాడీ బాట" కార్యక్రమాన్ని





ప్రారంభించడం జరుగుతుందని అన్నారు. అనంతరం అంగన్వాడీ టీచర్లతో మాట్లాడుతూ.. అంగన్వాడీ టీచర్ల సంక్షేమానికి మన ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని, అందులో భాగంగానే అంగన్వాడీ టీచర్లు, ఆయాల రిటైర్మెంట్ బెనిఫిట్స్ ని పెంచడం జరిగిందని, నాణ్యమైన సరుకులు పొందడం మన హక్కు, లబ్ధిదారులు తీసుకుంటున్న సరుకుల్లో ఏమైనా నాణ్యత లోపిస్తే వెంటనే వెనక్కు పంపించి నాణ్యమైన సరుకులను మాత్రమే పొందాలని, వాటినే లబ్ధిదారులకు అందించాలని సూచించారు. అమ్మ మాటఅంగన్వాడీ బాట కార్యక్రమాన్ని షెడ్యూల్ ప్రకారం నిర్వహించి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ మాట్లాడుతూ.. తల్లితండ్రులు 3 నుండి 5 సంవత్సరాల లోపు వయసున్న తమ పిల్లలను అంగన్వాడీ కేంద్రంలో చేర్పించి వారు పూర్వ ప్రాథమిక విద్యను పొందేలా చూడాలని జిల్లాలోని తల్లితండ్రులకు పిలుపునిచ్చారు. అనంతరం నల్లగుంట అంగన్వాడీ కేంద్రంలో కొత్తగా ప్రీ స్కూల్ (పూర్వ ప్రాథమిక విద్య) లో చేరిన చిన్నారులకు మంత్రి, జిల్లా కలెక్టర్, అధికార యంత్రాంగంతో కలిసి అక్షరాభ్యాసం చేయించారు. అదేవిధంగా 5 సంవత్సరాల వయస్సు నిండి ప్రాథమిక పాఠశాలకు ప్రమోట్ అయిన పిల్లలు ప్రత్యేక వస్త్రధారణలో రాగా వారికి మంత్రి సర్టిఫికెట్లు ప్రధానం చేసి "గ్రాడ్యుయేషన్ డే" నిర్వహించారు. అనంతరం జూన్ 12న ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా బాలల పరిరక్షణ విభాగము ములుగు ఆధ్వర్యంలో రూపొందించిన వాల్ పోస్టర్లను జిల్లా కలెక్టర్ తో కలిసి ఆవిష్కరించారు. ములుగు జిల్లాను బాలకార్మికులు లేని జిల్లా గా తీర్చిదిద్దాలని సిబ్బందికి సూచించారు. అనంతరం మంత్రి సీతక్క, కలెక్టర్ పిల్లతో ఈ కార్యక్రమంలో ఆర్ జె డి ఝాన్సీ లక్ష్మీ, గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్, సిడిపిఓ లు, శిరీష, ప్రేమలత, విజయ, జిల్లా బాలల పరిరక్షణ అధికారి ఓంకార్, జిల్లాలోని వివిధ ఐసిడిఎస్ ప్రాజెక్టుల పరిధిలోని సూపర్వైజర్లు, డిడబ్ల్యూవో, డిసిపియు, సిహెచ్ఎల్, సఖి, డిహెచ్ఈడబ్ల్యూ సిబ్బందిలు, అంగన్వాడీ టీచర్లు, ఆయాలు, పిల్లల తల్లితండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు గోవిందరావుపేటలో రైతు సంఘం జిల్లా మహాసభ

**రైతు ప్రతినిధులకు ఆతిథ్యం ఇవ్వనున్న గోవిందరావుపేట...**
**గోవిందరావుపేట కేంద్రంగా రైతాంగ సమస్యలపై చర్చలు...**
**కదలిరానున్న రైతు సంఘం రాష్ట్ర నాయకత్వం.. ...**
**రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు తుమ్మల వెంకటరెడ్డి.**

**గోవిందరావుపేట, ప్రభాతవార్త.** గోవిందరావుపేట కేంద్రంగా తెలంగాణ రైతు సంఘం ములుగు జిల్లా రెండవ మహాసభ పి, ఎస్, ఆర్. ఫంక్షన్ హాల్ లో నిర్వహించనున్నట్లు, రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు తుమ్మల వెంకటరెడ్డి అన్నారు. బుధవారం గోవిందరావుపేట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వెంకట్ రెడ్డి మాట్లాడుతూ, నేడు రైతు సంఘం మహాసభలు జయప్రదం కోరుతూ మండల వ్యాప్తంగా అన్ని గ్రామంలో విస్తృత ప్రచారం నిర్వహించామని ఆయన తెలిపారు. ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలు పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. మహాసభ ప్రాధాన్యతను వివరిస్తూ రైతులు తమ హక్కుల సాధన కోసం కదలి రావాలని కోరారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మూడు నల్ల చట్టాలు తీసుకువచ్చి రైతుల హక్కులను కాల రాస్తుందని మండిపడ్డారు. అలాంటి చట్టాలకు వ్యతిరేకంగా పోరాడిన చరిత్ర రైతు సంఘానిది అని అన్నారు.ఆ చట్టాన్ని వెనక్కి తీసుకుంటామని,చెప్పిన నరేంద్ర మోడీ ప్రభుత్వం నూతన వ్యవసాయ మార్కెట్ విధానం పేరుతో దొడ్డిదారిన మరో చట్టం తీసుకువచ్చి రైతులను దగా చేయడం కోసం కుట్ర చేస్తుందని ఆరోపించారు. ఈ చట్టంపై రైతాంగానికి అవగాహన కల్పించడం కోసం అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. అదేవిధంగా ములుగు జిల్లాలో రైతులకు గోదావరి నది జలాలు అందించాలని రైతు



పండించిన పంటకు గిట్టుబాటు ధర కావాలని ప్రకృతి వైపరీత్యాలతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలని, సాగులో ఉన్న ప్రతి రైతుకు భూమిపై హక్కు కల్పించాలని, నాణ్యమైన విత్తనాలు ఎరువులు ప్రభుత్వం రైతులకు అందిం చాలని, స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం పంట రుణం ఇవ్వాలని, తదితర రైతాంగ సమస్యలపై చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొం దించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు.ఈ మహాసభకు రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి పోతినేని సుదర్శన్ హాజరవుతున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్క రైతు ఈ సదస్సుక హాజరు కావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్య క్రమంలో తెలంగాణ రైతు సంఘం మండల అధ్యక్షుడు గుండు రామస్వామి, రైతు సంఘం మండలకార్యదర్శి తీగల ఆదిరెడ్డి,మండల కమిటీ సభ్యులు కన్నోజు సదానందం ,మోటం సాంబయ్య,భీమేష్, నాగేష్ కృష్ణ , సూర్య నారాయణ, గొర్ల శ్రీను, మారబోయిన సారయ్య, సప్పిడి ఆది రెడ్డి, యనాలధర్మారెడ్డి గుండు లెనిన్,కాప కోటేశ్వరరావు,తదితరులు పాల్గొన్నారు.

# దివంగత నేతకు ఘన నివాళులు

**స్వర్గీయ కుసుమ జగదీష్ సేవలు ఎనలేనివి**
**వర్ధంతి సభలో బిఆర్ఎస్ నాయకులు తుమ్మమల్లారెడ్డి**

**ప్రభాతవార్త ఏటూర్ నాగరం:** దివంగత నేత ములుగు జిల్లా తొలి జడ్పీ చైర్ పర్సన్, ఏటూరు నాగారం జడ్పిటిసి, స్వర్గీయకుసుమ జగదీష్ రెండవ వర్ధంతి సందర్భంగా బిఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో బుధవారం ఘన నివాళు లర్పించారు ఈ సందర్భంగా ండల కేంద్రం లోనిబస్టాండ్ఆవరణలో తెలంగాణ తల్లి విగ్రహం ముందు ఏర్పాటుచేసిన దివంగత నేత స్వర్గీయ కుసుమ జగదీష్ చిత్రపటానికి పూలమాలలు వేసి నాయకులు కార్యకర్తలు ఘన నివాళులర్పించారు ఈ సందర్భంగా బిఆర్ఎస్ సీనియర్ నాయకులు తుమ్మ మల్లారెడ్డి ,మండల పార్టీ అధ్యక్షులు గడదాసు సునీల్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ మలిదశఉద్యమంలో వారి సేవలను కొనియాడారు .ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ బలోపేతానికి స్వర్గీయకుసుమ జగదీష్( జెడి) సేవలు ఏ నలేనివని కొనియాడారు.వారు చూపిన ప్రేమ ఆదరాభిమానాలను కొనసాగిస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ కునూరు అశోక్ గౌడ్, దన్నపనేనికిరణ్,లొటపెటలరాజేష్, గండేపల్లి నర్సయ్య, కావిరి చిన్నికృష్ణ, రవితేజ, గట్టయ్య, రమేష్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు






# డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో పది మందికి జైలు శిక్ష


**వెంకటాపూర్ ఎస్సై జక్కుల సతీష్**



**ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):** మద్యం తాగి వాహనాలు నడిపిన వారికి డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో బుధవారం పది మందికి జైలు శిక్ష పడినట్లు వెంకటాపూర్ ఎస్సై జక్కుల సతీష్ తెలిపారు. వాహన తనిఖీలో భాగంగా మండల కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లో ప్రధాన రహదారుల వెంట పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించగా మొత్తం 22 మంది పై కేసులు నమోదైనట్లు ఆయన తెలిపారు. కాగా బుధవారం సదరు వ్యక్తులను వెంకటాపూర్ పోలీసులు ములుగు జిల్లా కోర్టులో ప్రవేశ పెట్టగా, జడ్జి 22 మందికి రూ.34,500 జరిమానా విధించారు. అదేవిధంగా అందులో 8 మందికి ఒకరోజు జైలు శిక్ష విధించగా, మరో ఇద్దరికి రెండు రోజులు చొప్పున జైలు శిక్షను విధించినట్లు ఎస్సై సతీష్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై సతీష్ మాట్లాడుతూ.. వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడపద్దని, మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల రోడ్డు ప్రమాదం జరిగే అవకాశాలు ఉన్నాయని, కుటుంబం కోసం వానదారులు మద్యం సేవించకుండా వాహనాలు నడపాలని సూచించారు.

# మట్టిపనుల్లో అవినీతి బాగోతం

**తాడ్వాయి ప్రభాతవార్త జూన్ 09** మట్టిపనుల్లో మాయచేసెను అనెవిదంగా ఈపనులుచేస్తున్నారు. మండలకేంద్రమైన తాడ్వాయిలో ప్రదానరోడ్డుకు కుడి,ఎడమల టైల్స్ వేస్తున్నారు. ఇవికొట్టుకు పోకుండ కింద అడుగుబాగాన మొరంపోసి తైల్స్ వేయాల్సి ఉంది కాని నల్లమట్టి నాణ్యణలేని పోస్తున్నారు. ఆపనులు కూడ గుత్తేదారు కాదు గుమస్తానే చేపిస్తున్నాడు. అదికారులు చూసిన దాఖలాలు లేకుండా పోయాయి. ఇదేమిటని అడిగేవారె కరువయ్యారు. ఆ మట్టిలోకూడ రాళ్ల,రప్పలు కూడుకుని ఉన్నాయి. పంతా ఇష్తారాజ్యంగా చేస్తున్నారు. లక్షలాది రూపాయలతో చేస్తున్న ఈపనులు



సక్రమంగా చేయడంలేదనె ఆరోపనలు వస్తున్నాయి. ఎక్కడొమారుమూల ప్రాంతం అయితె అధికారులు ఎవరుపట్టెంచుకోరు అనుకోవచ్చును ఏకంగా తాడ్వాయి మండలకేంద్రంలొ రోడ్డుపనూలు ఇంతదారుణంగా చేస్తున్నారు అదికారులు రెండురోజుల కిందటనే వచ్చి పనులను చూసి చివాట్లు పెట్టారు. గుమస్తా అదేవంకర బుద్దితో పనులు చేస్తున్నారు. ఇప్పిటికైనా పనులను అదికారులు పట్టించుకుని నాణ్యమైనపనులను చేయించాలని మండల ప్రజలు కోరుతున్నారు. ఎప్పుడొ కావలసిన ఈపనులు గుమస్తా ఆలస్యంచేస్తున్నాడు. ఈపనులు ఏవిదంగా ఉన్నాయి. అనిచూసిన దాఖలాలు లేకుండాపోయాయని అంటున్నారు. లక్షలాదిరూపాయలను నాణ్యతలేని పనులతొ దుర్వినియేగం చేస్తున్నారు. తాడ్వాయిలొని తెలంగాణా తల్లివిగ్రహం వైపున చేస్తున్న ఈపనులు ఎంతదారుణంగా ఉన్నాయంటె చూస్తెతెలుస్తుంది. వర్షంపడి రోడ్డవతల చేసిన పనులు కొట్టుకుని పోయూయి వాటికె మళ్లీమరమ్మత్తులు చేయడం దిక్కులేకుండాపోయింది. ఇప్పుడు ఇవికూడా నాణ్యతలేని మట్టిని పోస్తె ఇప్పుడు అడపా,దడపా వర్షాలు కురిసె సమయం పనులు పూర్తిచేయక ముందె కొట్టుకపోయెా విదంగా ఉన్నాయనె స్తానికులు, దుకాణా దారులు ఆరోపిస్తున్నారు. మండలకేంద్రంలొ చేస్తున్న రోడ్డుపనులను క్వాలిటి అదికారులు ఇప్పటివరకు సందర్సించిన దాఖలాలు లేకపోలేదు. అందరుకుమ్మక్కైనారని, అందుకేపనులవైపు కన్నెత్తిచూడటం లేనట్టుందనె విమర్సలువస్తున్నాయి. ..హైవె డి ఈ వివర!!!!!!!!!పనులు నాణ్యతగా చేయమని చేప్పాము, హైవె ఏ ఈ వచ్చి పనులను పరశీలించారు. నాణ్యతగా చేయకపోతె బిల్లులు మాత్రం ఇచ్చేది ఉండదు. అయిదు ఏండ్ల దాకసమయం ఉంది అప్పటికైన చేయకపోతే బిల్లు ఆపివేస్తామని డి ఈ వెంకటేశ్వర్లు ప్రభాతవార్త పోను లొ సంప్రదించి వివరణ కోరితె పైవిదంగా అన్నారు.పనులను ప్రస్తుతం నిలిపివేయించాము.

# మథర్ థెరిస్సా మహిళా సమాఖ్య నూతన కార్యవర్గం ఎన్నిక

నల్లబెల్లి, జూన్ 11, ప్రభాతవార్త

నల్లబెల్లి మండలం మథర్ థెరిస్సా మహిళా సమాఖ్య నూతన కార్యవర్గాన్ని గ్రామైఖ్య సంఘాలు మంగళవారం సమాఖ్య భవనంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశం అధ్యక్షురాలు ఊట్కూరి భాగ్యలక్ష్మి అధ్యక్షతన జరుగగా ఎన్నికల అధికారులుగా డిపిఎం దయాకర్, స్థానిక ఎన్నికల ఇంచార్జి సంగెం మండలం ఎపిఎం కిషన్ ఆధ్వర్యంలో జరిగాయి. మండలంలోని నందిగామ గ్రామానికి చెందిన వెన్నెల వీవో అధ్యక్షురాలు జంగిలి మమతను గ్రామైఖ్య సంఘాలు అధ్యక్షురాలుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యదర్శి పోటీలో ఇద్దరు ఉండగా వారికి ఎన్నికలు జరిపినట్లు రుద్రగూడెం గ్రామానికి చెందిన నవభారతి వీవో అధ్యక్షురాలు ఈర్ల స్వప్న, కార్యదర్శిగా గెలుపొందారు. కోశాధికారిగా మండల కేంద్రానికి చెందిన జయశ్రీ



వివో అధ్యక్షురాలు ముత్యాల మౌనిక సైతం ఎన్నికల ద్వారా గెలుపొందినట్లు ఎన్నికల అధికారులు వెల్లడించారు. కమిటి సభ్యులుగా కత్తి హైమావతి, ఎరుకల వెంకటలక్ష్మి, బూర సరిత, గంగరబోయిన లావణ్య, జీ.రాణి, బత్తిని మమత, జి.యాకలక్ష్మి, విజయనిర్మళ, స్వాతిలను కార్యవర్గ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం అధ్యక్షురాలు ఊట్కూరి భాగ్యలక్ష్మి నూతన అధ్యక్షురాలుతో పాటు కార్యదర్శి, కోశాధికారులను ప్రమాణస్వీకారం చేయించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షురాలు జంగిలి మమత మాట్లాడుతూ తమపై నమ్మకంతో తన ఎన్నికకు సహకరించిన గ్రామఖ్య సంఘాల అధ్యక్ష కార్యదర్శులకు ఆమె కృతజ్ఞతలు తెలియజేయడంతో పాటు మండల మహిళా సమాఖ్యను అభివృద్ధి పథంలో నడిపించేందుకు తనవంతుగా కృషి చేస్తానని కమిటి సభ్యులతో అభివృద్ధి పథంలో నడిపిస్తానని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాత పాలకమండలి, ఎపిఎం సునిత, వివిధ గ్రామాల గ్రామఖ్య సంఘాల అధ్యక్ష కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## భూభారతి దరఖాస్తులను పరిశీలించిన కలెక్టర్

నర్సంపేట, జూన్ 11, ప్రభాతవార్త



మండలంలోని గురిజాల గ్రామంలో కొనసాగుతున్న భూభారతి రెవిన్యూ సదస్సును బుదవారం జిల్లా కలెక్టర్ డా.సత్యశారద సందర్శించి దరఖాస్తుల ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె అధికారులతో మాట్లాడుతూ సమర్థవంతంగా అధికారులు పనిచేయాలని దరఖాస్తుదారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా దరఖాస్తు ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. భూ సమస్యలు ఉన్న రైతులు భూభారతి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలు పరిష్కరించుకోవాలని ఆమె సూచించారు. ఆమె వెంట పలువురు అధికారులు పాల్గొన్నారు.

## ఆయిల్‌ఫామ్ గెలల సేకరణ కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

నర్సంపేట, జూన్ 11, ప్రభాతవార్త



పట్టణంలోని రామ్‌చరణ్ ఆయిల్‌ఇండ్రస్టీస్ వరంగల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆయిల్‌ఫామ్ గెలల సేకరణ కేంద్రాన్ని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సత్యశారద, ఆర్డీవో ఉమారాణి, ఎంఆర్వో రవిచంద్రరారెడ్డి, నర్సంపేట మార్కెట్ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, నర్సంపేట సొసైటి చైర్మన్ బొబ్బల రమణారెడ్డి, రామచరణ్ ఇండ్రస్టీస్ యాజమాన్యం, అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## సమస్యపై స్పందించిన అధికారులు

### -హాస్టల్ భవనాన్ని పరిశీలించిన వైనం

నల్లబెల్లి, జూన్ 11, ప్రభాతవార్త

మండల కేంద్రంలోని బీసీ బాలుర వసతి గృహం శిథిలావస్థకు చేరుకోవడంతో పాటు ఇబ్బంది కరంగా మారడంతో వసతి గృహ నిర్వహణను మండల కేంద్రంలో ఉన్న ఎస్సీ వసతి బాలుర వసతి గృహంలోకి మార్చాలని సంబందిత జిల్లా అధికారికి పుష్పలతకు విద్యార్థి సంఘాల నాయకులు వినతిపత్రం అందజేయడంతో స్పందించిన ఆమె మంగళవారం స్థానిక ఎస్సీ హాస్టల్ భవనాన్ని పరిశీలించాలని క్రిందిస్థాయి అధికారులకు ఆదేశించారు. జిల్లా అధికారి ఆదేశాల మేరకు అధికారులు స్థానిక ఎస్సీ హాస్టల్‌ను మంగళవారం పరిశీలించి విద్యార్థులకు అనువుగానే ఈ వసతి గృహం ఉందని పేర్కొంటూ నివేదికలు తయారు చేయడంతో విద్యార్థి సంఘాల నాయకులు అధికారులకు కృతజ్ఞతలు తెలియజేశారు. సమస్యపై స్పందించిన అధికారులకు కృతజ్ఞతలు తెలియజేయడంతో పాటు విద్యార్థుల భవిష్యత్ దకోసం బాటలు వేయడానికి సంబంధిత అధికారులు ఇలాగే ముందుకు రావాలని వారు పేర్కొన్నారు. ఇందులో విద్యార్థి సంఘాల నాయకులు బొట్ల నరేష్, శనిగరపు రాజేంద్రప్రసాద్, పులి రమేష్ తదితరులు ఉన్నారు.



## ఎమ్మెల్యే చేతుల మీదుగా మెట్ల నిర్మాణ పనులు ప్రారంభం

చెన్నారావుపేట, జూన్ 11, ప్రభాతవార్త



మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో చెరువుకట్ట మెట్ల నిర్మాణం పనులకు నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి బుదవారం భూమిపూజ చేశారు. గ్రామంలోని నల్లకుంట చెరువుకట్ట వద్ద రైతులు, గ్రామస్తులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇక్కడ మెట్ల నిర్మాణం చేపట్టాలంటూ స్థానికులు ఎమ్మెల్యేకు విన్నవించుకున్నారు. ఇందుకు స్పందించిన ఎమ్మెల్యే తక్షణమే నిర్మాణ పనులు చేపడుతామంటూ పనులను ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే గ్రామస్తులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు రంజిత్‌రెడ్డి, రామానంద్, కిసాన్‌సెల్ జిల్లా అధ్యక్షుడు దేవేందర్‌రావు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు భూక్య గోపాల్‌నాయక్, వేముల సాంబయ్యగౌడ్, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్యగౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్లు సిద్దెన రమేష్, తప్పెట రమేష్, గ్రామ పార్టీ అద్యక్షులు వట్టె తిరుపతిరెడ్డి, ఆవుల రాములు, మల్లారెడ్డి, నరేందర్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, కర్ణాకర్‌రెడ్డి, రాజు తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన నిర్వాహణలో రాజిపడోద్దు

### -ఎంఇవో సరళ

చెన్నారావుపేట, జూన్ 11, ప్రభాతవార్త

విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనంలో నిర్వాహకులు ఏమాత్రం రాజీపడోద్దని ఎంఇవో బైరి సరళ అన్నారు. చెన్నారావుపేట హైస్కూల్‌లో మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల హెచ్‌ఎంలు మధ్యాహ్న భోజన సిబ్బందికి పిఎం పోషణ కార్యక్రమంపై ఒక రోజు శిక్షణ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంఇవో మాట్లాడుతూ విద్యార్థులకు చదువులతో పాటు ఆరోగ్యం ఎంతో ముఖ్యమన్నారు. పౌష్టికాహారం తీసుకోవడం వలన విద్యార్థులు ఆరోగ్యవంతులుగా ఉండి చదువుల్లో రాణిస్తారన్నారు. పాఠశాలల్లో సిబ్బందితో పాటు వంట గది పరిసర ప్రాంతాలు పరిశుభ్రత పాటించాలన్నారు. అలాగే మెను ప్రకారం విద్యార్థులకు భోజనం అందివ్వాలన్నారు. అలాగే పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. సమయ పాలన పాటించడం తప్పనిసరన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల కాంప్లెక్స్ హెచ్‌ఎంలు పాపమ్మ, ప్రభాకర్‌రావు, రిసోర్స్ పర్సన్‌లు జగన్మోహన్, హెచ్‌ఎంలు, సిఆర్‌పిలు పాల్గొన్నారు.




## విద్యార్థులకు పౌష్టికాహారం అందేలా చేయాలి

దుగ్గొండి, జూన్ 11, ప్రభాతవార్త



విద్యార్థులకు పౌష్టికాహారం అందేవిధంగా చేయాలని మండల విద్యాశాఖాధికారి వెంకటేశ్వర్లు అన్నారు. మండల కేంద్రం ప్రభుత్వ హైస్కూల్‌లో మధ్యాహ్న భోజనంపై హెల్పర్లతో శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు శారీరక, మానసిక ఆరోగ్యం పిల్లల్లో కల్పించినప్పుడు చదువుల్లో రాణించడానికి అవకాశం ఉంటుందన్నారు. పాఠశాలల్లో మధ్యాహ్న భోజనంలో పోషకాలు కలిగినటువంటి ఆహారాన్ని అందించాలన్నారు. మన చుట్టు ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. వంట పాత్రలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. కూరగాయలు, పురుగులు లేకుండా చూసుకోవాలన్నారు. తాజా కూరగాయలు వండాలన్నారు. మెను ప్రకారం వెకారం వండాలన్నారు. వంట సరుకులు అన్ని గాలి, వెలుతురు ప్రాంతాలలో శుభ్రంగా నిలువ చేయాలన్నారు. ప్రధానోపాధ్యాయులు ఎలుగొండ రామస్వామి, భద్రమ్మ, జ్యోతిలక్ష్మి, కృష్ణమూర్తి, కాళిదాస్, ఉపాధ్యాయులు, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతి మండల సమాఖ్య నూతన కమిటి ఎన్నిక

దుగ్గొండి, జూన్ 11, ప్రభాతవార్త





ప్రశాంతి మండల సమాఖ్య అధ్యక్షురాలుగా ఇనుముల సరిత ను కమిటి సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల కేంద్రంలో బుదవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని ఆమె మాట్లాడుతూ ప్రధాన కార్యదర్శిగా ఓరుగంటి హిమరాణి, కోశాధికారిగా ఎద్దు జ్యోతిలను ఎన్నుకున్నారు. ఈ ఎన్నిక ఏపిఎం గుజ్జుల రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళా సంఘాల అభివృద్ధి కోసం నిరంతరం పాటుపడుతామన్నారు.

## రైతుల భూ సమస్యలు పరిష్కారిస్తాం

దుగ్గొండి, జూన్ 11, ప్రభాతవార్త

రైతుల భూ సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేస్తామని డిప్యూటి తహసీల్దార్ ఉమా అన్నారు. మండలంలోని కేశవపురం, లక్ష్మిపురం గ్రామాల్లో బుదవారం భూభారతి రెవిన్యూ సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సాదాబైనామాలో దరఖాస్తులు చేసుకోని వారు సర్వే నెంబర్లు, పేర్లు తప్పులు ఉంటే దరఖాస్తులు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ రాంబాబు, రాజ్‌కుమార్, నవ్య, సునిత, పవన్, రాజేందర్, సారంగం, రైతులు పాల్గొన్నారు.

## అమ్మ మాట అంగన్వాడీ బాట కార్యక్రమాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్

*భీమదేవరపల్లి జూన్ 11 ప్రభాతవార్త:*

ములుకనూర్ లోఐదో అంగన్వాడీ కేంద్రం లో అమ్మ మాట అంగన్వాడీ బాట కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. అంగన్వాడీ కేంద్రంలో చదువుతున్న చిన్నారుల తల్లులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. చిన్నారులు పాటలు, నేర్చుకున్న పాఠ్యాంశాలను చెప్పారు. అంగన్వాడీ టీచర్ శోభారాణి అంగన్వాడీ పాఠశాలలో చేపట్టిన వివిధ కార్యక్రమాలను కలెక్టర్ కు వివరించారు. జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు శాతాన్ని పెంచేందుకు ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, అదేవిధంగా అంగన్వాడీ కేంద్రాలలో చిన్నారుల నమోదు శాతాన్ని పెంచేందుకు అమ్మ మాటఅంగన్వాడి బాట కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 05 సంవత్సరాల చిన్నారులు అంగన్వాడి కేంద్రాలలో చేర్పించాలని పేర్కొన్నారు. అంగన్వాడీ కేంద్రాలలో చదివే చిన్నారులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు తెలిపారు. అంగన్వాడి కేంద్రాలలో చిన్నారులకు చదువుతో పాటు సరైన పోషణ ఆహారాన్ని అందిస్తున్నట్లు చెప్పారు. పాఠ్య పుస్తకాలు ప్రభుత్వం పంపిణీ చేస్తున్నామన్నారు. చిన్నారులు ఇష్టపడే పౌష్టికాహారాన్ని అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్నట్లు తెలిపారు. అంగన్వాడి టీచర్లకు వివిధ అంశాల్లో శిక్షణ ఇస్తున్నట్లు పేర్కొన్నారు. చిన్నారుల అసలైన బరువును అంగన్వాడీ టీచర్లు తెలియజేయాలన్నారు. అసలైన బరువు తెలిస్తే వాళ్లకు పౌష్టికాహారం ఎంత అందించవచ్చు అనేది తెలుస్తుందన్నారు. పిల్లల బరువు, ఎత్తు గురించి అంగన్వాడి టీచర్లు, చిన్నారుల తల్లిదండ్రులు దృష్టి పెట్టాలన్నారు. సమావేశం అనంతరం అంగన్వాడీ కేంద్రంలోని చిన్నారులతో కలిసి జిల్లా కలెక్టర్ భోజనం చేశారు. అంగన్వాడి కేంద్రం ఆవరణలో కలెక్టర్ మొక్క నాటి నీళ్లు పోశారు. ఇదే ప్రాంగణంలో ఉన్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు పాఠ్యపుస్తకాలతో పాటు స్కూల్ యూనిఫామ్స్ కలెక్టర్ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి జయంతి, స్థానిక తహసీల్దార్ రాజేష్, ఎంపీడీవో వీరేశం, ఇతర అధికారులు, స్థానికులు పాల్గొన్నారు.



## యుద్ధప్రాతిపదికన వాహనాల మరమ్మత్తులు జరగాలి

**నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి**

**వాహన షెడ్డు ను ఆకస్మికం గా తనిఖీ చేసిన మేయర్**

*వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త*

యుద్ధప్రాతిపదికన వాహనాల మరమ్మత్తులు జరగాలని గ్రేటర్ వరంగల్ నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు. జీ డబ్ల్యూ ఏం సి హన్మకొండ లోని బాలసముద్రం లో నిర్వహిస్తున్న వెహికల్ షెడ్ ను మేయర్ మంగళవారం ఆకస్మికం గా తనిఖీ చేసి చెత్త తరలింపు వాహన మరమ్మతులకు సంబంధించిన సమాచారాన్ని అధికారులను అడిగి తెలుసుకొని వేగవంతంగా మరమ్మతులు చేపట్టుటకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భం గా మేయర్ మాట్లాడుతూ మరమ్మతులకు గురైన 41 స్వచ్ఛ ఆటోలు, 9 ట్రాక్టర్లు, 4 డంపర్ పెసర్లు, 4 జెసిబిలు, 2 హిటాచీలు, 4 కాంపాక్టర్ల కు వారంలోగా మరమ్మత్తులు పూర్తిచేసి వినియోగంలోకి తీసుకురావాలని రిపెరింగ్ కోసం షో రూమ్ వెళ్లిన పెద్ద వాహనాల మరమ్మత్తుల స్థితిగతులను తెలుసుకొని త్వరితంగా పూర్తి చేసేలా చూడాలని అన్నారు. స్వచ్ఛ ఆటో లకు అమర్చిన మైకులు సరిగా పనిచేస్తున్నాయో లేవో పరిశీలించి అవసరం మేరకు రిపేర్లు చేయించి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 100 రోజుల కార్యాచరణ ప్రణాళిక కు సంబంధించిన కార్యక్రమాలను స్వచ్ఛ ఆటో మైకుల ద్వారా ప్రజలకు అవగాహన కలిగించేలా విస్తృత ప్రచారం కల్పించాలని అన్నారు. పారిశుద్ధ్య నిర్వహణకు ఆటంకం కలగకుండా చెత్త తరలింపు వాహనాల మరమ్మత్తులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి చెత్త తరలింపు లో జాప్యం కలుగకుండా చూడాలని, ఒకవేళ వాహనాలు మరమ్మత్తులకు గురి అయితే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని తెలిపారు. వర్షాకాలం నేపథ్యంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా దోమల వ్యాప్తిని అరికట్టడానికి నగర వ్యాప్తం గా ఉన్న 66 డివిజన్ లలో ప్రణాళిక బద్ధంగా ఫాగింగ్ చేపట్టాలని ఈ సందర్భం గా మేయర్ సిఎం హెచ్ ఓ ను ఆదేశించారు. 100 రోజుల కార్యక్రమాలు సక్రమంగా జరిగేలావాహనాలు అన్ని అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని మేయర్ అధికారులను ఈ సందర్భంగా ఆదేశించారు. ఈ కార్యక్రమం లో సిఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి ఈఈ మహేందర్ డిఈ శివానంద్ ఏఈ లు సంతోష్ కుమార్ ఫణి, గుత్తేదార్లు తదితరులు పాల్గొన్నారు.



## అంబరాన్నంటిన స్నేహ వేసవి సెలవుల ముగింపు వేడుకలు

**జిల్లాలో స్నేహ సంఘాల పనితీరు అద్భుతమన్న యూనిసెఫ్ అధికారులు**

**బాలికలకు ఆత్మస్థైర్యాన్ని పెంపొందించుటకే స్నేహ సంఘాలు.**

**దక్షిణ భారతదేశ యునిసె యూనిసెఫ్ చీఫ్ డా. జలాలం తపస్సే**

**జిల్లా కలెక్టర్ సత్య శారద.**

*వరంగల్ బ్యూరో, జూన్ 11, ప్రభాతవా*

క్తౌమర దశ బాలికల సాధికారత కోసం యూనిసెఫ్ సహకారంతో గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్నేహ సంఘాల బాలికలకు ప్రత్యేక వేసవి శిక్షణ శిబిరాలు నిర్వహించుటలో వరంగల్ జిల్లా రాష్ట్రానికే ఆదర్శమని ఇక్కడి స్నేహ సంఘాల పనితీరు చాలా అద్భుతమని దక్షిణ భారతదేశ యునిసెఫ్ చీఫ్ డాక్టర్ జలాలం తపస్సే ప్రశంసించారు. వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సలహాలు సూచనల మేరకు డిఆర్డిఓ కౌసల్యాదేవి నిరంతర పర్యవేక్షణలో 02 మే 2025 నుండి ఈ నెల 10 వరకు నిర్వహించిన వేసవి సెలవుల ముగింపు వేడుకలు మంగళవారం జిల్లావ్యాప్తంగా అంబరాన్నంటాయి. ఈ వేసవి సెలవుల ముగింపు కార్యక్రమానికి యూనిసెఫ్ అధికారుల బృందంతో పాటు వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, సెర్ప్ జెండర్ డైరెక్టర్ జమున డిఆర్డిఓ కంసల్యాదేవి ముఖ్య అతిథిగా పాల్గొని స్నేహ సంఘాల బాలికలతో మాట్లాడారు. స్నేహ సంఘాల పనితీరును వేసవి సెలవుల ప్రత్యేక శిక్షణ శిబిరం వల్ల కలిగిన ప్రయోజనాలు ఎలా ఉన్నాయని బాలికలను అడిగి తెలుసుకుని సంతృప్తి చెందారు. బాలికలు మాట్లాడుతూ సమాజంలో పురుషులతో సమానత్వం కలిగి ఉండాలని, బాల్య వివాహాల నిర్మూలనకు కృషి చేయాలని, ఫేస్బుక్ ఇన్స్టాగ్రామ్ మొదలగు సైబర్ నేరాల బారిన పడకుండా, మానవ అక్రమ రవాణా నిర్మూలనకై బాలిక రక్షణ చట్టాలు తెలుసుకున్నామని అంతేకాకుండా ఆటపాటలతో వేసవి శిక్షణ శిబిరాన్ని చాలా ఉత్సాహభరితంగా గడిపామని బాలికలు చెప్పడం పట్ల అధికారుల బృందం సంతోషం వ్యక్తం చేశారు. వరంగల్ జిల్లాలోని చెన్నారావుపేట నర్సంపేట వర్ధన్నపేట నెక్కొండ రాయపర్తి సంగం గీసుకొండ మొదలగు మండలాల్లో స్నేహ సంఘాల నిర్వహణకు బాగుందన అందుకు ఏపీఎం, సీసీ, వివో ఏల అందరి సమన్వయ సహకారంతోనే స్నేహ కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించడం జరిగిందని ఈ సందర్భంగా సిబ్బందిని అభినందించారు. వేసవి శిక్షణ ముగింపు కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా పదవ తరగతిలో స్కూల్ టాపర్గా నిలిచిన బాలికలకు, ఇంటర్లో అత్యధిక మార్కులు సాధించి ర్యాంకులు సాధించిన బాలికలను శాలువులతో ఘనంగా సత్కరించడం జరిగింది. బాలికలకు ప్రత్యేక క్రీడా పోటీలు నిర్వహించి గెలుపొందిన విజేతలకు బహుమతులను అందజేశారు.



## వరంగల్ వార్త

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం సామాజిక బాధ్యత

**బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే**

**58,59 డివిజన్ లలో వంద రోజుల కార్యాచరణ ప్రోగ్రాం లో పాల్గొన్న కమిషనర్....**

*వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త*

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం సామాజిక బాధ్యత అని బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే అభిప్రాయపడ్డారు. వంద రోజుల కార్యాచరణ ప్రోగ్రాం లో భాగం గా బుధవారం హనుమకొండ పరిధి 58,59 డివిజన్ లలో గల ఇందిరానగర్ ఎన్జీవోస్ కాలనీ భవాని నగర్ ప్రాంతాల్లో నిర్వహించిన కార్యక్రమంలో కమిషనర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన డెసిల్టేషన్ ప్రక్రియ తడి పొడి చెత్తను వేరు చేసి స్వచ్ఛ ఆటో లకు అందించడం సీజనల్ వ్యాధులు వ్యాపించకుండా దోమలను అరికట్టడానికి చేపట్టే ఆంటీ లార్వా ఆక్టివిటీస్ ట్రేడ్ లైసెన్స్ వసూళ్ల తీరును కమిషనర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అంతకుముందు నిర్వహించిన అవగాహన ర్యాలీ తో పాటు కరపత్రాల పంపిణీ గృహాలకు స్టికర్ అతికించిన విధానాన్ని కమిషనర్ పరిశీలించి మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రం గా ఉంచాలని సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను విడనాడాలని ప్లాస్టిక్ ను అంతమొందించాలంటే ప్రత్యామ్యాయ అవకాశాల పై దృష్టి సారించి బట్ట సంచులు జూట్ బ్యాగులను వినియోగించాలని స్థానికుల కు సూచించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు గుజ్జుల వసంత ఇమ్మడి లోహిత రాజు సి ఎం హెచ్ ఓ డా. రాజారెడ్డి డి ఈ సారంగం సానిటరీ ఇన్స్పెక్టర్ భాషా నాయక్ హెల్త్ ఇన్స్పెక్టర్ మధుకర్ తదితరులు పాల్గొన్నారు.




## ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ ఆర్థికసాయం

*బచ్చన్నపేట, జూన్ 11 ప్రభాతవార్త :*

బచ్చన్నపేట మండల ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో కర్రె నరేష్ అనే సభ్యునికి గుండెపోటు రావడంతో తోటి ఫోటోగ్రాఫర్లు రూ.12250 వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు సూత్రమే రమేష్. ఉపాధ్యక్షులు రాపెల్లి సదానందం. కార్యదర్శి నీల కుమారస్వామి. ఆర్గనైజర్ మచ్చ సతీష్ కుమార్. గౌరవ సభ్యులు రాపెల్లి శాంతయ్య. కుందారపు దశరథ. తాడిచెట్టు భాస్కర్. మంగళపల్లి నరసింహులు రాపల్లి ప్రసాద్. గొల్లపల్లి సిద్దేశ్వర్, మహేష్, శివ, నరేష్ నరసింహులు, గణేష్, శ్రీకాంత్, రజనీకాంత్, రాజు, గణేష్, స్వామి, చందు, రాజు, వినయ్, జనగామ జిల్లా నుండి దశరథ్ నాయక్, పల్లవి స్టూడియో రాజు తదితరులు పాల్గొని బాధితుడికి ఆర్థిక సహాయం అందజేసి అండగా నిలిచారు.

**– నరేష్‌ను పరామర్శించిన కాంగ్రెస్‌నాయకులు..:**

బచ్చన్నపేట పట్టణ ప్రధాన కార్యదర్శి కర్రె నరేష్ అనారోగ్యంతో బాధపడుతు ఆసుపత్రిలో చికిత్స పొంది డిశ్చార్జ అయ్యిఇంటికి చేరుకోవడంతో విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ బచ్చన్నపేట మండల అధ్యక్షులు నూకల బాల్‌రెడ్డి నరేష్‌ను ఇంటికివెళ్లి పరామర్శించి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందన్నారు. ఆయన వెంట నాయకులు జిల్లా సందీప్, దాచేపల్లి నర్సింగ్‌రావు, ఉపేందర్ రెడ్డి, నీల రమేష్, నల్ల మహేందర్, బందారం క్రాంతి, వెంకటయ్య, మ్యాకల రమేష్, అఖిల్ మాల, ఉన్నారు.



జనగామ వార్త

## మోడల్ మార్కెట్ పనులు వేగవంతం చేయాలి

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

*జనగామ టౌన్, జూన్ 11 ప్రభాతవార్త :*
జనగామ పట్టణంలోని దయానిలయం వద్ద నిర్మాణమవుతున్న



ఇంటిగ్రేటెడ్ వెజ్, నాన్ వెజ్ మార్కెట్ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు.బుధవారం అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్‌తో కలిసి కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా మార్కెట్ నిర్మాణ పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పట్టణ వాసుల సౌలభ్యం కోసం నిర్మాణం చేపట్టిన మాడల్ మార్కెట్ పనులను నెలరోజుల్లో పూర్తి చేయలని మున్సిపల్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, డి.ఈ, ఏ.ఈ తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శ పాఠశాలలో కొనసాగుతున్న ఆఫ్‌లైన్ అడ్మీషన్లు

*రఘునాథపల్లి, జూన్ 11 ప్రభాతవార్త :*
రఘునాథపల్లి మండలం వెల్ది గ్రామంలోని ఆదర్శ పాఠశాల, కళాశాలలో ఆరోతరగతి నుండి పదవ తరగతి వరకు ఖాళీగా ఉన్న సీట్లను భర్తీ చేయుటకు పాఠశాలలో నేరుగా విద్యార్థుల నుండి దరఖాస్తులు స్వీకరించబడునని పాఠశాల ప్రిన్సిపాల్ పాలకుర్తి శ్రీధర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆరో తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు ప్రవేశం కోరుకునే విద్యార్థులు పాఠశాలలో లభించు ఆఫ్‌లైన్ దరఖాస్తును నింపి దరఖాస్తు చేసుకోవాలని, రిజర్వేషన్ల ప్రకారం సీట్లను కేటాయించబడునని తెలిపారు. దరఖాస్తుకు చివరి తేదీ ఈనెల 19(గురువారం), మిగిలిన వివరాలకు ప్రిన్సిపాల్ పాలకుర్తి శ్రీధర్ ని సంప్రదించాలని ప్రకటన ద్వారా కోరారు. అదేవిధంగా ఈనెల ఆరవ తేదీ నుండి 19వ తేదీ వరకు కొనసాగుతున్న బడిబాట కార్యక్రమంలో భాగంగా ఆదర్శ పాఠశాల, కళాశాల ఉపాధ్యాయులు, ప్రిన్సిపల్ పాలకుర్తి శ్రీధర్ ఆధ్వర్యంలో అశ్వరావుపల్లి గ్రామన్ని సందర్శించారు. ఆ గ్రామంలో ఇంటింటికి తిరిగి ఆరవ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు చదవవలసిన పిల్లలని వారి తల్లిదండ్రులను కలిసి ఆదర్శ పాఠశాలలో ప్రవేశం పొందాల్సిందిగా కోరారు. అప్పటికప్పుడు స్పందించిన ప్రైవేట్ ఇనిస్ట్యూట్‌లో చదువుతున్న ఎనిమిది మంది పిల్లలు 6వ తరగతి, 9వతరగతి, ఇంటర్మీడియట్‌లో అడ్మిషన్ తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆదర్శపాఠశాల ఉపాధ్యాయులు గణేష్ కందగట్ల, మల్లం శ్రీధర్, కట్టా రాజు పాల్గొన్నారు.




## బడిబాటలో భాగంగా డీఈవో పాఠశాలల సందర్శన

*జనగామ రూరల్, జూన్ 11 ప్రభాతవార్త :*
బడిబాటలో భాగంగా జిల్లా విద్యాశాఖ అధికారి దర్శనం భోజన్న జనగామ మండలంలోని వివిధ పాఠశాలలను సందర్శించి బడిబాట కార్యక్రమంను ఎలా సాగుతుందో పరిశీలించారు. ఈసందర్భంగా ఓబుల్‌కేశ్వాపూర్ జడ్పీహెచ్ఎస్ పాఠశాలను డీఈఓ సందర్శించారు. ఈనెల 12(గురువారం) నుంచి 2025-26విద్యాసంవత్సరం ప్రారంభమవుతుందని, విద్యార్థులకు స్వాగతం పలుకాలని, ప్రభుత్వ పాఠశాలల్లో నమోదుకు బాగా పెంచాలని, రేపు విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు, ఏకరూప దుస్తులను ఇవ్వాలని ఆదేశించారు. అదేవిధంగా పాఠశాలలో ప్రతి తరగతిని పరిశీలించారు. పాఠ్యపుస్తకాలను విద్యార్థులకు పంపిణీ చేశారు. కిచెన్‌షెడ్, టాయిలెట్స్ శుభ్రంగా ఉండాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నర్సింహారెడ్డి, ఉపాధ్యాయులు శ్రీధర్, విష్ణుమూర్తి, శాంతి కుమారి తదితరులు పాల్గొన్నారు.

**- పెద్దపహాడ్ పాఠశాల సందర్శన..:**

జనగామ మండలంలోని పెద్దపహాడ్ ఉన్నత పాఠశాలను జిల్లా విద్యాశాఖ అధికారి సందర్శించి పాఠశాల పరిసరాల పరిశుభ్రతను వంటగది ఆవరణను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన విద్యాసంవత్సరం ప్రారంభమవుతుంది కావున విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులకు గ్రామంలోని పుర ప్రముఖులకు పాఠశాల అభివృద్ధికి తోడ్పడే దాతలకు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్పర్సన్‌కు సమాచారం అందజేసి తల్లిదండ్రుల సమావేశాన్ని నిర్వహించి వారి చేతుల మీదుగా విద్యార్థులకు పాఠ్యపుస్తకాల పంపిణీ నోటుబుక్కుల పంపిణీ, రెండు జతల ఉచిత దుస్తుల పంపిణీ చేయించవలసిందిగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీహరికి సూచనలు చేయడం జరిగిందన్నారు.



## ఫుట్ ఓవర్‌బ్రిడ్జి నిర్మాణ స్థలం పరిశీలించిన ఎమ్మెల్యే, ఎంపీ

*రఘునాథపల్లి, జూన్ 11 ప్రభాతవార్త:*
రఘునాథపల్లి మండలంలోని నిడిగొండ గ్రామ బస్టాండ్ సమీపంలో నిర్మించే ఫుట్‌ఓవర్ బ్రిడ్జి నిర్మాణ స్థలాన్ని బుధవారం వరంగల్ ఎంపీ కడియం కావ్యతో కలిసి స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడయం శ్రీహరి సందర్శించి పరిశీలించారు. నిడిగొండ గ్రామ సమీపంలో ప్రజలు రోడ్‌క్రాస్ చేసే క్రమంలో ఎక్కువ ప్రమాదలకు గురవుతున్నారని, త్వరితగతిన సర్వే కార్యక్రమం పూర్తిచేసి త్వరగా పుట్ ఓవర్ బ్రిడ్జి పనులు ప్రారంభించాలని నేషనల్ హైవే అధికారులకు సూచించారు. బ్రిడ్జి నిర్మాణంతో పాటు వ్యవసాయ పనుల నిమిత్తం వెళ్లే రైతులకు, వాహనదారులకు వెళ్లే విధంగా అండర్‌పాస్ నిర్మించాని గ్రామప్రజల కోరిక మేరకు అండర్ పాస్ నిర్మించేందుకు గ్రామానికి ఏవైపున వీల్ ఉంటుందో దానికి సంబంధించిన స్థలాన్ని గ్రామ ప్రజలకు ఇబ్బంది లేకుండా ఉండే విధంగా స్థల పరిశీలన చేయాలని ఆధికారులను కోరారు. అనంతరం మాట్లాడుతూ ప్రజలకు ఏ ఇబ్బందులు లేకుండా చూడటమే ఎమ్మెల్యేగా నా బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, మాజీ ఎంపీపీ మేకల వరలక్ష్మీనరేందర్, జిల్లా ఉపాధ్యాక్షుడు లింగాల జగదీష్ చందర్‌రెడ్డి, జిల్లా నాయకులు లింగాజీ, నామాల బుచ్చయ్య, గోరిగే రవి, యువజన నాయకులు నీలం యువరాజు, లోనే శ్రవణ్‌కుమార్, ఎండీ అబ్బాస్ తదితరులు పాల్గొన్నారు.



## వివేక్ వెంకటస్వామిని కలిసిన పరశురాములు

*జనగామ కల్చరల్, జూన్ 11 ప్రభాతవార్త :*
తెలంగాణ మంత్రిగా చెన్నూర్ శాసనసభ్యులు జి.వివేక్ వేంకట్‌స్వామి ని నియమించడం శుభపరిణమం అని కరెన్సీపై అంబేద్కర్ ఫోటో సాధన సమితి జాతీయ అధ్యక్షులు డాక్టర్ జేరిపోతుల పరశురాములు అన్నారు. బుధవారం హైదరాబాద్ తన క్యాంప్ కార్యక్రమంలో వివేక్ వెంకట్ స్వామిని కలసి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఫోటో కరెన్సీపై అంబేద్కర్ ఫోటో ముద్రించాలని వినతిపత్రం అందించినట్లు తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రిజర్వు బ్యాంకు అఫ్ ఇండియా స్ఫూర్తి ప్రధాత డా. బి.ఆర్. అంబేద్కర్ కరెన్సీనోట్లపై అ మహనీయుని ఫోటో ముద్రించాలని ఈనెల 23నుండి 26 జనవరి, 2026వరకు దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీకి లక్షమందితో పోస్ట్ కార్డ్ ఉద్యమం జరుగుతుందని, ఈయొక్క కార్యక్రమానికి ఆహ్వానించడం జరిగిందన్నారు. ఈ న్యాయమైన డిమాండ్ లక్ష్యసాధనలో మేముకూడా ప్రయాణిస్తామని జి వివేక్ వేంకట్ స్వామి అన్నారని తెలిపారు. కార్యక్రమంలో కరెన్సీపై అంబేద్కర్ ఫోటో సాధన సమితి నాయకులు కచ్చిగళ్ల నాగరాజు, సింగాపురం అనిల్, తాండ్ర నోమేష్, ఇరుగు వసంత్, తాండ్ర వరుణ్ తదితరులు పాల్గొన్నార



## ఉచిత విద్యుత్ బకాయిలు తక్షణమే ప్రభుత్వమే చెల్లించాలి

*రఘునాథపల్లి, జూన్ 11 ప్రభాతవార్త :*
రఘునాథల్లి మండలకేంద్రంలో డా.బిఆర్ అంబేద్కర్ విగ్రహం సెంటర్‌లో తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం జిల్లా అధ్యక్షులు మైలారం వేంకటేశ్వర్లు మాట్లాడుతూ ఈనెల 17న హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద జరిగే ధర్నాని జయప్రదం చేయాలన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం రజకులకు 250 యూనిట్ల విద్యుత్తును కేటాయించారని, ఈ ప్రభుత్వం రజకులకు, నాయి బ్రాహ్మణులకు చెందినటువంటి విద్యుత్ బకాయిలు సకాలంలో చెల్లించకపోవడంతో వేలకు వేలుగా బిల్లులు పెరిగిపోయాయని, తక్షణమే ప్రభుత్వం చెల్లించాలని డిమాండ్ చేశారు. రజకులకు ఇందిరమ్మ ఇండ్లలో ముఖ్య ప్రాధాన్యత ఇవ్వాలని, 50సంవత్సరాల నిండిన రజకులకు, నాయి బ్రాహ్మణులకు పెన్షన్ ఇవ్వాలని, రాజీవ్ యువ వికాసంలో రజకులకు ముఖ్య ప్రాధాన్యత ఇవ్వాలని, రజకులకు ప్రత్యేక రక్షణచట్టం ఏర్పాటు చేయాలని రజకులకు ప్రమాద బీమా కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో రజక వృత్తిదారుల సంఘం మండల నాయకులు మరికుక్కల సారయ్య, యాదగిరి, దశరథ, సోమనాథ్, ఉమేష్, పోదాల నాగరాజు, నరసయ్య నాయిబ్రాహ్మణ సంఘం నాయకులు కల్పగురి ప్రభాకర్, నరేష్, ప్రవీణ్, రాములు, శివయ్య, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



## అమ్మ మాట అంగన్వాడీ బడిబాట

*బచ్చన్నపేట, జూన్ 11 ప్రభాతవార్త :*
అమ్మ మాట అంగన్వాడి బడిబాటలో భాగంగా గోపాల్ నగర్, పడమటి కేశవాపూర్ అంగన్వాడి సెంటర్లో బుధవారం బడిబాట కార్యక్రమం చేశారు. ఈసందర్భంగా ఎగ్ బిర్యానీ చేసి గర్భిణీలకు బాలింతలకు ప్రీస్కూల్ పిల్లలకు పెట్టడం జరిగిందన్నారు. పాఠశాల ఉపాద్యాయుడు కృష్ణమూర్తి, డాక్టర్ ఎంఎల్‌హెచ్ పి.మాధురి, ఏఎన్ఎం జ్యోతి, అంగన్వాడి టీచర్లు లక్ష్మీ, భాగ్య, ఎల్.విజయలక్ష్మీ, ప్రేమలత, ఆయాలు బుచ్చమ్మ, పావని, ఆశాలు భాగ్యలక్ష్మీ, మరియమ్మ, గర్భిణీలు బాలింతలు తదితరులు పాల్గొన్నారు.



# అంగన్వాడీ కేంద్రాల సేవలు సద్వినియోగం చేసుకోవాలి

నర్సంపేట, జూన్ 11, (ప్రభాతవార్త)
బాలింతలకు, గర్భిణీలకు, కిషోరబాలికలకు, చిన్నారులకు సేవలను, పౌష్టికరమైన ఆహారాన్ని అందించే అంగన్వాడీ కేంద్రం సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఐసీడీఎస్ ప్రాజెక్టు సీడీపీవో మధురిమ, ఎంఇవో సారయ్య అన్నారు. బుధవారం అమ్మమాట– అంగన్వాడి బాట కార్యక్రమంలో భాగంగా బుధవారం నర్సంపేట పట్టణంలోని రామాలయం పాఠశాల ఆవరణంలో నర్సంపేట 4వ అంగన్వాడి కేంద్రంలో ఘనంగా సంబరాలు నిర్వహించారు. ముందుగా అంగన్వాడి కేంద్రాన్ని అలంకరించి ముగ్గులు వేసి పండుగ వాతావరణంలో అంగన్వాడీ టీచర్లు, ఆయా తల్లులకు, పిల్లలకు స్వాగతం పలికారు. అనంతరం సెక్టార్ సూపర్వైజర్ రమ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రతి అంగన్వాడీ కేంద్రంలో పూర్వ ప్రాథమిక విద్య




ద్వారా పిల్లలు, శారీరక, మానసిక, మేధో వికాసాన్ని పెంపొందించుకుంటారని ఎలాంటి ఖర్చు లేకుండా అంగన్వాడీ కేంద్రంలో నమోదు చేసి వెంటనే ఆటపాటల ద్వారా, ఆంగ్ల మాధ్యమంలో విద్యను అందిస్తున్నారని తెలిపారు. విద్యతో పాటు ఒక పూట భోజనం, గుడ్డు, స్నాక్స్ ఇస్తున్నామని తెలిపారు. రామాలయం పాఠశాలలో అంగన్వాడీ కేంద్రం, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు సమన్వయంతో పనిచేస్తున్నారని అంగన్వాడి కేంద్రంలో ఐదు సంవత్సరములు పూర్తయిన వారికి ప్రాథమిక పాఠశాలలో నమోదు చేస్తున్నారని ఇదే స్ఫూర్తి కొనసాగించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నర్సింగ్ ఆఫీసర్ శోభారాణి, మాజీ మున్సిపల్ కోఆప్షన్ సభ్యురాలు నాయిని సునీత, మాజీ వార్డు సభ్యురాలు తక్కలపల్లి ఉమ, స్థానిక అంగన్వాడీ టీచర్లు నల్లా భారతి, ఎండి.గౌసియా, ఆయా సునిత, విజయ, ఎస్ఎల్ఎఫ్ అధ్యక్షురాలు భాగ్య, ఏఎల్ఎమ్ఎస్సీ కమిటి సభ్యులు చంద్రేషి అనిత, చార్ల మౌనిక, బూస ప్రవళిక, గొర్రె శివాని, ఆర్పిలు మాధవి, రజిత, ఉమ, సౌమ్య, జ్యోతి, శోభ, సుమలత, లావణ్య, వజ్రమ్మ, రాజ, పద్మ, శాంత, తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.




## నేడు వాహనాలకు బహిరంగ వేలం

నర్సంపేట, జూన్ 11, (ప్రభాతవార్త)
వివిధ కేసుల్లో పట్టుబడిన వాహనాలకు ప్రొహిబిషన్, ఎక్సైజ్ అధికారి అరుణ్కుమార్ ఆదేశాల మేరకు వేలం పాట నిర్వహించనున్నట్లు ఎక్సైజ్ సీఐ నరేష్రెడ్డి తెలిపారు. ఏఈఎస్ మురళీధర్ సమక్షంలో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్లో నర్సంపేటలో వివిధ కేసుల్లో పట్టుబడిన వాహనముల బహిరంగ వేలం నిర్వహించబడుతుంది కావున ఈ వేలం పాటలో పాల్గొనదలచిన వారు ఆధార్కార్డు జిరాక్స్ కాపీలతో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ నర్సంపేటలో ఉదయం 9గంటలకు హాజరుకావాలని తెలిపారు.

## బాలుడి మృతికి కారకులైన వ్యక్తులను కఠినంగా శిక్షించాలి

నల్లబెల్లి, జూన్ 11, (ప్రభాతవార్త)



కులం పేరుతో దూషించి 14 సంవత్సరాల బాలున్ని కర్రతో కొట్టి అవమానపరిచి ఆ బాలుడి ఆత్మహత్యకు కారకులైన నింధితులను చట్టపరంగా కఠినంగా శిక్షించాలని అనగారిన ఐక్యవేదిక వ్యవస్థాపక జాతీయ అధ్యక్షుడు పరికి కోర్నేల్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇటీవల మండలంలోని కొండాపూర్ గ్రామానికి చెందిన ఎస్టీ యానాది సామాజిక వర్గానికి చెందిన జెల్ల శ్రీకాంత్ అనే 14 సంవత్సరాల బాలుడిపై అకారణంగా కర్రతో దాడి చేయడంతో ఆ దెబ్బలకు తాళలేక మనస్థాపం చెంది పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు, పసిప్రాయంలోనే తండ్రిని పోగొట్టుకున్న బాలుడిని అకారణంగా కొట్టి ఆ బాలుడి చావుకు కారణమైన నింధితులను చట్టపరంగా కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. నింధితులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసు నమోదు చేయడంతో పాటు ఆ బాలుడి కుటుంబానికి 50లక్షల రూపాయల ఎక్స్గ్రేషియా ప్రభుత్వం అందించి డబుల్బెడ్రూమ్ ఇల్లు నిర్మించి ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. లేని పక్షంలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ దళిత విద్యావంతుల వేదిక జిల్లా కార్యదర్శి బట్టు సాంబయ్య, బొట్ల పవన్, మామిళ్ల ఐలయ్య, పులి రమేష్గౌడ్, గడ్డల అనిల్యాదవ్, రవి తదితరులు పాల్గొన్నారు.

## వివో ప్రతినిధులకు ప్రాజెక్టు అంశాలపై శిక్షణ

చెన్నారావుపేట, జూన్ 11, (ప్రభాతవార్త)
గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో ఆశాజ్యోతి మండల సమైక్య కార్యాలయంలో ఈ ఆర్థిక సంవత్సరం కొత్తగా ఎన్నికైనా గ్రామ సంఘం ప్రతినిధులు,ప్రాజెక్టు అంశాలపైన, నాయకత్వంపైన,ఆర్థిక లావాదేవీలపైన,వివో నిర్వాహన పైన రెండు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని మండల ప్రాజెక్టు మేనేజర్ ముక్కెర ఈశ్వర్ తెలియజేశారు. ఈ శిక్షణా కార్యక్రమానికి జిల్లా సమైక్య నుండి సిఆర్పిలుగా వచ్చిన రజిత,సౌందర్యల ద్వారా ప్రతినిధులకు శిక్షణ అందించారు. ఈ కార్యక్రమంలో మండల సమైక్యకు నూతనంగా ఎన్నికైన అధ్యక్షురాలు వెంకటలక్ష్మి, కార్యదర్శి మాధవి, కోశాధికారి కవితతో పాటుగా వివిధ గ్రామాల వివో అధ్యక్ష,కార్యదర్శులు,కోశాధికారులకు శిక్షణను అందించారు సీసీలు కట్టయ్య, మంజుల, మాణిక్యం, సుజాత, శ్రీలత, ఎమ్మెస్సీ రజిత, ఆపరేటర్ ఉమా మొదలగు వారు పాల్గొన్నారు.




## కేసిఆర్ పై అవినీతి కుట్రలు చేస్తున్న రేవంత్ సర్కార్

### -నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్రెడ్డి

నర్సంపేట, జూన్ 11, (ప్రభాతవార్త)



రైతన్నల నీటిగో తీర్చిన మహానేత కేసిఆర్పై అవినీతి కుట్రలు చేస్తున్న రేవంత్రెడ్డి ప్రభుత్వానికి కాలం చెల్లడం తథ్యమని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్రెడ్డి అన్నారు. బుధవారం ఒక ప్రకటన ద్వారా ఆయన మాట్లాడుతూ తెలంగాణ కరువును తీర్చిన జీవధార కాళేశ్వరం ప్రాజెక్టు అని, తెలంగాణ జాతిపిత ఉద్యమ నేత కేసిఆర్ని విచారణకు పిలవటం అంటే ఇది తెలంగాణకు చీకటి రోజని, కాళేశ్వరంతో కరువు నేలను సస్యశ్యామలం చేసిన గొప్ప నేత కేసిఆర్పై విచారణ చేపట్టడం అంటే రేవంత్రెడ్డి కక్ష సాధింపు వైఖరి స్పష్టంగా కనబడుతుందన్నారు. కాళేశ్వరం గురించి అవగాహన లేని దద్దమ్మలు కాంగ్రెస్ నేతలన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా లక్షలాది ఎకరాలకు సాగునీరు, త్రాగునీరు అందుతుందన్నారు. తెలంగాణను పచ్చని మాగాణంగా మార్చిన భగీరథుడు కేసిఆర్ అన్నారు. దేశానికి అన్నం పెట్టె అన్నపూర్ణగా తెలంగాణను నిలిపింది కేసిఆర్ అన్నారు. కేవలం బిఆర్ఎస్ పార్టీపై బురదజల్లే ప్రయత్నమే తప్పా మరేమి లేదన్నారు. రేవంత్ రెడ్డి సర్కారుకు కాలం చెల్లిందని ఆరు గ్యారంటీలు అమలు చేయకుండా కక్షసాధింపు రాజకీయాలకు పాల్పడుతున్నారన్నారు. ప్రజాక్షేత్రంలో రేవంత్కు ప్రజలే బుద్ధి చెబుతారన్నారు.

## మానవ హక్కుల సంఘం రాష్ట్ర కార్యదర్శిగా నాగరాజు

చెన్నారావుపేట, జూన్ 11, (ప్రభాతవార్త)
అంతర్జాతీయ మానవ హక్కుల సంఘం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా మండలంలోని లింగాపురం గ్రామానికి చెందిన గోవిందు నాగరాజు నియమితులయ్యారు. ఈ మేరకు ఆ సంఘం సంస్థ చైర్మన్ సయ్యద్ ఖాజీం అలీహాష్మి నియమక పత్రాలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకంతో రాష్ట్ర స్థాయిలో బాధ్యతలు అప్పగించడం పట్ల



సంతోషం వ్యక్తం చేస్తూ రాష్ట్ర బాధ్యులకు, జాతీయ బాధ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే మానవ హక్కుల సంఘాన్ని మరింత పటిష్టం చేసి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. కాగా రాష్ట్ర బాధ్యులుగా నియామకం పట్ల నాగరాజును తోటి మిత్రులు, స్నేహితులు, అభినందించారు.

## పోల్టాక్స్ తగ్గించాలని ఎమ్మెల్యేకు వినతి

నర్సంపేట, జూన్ 11, (ప్రభాతవార్త)



కేబుల్ ఆపరేటర్స్ సమస్యలు(పోల్టాక్స్) తగ్గించాలని కోరుతూ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డికి కేబుల్ ఆపరేటర్స్ వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ త్వరలోనే ప్రభుత్వం దృష్టికి ఈ సమస్యలను తీసుకెళ్లి తప్పకుండా కేబుల్ ఆపరేటర్స్కు న్యాయం జరిగేలా చూస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట డివిజన్ కేబుల్ ఆపరేటర్స్ పాల్గొన్నారు.

## గుడిసె వాసులకు కనీస సౌకర్యాలు కల్పించాలి

నర్సంపేట, జూన్ 11, (ప్రభాతవార్త)



గుడిసె వాసులకు కనీస సౌకర్యాలు కల్పించాలని కోరుతూ సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు పంజాల రమేష్ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డికి వినతిపత్రాన్ని బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దృష్టికి నర్సంపేట సిపిఐకాలని మాదన్నపేట రోడ్డు కాలనీలో ఉన్న సమస్యలు పరిష్కరించాలని కోరగా ఎమ్మెల్యే స్పందిస్తూ తప్పకుండా సిపిఐ కాలనీ అభివృద్ధి కోసం పనిచేస్తానన్నారు. ఎలాంటి సమస్యలు ఉన్నా తమకు తెలియజేయాలని వాటి పరిష్కారం కోసం ప్రభుత్వం తప్పకుండా కృషి చేస్తుందని ఆయన హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ కాలనీ కార్యదర్శి గద్దం నాగరాజు, సహాయ కార్యదర్శి పిట్టల సతీష్, మహిళా సంఘం నాయకులు చిట్టే మమత, అరుణ, సరిత, భవాని, శ్రీలత, యాకలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ప్రొఫెసర్ కంచ ఐలయ్యకు రాహుల్గాంధీ పరామర్శ

చెన్నారావుపేట, జూన్ 11, (ప్రభాతవార్త)
ప్రముఖ ప్రొఫెసర్ కంచ ఐలయ్యకు కాంగ్రెస్ లోక్ సభ ప్రతిపక్ష నాయకుడు, కాంగ్రెస్ యువనేత రాహుల్గాంధీ పరామర్శ తెలిపారు. మండలంలోని పాపయ్యపేట గ్రామంలో ప్రొఫెసర్ కంచ ఐలయ్య సోదరుడు కంచ కట్టయ్య ఇటీవలే మృతిచెందారు. ఈ మేరకు ప్రచారసాధనాల ద్వారా విషయం తెలుసుకున్న రాహుల్గాంధీ విచారం వ్యక్తం చేశారు. అలాగే కంచ ఐలయ్యతో పాటు బాధిత కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఇందుకు సంబంధించిన సంతాప సందేశం ద్వారా పంపించారు.

# పేదలకు అండగా ఇందిరమ్మ ప్రభుత్వ పాలన

**భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

**మండలంలో వివిధ గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్లకు శంకుస్థాపన**



టేకుమట్ల జూన్ 11 ప్రభాతవార్త

పేదలకు అండగా సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో ఇందిరమ్మ ప్రభుత్వ పాలన కొనసాగుతుందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ఈరోజు బుధవారం ఉదయం నుండి సాయంత్రం వరకు భూపాలపల్లి నియోజకవర్గం టేకుమట్ల మండలంలోని వివిధ గ్రామాల్లో ఎమ్మెల్యే విస్తృతంగా పర్యటించారు. టేకుమట్ల మండల కేంద్రంతో పాటు సుబ్బక్కపల్లి, అంకుషాపూర్, రామకృష్ణాపూర్(టీ), ఆశిరెడ్డిపల్లి, పంగిడిపల్లి, పెద్దంపల్లి, వెలిశాల, రాఘువాపూర్, రామకృష్ణాపూర్(వీ), వెంకట్రావ్పల్లి(బీ), ఎంపేడు, వెల్లంపల్లి, కుందనపల్లి, గుమ్మడవెల్లి, ఆరెపల్లి, దుబ్యాల, రాఘవరెడ్డిపేట గ్రామాలల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులకు ఎమ్మెల్యే టెంకాయ కొట్టి శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయా గ్రామాలల్లో ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులకు మంజూరీ పత్రాలను జిల్లా హౌసింగ్ పీడీ లోకీలాల్, ఎంపీడీఓ, ఎమ్మార్వో లతో కలిసి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ముఖ్య అతిథిగా హాజరై మంజూరీ పత్రాలను అందజేశారు. మండల పర్యటనలో ఉన్న ఎమ్మెల్యే ముందుగా ఇందిరమ్మ ఇళ్ల పైలట్ గ్రామమైన టేకుమట్ల లో ఇందిరమ్మ ఇంటి నిర్మాణం పూర్తి చేసుకున్న మాచర్ల సంధ్య రాజేష్ లకు చెందిన నూతన గృహప్రవేశ మహోత్సవంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. అనంతరం వెంకట్రావ్ పల్లి(బీ) గ్రామంలో జరిగిన భూ భారతి అవగాహన సదస్సులో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. అనంతరం పలు గ్రామాల్లో సీసీ, గ్రావెల్ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేశారు. అనంతరం గరిమిళ్లపల్లి, వెలిశాల గ్రామాల్లో పల్లె దవాఖానాలను ప్రారంభించారు. సుబ్బక్కపల్లి, పంగిడిపల్లిలో అంగన్వాడీ భవనాలకు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలల్లో ఎమ్మెల్యే మాట్లాడుతూ... పేదవాడి సొంతింటి కలను నిజం చేయడమే సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వ లక్ష్యమని, ప్రజలకు ఉపయోగపడే పని చేస్తే వారి నుంచి వచ్చే స్పందన బాగుంటుందన్నారు. గుడిసెలో ఉంటున్న నిరుపేదలకు మొదటి విడతలో ప్రభుత్వం ఇండ్లు మంజూరు చేస్తుందని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం పారదర్శకంగా అమలు చేయాలని, లంచాలకు ఆస్కారం లేకుండా ఇండ్లు మంజూరు చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. పార్టీలకు అతీతంగా పేద, నిరుపేదలకు మొదటి విడతలో నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తున్నామని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కోటగిరి సతీష్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మహిళా జిల్లా అధ్యక్షురాలు, చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ గుమ్మడి శ్రీదేవి సత్యం, మాజీ జెడ్పిటిసి పులి తిరుపతిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కత్తి సంపత్ గౌడ్, దొంతుల శ్రీనివాస్, తోట గట్టయ్య, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి దాసారపు సదానందం, చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు లింగంపల్లి కిరణ్ రావు, కనుమరుగుల సంపత్, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు మోతే రాజమోళి, మాదం కొమరయ్య, కాంగ్రెస్ పార్టీ మండల కోశాధికారి శాస్త్రాల కిరణ్, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కోయల చిరంజీవి, వంగ నరేష్, ఎలబోయిన రాజేందర్, దాసరి కుమారస్వామి, ఆయా శాఖల ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.




## జనంసాక్షి ఎడిటర్ రహమాన్ పై పెట్టిన కేసు ఎత్తివేయాలి

**భూపాలపల్లిలో జర్నలిస్టుల నిరసన**

జయశంకర్, జూన్ 11, ప్రభాతవార్త



జనంసాక్షి ఎడిటర్ రహమాన్ పై అక్రమంగా పెట్టిన కేసును వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో బుధవారం స్థానిక కాకతీయ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో నల్లబ్యాడ్జీలతో నిరసన కార్యక్రమం చేపట్టారు. ముందుగా కాకతీయ ప్రెస్ క్లబ్ నుండి ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ప్రధాన రహదారిపై ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు సామంతుల శ్యామ్, తడుక సుధాకర్ లు మాట్లాడుతూ జోగులాంబ గద్వాల జిల్లా రాజోలు మండలం పెద్ద ధన్వాడ గ్రామంలో ఏర్పాటు చేస్తున్న ఇథనాల్ ఫ్యాక్టరీకి వ్యతిరేకంగా గ్రామ రైతులు నిరసన వ్యక్తం చేశారు. దీంతో ఇరు వర్గాల మధ్య జరిగిన ఘటనతో ఏటువంటి సంబంధంలేని జనంసాక్షి ఎడిటర్ రహమాన్ పై అక్రమంగా కేసులు పెట్టారన్నారు. ఇథనాల్ ఫ్యాక్టరీకి వ్యతిరేకంగా రైతులు చేసిన పోరాటాన్ని జనంసాక్షి పత్రికలో కథనాలు ప్రచురిస్తే ఫ్యాక్టరీ యాజమాన్యం తప్పుడు ఫిర్యాదు ఇచ్చి, అక్రమంగా ఎడిటర్ పై కేసులు పెట్టారన్నారు. ప్రశ్నించే గొంతును నొక్కటం ఏమిటని మీడియా సభ్యులు మండిపడ్డారు. తక్షణమే జనంసాక్షి ఎడిటర్ రహమాన్ పై పెట్టిన కేసును ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్య క్రమంలో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు పోతరాజు రవిభాస్కర్, చెరుకు సుధాకర్, సర్వేశ్వర్, తిక్క ప్రవీణ్, క్యాతం మహేందర్, విజయ్, మారపెల్లి చంద్రమోళి, వెంకన్న, అంబాల సంపత్, రాజు, వెంకన్న, మోహన్, సమ్మయ్య, రమేష్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## మారు పేర్ల పరిష్కారం దిశగా ముందడుగు

భూపాలపల్లి, జూన్ 11, ప్రభాతవార్త

మారుపేర్ల పరిష్కారం దిశగా ముందడుగు పడిందని ఐ ఎన్ టి యు సి భూపాలపల్లి బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ బి మధుకర్ రెడ్డి అన్నారు. భూపాలపల్లి ఐఎన్టీయూసీ ఆఫీసులో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ బేతెల్లి మధుకర్ రెడ్డి మాట్లాడుతూ ఐ ఎన్ టి యు సి సెక్రెటరీ జనరల్ ,మినిమం వేజ్ బోర్డ్ సలహా కమిటీ చైర్మన్ బి జనక్ ప్రసాద్ , డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క గారిని కలిసి మారుపేర్ల సమస్య పరిష్కారం చేయాలని కోరుతూ, ఈ సమస్య పరిష్కారమైతే సింగరేణి సంస్థలో కొన్ని వేల మందికి ఉద్యోగాలు రావడం జరుగుతుందని మెమోరాండం ఇవ్వడం జరిగినది. దీనికిగాను స్పందిస్తూ, వీలైనంత త్వరలో పరిష్కరిస్తామని తెలియజేయడం జరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక సింగరేణి సంస్థలో 35నుండి 40 సంవత్సరాల వయోపరిమితి పెంపు, దీనివల్ల దాదాపు 2000 నుండి 5000 మంది ఉద్యోగ అవకాశాలు రావడం జరిగిందన్నారు. సింగరేణి కార్మికులకు కోటి 20 లక్షల ప్రమాద బీమా వర్తింపజేశారు. కాంట్రాక్ట్ కార్మికులకు 5000 రూపాయల బోనస్ అలాగే, 40 లక్షల ప్రమాద బీమా వర్తింప చేయడం జరిగినది.అలాగే రానున్న రోజుల్లో అలవెన్స్ లపై ఆదాయ పన్ను ఎత్తివేత, సొంతింటి కల, సింగరేణిలో ఐటీ కంపెనీలు, సింగరేణికి మరిన్ని అనుబంధ పరిశ్రమల కృషికై పని చేస్తామని జన ప్రసాద్ మాట్లాడడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో కేంద్ర కమిటీ ఉపాధ్యక్షులు రఘుపతి రెడ్డి, ఏరియా స్ట్రక్చర్ కమిటీ సభ్యులు బొడ్డు అశోక్, షేక్ హుస్సేన్, అలీమ్, బ్రాంచ్ సెక్రటరీలు కుడుదుల శంకర్, రవి కిరణ్, బీసీ ఓబిసి బ్రాంచ్ సెక్రటరీ నవీన్, అప్పం రాములు, బండ బాపు తదితరులు పాల్గొన్నారు.



## రోస్టర్ రికార్డులను పరిశీలించిన చీఫ్ లైజన్ ఆఫీసర్

భూపాలపల్లి, జూన్ 11, ప్రభాతవార్త




భూపాలపల్లి ఏరియాలలో పని చేస్తున్న ఎస్సీ ఉద్యోగులకు సంబంధించిన రోస్టర్ రికార్డులను చీఫ్ లైజన్ ఆఫీసర్, ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం. రామచందర్ పరిశీలించారు. ఏరియా జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్ రెడ్డి ఘనస్వాగతం పలికి సాలువకప్పి, మొక్కను అందచేశారు. సింగరేణిలోని అన్ని ఏరియాల వ్యాప్తంగా చేస్తున్న రోస్టర్ రికార్డుల పరిశీలనలో భాగంగా బుధవారం జి.యం. కార్యాలయం నందు భూపాలపల్లి ఏరియాలో పనిచేస్తున్న ఎన్.సి.డబ్ల్యు.ఏ. ఉద్యోగుల ఏరియా స్థాయి అంతర్గత నియామకాలు, పదోన్నతులలో ఎస్సీ రిజర్వేషన్ నియమాల అమలుకు సంబంధించిన రోస్టర్ రికార్డులను చీఫ్ లైజన్ ఆఫీసర్ దుర్గం. రామచందర్ , కమిటీ సభ్యులు రాజేశ్వర్ , ఎంవి రావు , నాగేశ్వర్ రావు, తిరుపతి పరిశీలించారు. అనంతరం ఏరియాలోని వివిధ గనులు, విభాగాలలో ఉన్నటువంటి ఖాళీలకు అనుగుణంగా చేపట్టిన నియామకాలు, పదోన్నతుల వివరాలను పర్సనల్ మేనేజర్ కావూరి మారుతి అందజేశారు. ప్రభుత్వ ఉత్తర్వులకనుగుణంగా ఏరియాలో అమలు చేస్తున్న రూల్ ఆఫ్ రిజర్వేషన్ పద్దతిని అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా సివిల్ విభాగం ద్వారా నిర్వహిస్తున్న వివిధ కాంట్రాక్టులలో ఎస్సీ రిజర్వేషన్ అమలును పరిశీలించారు. ఎస్సీ రిజర్వేషన్ నిష్పత్తి ప్రకారం వివిధ గనులు, విభాగాలలో ఉన్న ఖాళీలు నింపడానికి సరిపడా ఉద్యోగులు లేనందున, షెడ్యూల్డ్ కులాలకు చెందిన అభ్యర్థులకు ఏరియాలో ఉన్న బ్యాక్ లాగ్ ఖాళీల వివరాలు, అర్హత ప్రమాణాలపై అవగాహన కల్పించాలని ఎస్సీ ఉద్యోగుల సంఘం ప్రతినిధులను కోరారు.ఈ కార్యక్రమంలో ఏటీఎం జోతి, సివిల్ ఎస్ ఈ బాలరాజు , డివైపిఎం గుండు.రాజు, అసిస్టెంట్ సూపరిండెంట్ రవి, ఏరియా ఎస్సీ లైజన్ ఆఫీసర్ చంద్రశేఖర్ , ఏరియా ఉద్యోగుల సంఘం బత్తుల నాయకులు వెంకటేశ్వర్లు, గడిపే చక్రపాణి, మండల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## వంటలపై ఒక రోజు శిక్షణ కార్యక్రమం

భూపాలపల్లి, జూన్ 11, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కస్తూర్బాగాంధీ బాలిక విద్యాలయాలు, ఆదర్శ పాఠశాలలు, అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలలో పనిచేస్తున్న ముఖ్య వంట వాళ్లు మరియు సహాయక వంట వాళ్లకు నూతన మెనూ ప్రకారంగా వంటలపై ఒకరోజు శిక్షణ కార్యక్రమమును బాలిక శిశు అభివృద్ధి అధికారిణి వి శైలజ అధ్యక్షతన జరిగినది. ఈ కార్యక్రమంలో పొంగలి, జీరా రైస్, క్యారెట్ కర్రీ, శ్యామగడ్డ, మీల్ మేకర్, బోండా, వడ, పకోడీ, ఎగ్ బజ్జీ ,దోసకాయ పప్పు, ఫ్రై ఎగ్ రైస్ టమాట వంటి వంటలను రుచికరంగా వండించి వారికి రుచి చూపించడం జరిగింది. ఈ సందర్భంగా శిక్షకులను ఉద్దేశించి బాలిక శిశు అభివృద్ధి అధికారిని వి శైలజ మాట్లాడుతూ బాలికల విద్య పట్ల ప్రభుత్వము ఎంతో శ్రద్ధ తీసుకుంటున్నదని బాలికల ఆరోగ్య రక్షణ మీ పైనే ఉన్నది. కాబట్టి వారికి రుచికరమైన పోషకాలతో కూడినటువంటి మధ్యాహ్నాము, సాయంత్రం ఉదయము భోజనాన్ని తయారు చేయవలసిందిగా తెలియజేశారు. ఈ కార్యక్రమానికి స్వప్న స్పెషల్ ఆఫీసర్ టేకుమట్ల, ముఖ్య వంట వాళ్లు మమత, రాదా ఆర్ పిలువ వ్యవహరించారు. వీరు హైదరాబాదులో శిక్షణ పొంది మన జిల్లాలో శిక్షణ ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో క్వాలిటీ కోఆర్డినేటర్ కాగిత లక్ష్మణ్, అకౌంటెంట్లు, పిఇటిలు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పాఠశాలలో కార్పొరేట్ స్థాయి విద్య




మహబూబాబాద్ టౌన్,జూన్11,(ప్రభాతవార్త): ప్రైవేట్‌కు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో కార్పొరేట్‌స్థాయి విద్య అందుతుందని తహశీల్దారు కాటం చంద్ర రాజేశ్వరరావు అన్నారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా బుధవారం మండలంలోని మాధవాపురం ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు సంకా బద్రినారాయణతో కలిసి గ్రామంలో పర్యటించి ప్రభుత్వ పాఠశాలలో పిల్లలను చేర్పించాలని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల తల్లిదండ్రులు వారి పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి ఉచిత విద్య, ఉచిత పుస్తకాలు, మధ్యాహ్న భోజనం తదితర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు. పదొవ తరగతి ఫలితాల్లో మహబూబాబాద్ జిల్లా రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచిందని మాధవాపురం పాఠశాల విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణత సాధించారని చాలా మంది విద్యార్థులకు 500లకు పైగా మార్కులు వచ్చాయని, తల్లిదండ్రులు బాగా ఆలోచించి తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు స్నేహలత, నాగయ్య, రమాదేవి, పరమాత్మ చారి, బాబురెడ్డి, సుజాత, సౌభాగ్య, హైమావతి, మమత తదితరులు పాల్గొన్నారు.

## మహబూబాబాద్ వార్త

## నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు

**-రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సర్వయ్య**



మహబూబాబాద్ అగ్రికల్చర్,జూన్11,(ప్రభాతవార్త): రైతులకు నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని మహబూబాబాద్ రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సర్వయ్య హెచ్చరించారు. బుధవారం మండలంలోని ఈదులపూసపల్లి గ్రామంలోని సాయిలక్ష్మి పెస్టిసైడ్స్ అండ్ సీడ్స్ షాపును ఆకస్మికంగా తనిఖీ చేసి లైసెన్స్‌ను, రికార్డులను, స్టాక్ రిజిస్టర్‌లను పరిశీలించారు. ఈ సందర్భంగా సిఐ సర్వయ్య మాట్లాడుతూ రైతులకు విత్తనాలు విక్రయించే సమయంలో రసీదులు తప్పనిసరిగా ఇవ్వాలన్నారు. అధిక ధరలకు విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. ధరల పట్టికను షాపులో అందరికి కనిపించేలా ప్రదర్శించాలన్నారు. స్టాక్ వివరాలను ఎప్పటికప్పుడు రిజిస్టర్‌లో నమోదు చేయాలన్నారు. ఈ తనిఖీల్లో సిఐ వెంట రూరల్ ఎస్సై దీపిక, మండల వ్యవసాయ అధికారి తిరుపతిరెడ్డి, సిబ్బంది ఉన్నారు.

## సుపరిపాలన,సామాజిక ఉన్నతి లక్ష్యంగా మోడీ పాలన

**-బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యాప సీతయ్య**

బయ్యారం,జూన్11,(ప్రభాతవార్త):



సుపరిపాలన, సామాజిక ఉన్నతి లక్ష్యంగా 11ఏళ్లుగా మోడీ ప్రభుత్వ పాలన సాగుతుందని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యాప సీతయ్య అన్నారు. బుధవారం బీజేపీ జిల్లా అధ్యక్షుడు యలమంచిలి వెంకటేశ్వరరావుతో కలిసి మొక్కలు నాటారు. అనంతరం బయ్యారం మండలపార్టీ అధ్యక్షుడు నాయిని శ్రీనివాస్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన మండల కమిటీ సమావేశంలో వారు మాట్లాడుతూ మండలంలో బీజేపీని బలోపేతం చేయాలన్నారు. ఎన్‌డీఏ 11ఏళ్ల ప్రస్థానంలో ఆర్థిక వృద్ధి నుండి సామాజిక అభ్యున్నతి వరకు ప్రజల కేంద్రంగానే పాలన సాగిందన్నారు. మూడవసారి అధికారంలోకి వచ్చిన మోడీ పాలనలో భారత్ అభివృద్ధి వైపు వేగంగా పురోగమిస్తుందని అన్నారు. మోడీ జాతీయ భద్రతకు ప్రథమస్థానం ఇస్తున్నారన్నారు. ఆర్టికల్ 370రద్దు, ట్రిపుల్ తలాక్, వక్ఫ్ సవరణ బిల్లు, మహిళా బిల్లు, పెద్దనోట్ల రద్దు ఎన్‌డీఏ ప్రభుత్వం తీసుకున్న సాహసోపేత నిర్ణయాలన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పడి 11ఏళ్లు పూర్తి అయిన సందర్భంగా ప్రధాన మోదీ నేతృత్వంలో ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి పనులు సబ్‌కా సాత్, సబ్‌కా వికాస్, సబ్‌కా విశ్వాస్, సబ్‌కా ప్రయాస్ అనే నినాదంతో ముందుకు సాగుతున్నారని అన్నారు. ప్రతి ఒక్కరు ఒక మొక్కను నాటడంతో పాటు సంరక్షించుకునే బాధ్యతలను సైతం తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తుమ్మల శ్రీనివాస్‌రావు, ఊకే రామ్మూర్తి, ఆడెపు జైకుమార్, దాసరి క్రాంతికుమార్, యర్రయ్య, రిజ్వాన, ఆంగోత్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఆశ్రమ పాఠశాలలో మౌళిక వసతులపై తనిఖీ

**-బయ్యారం తహశీల్దారు నాగరాజు**


బయ్యారం,జూన్11,(ప్రభాతవార్త): మండలంలోని ఇర్సులాపురం ప్రభుత్వ ఆశ్రమ పాఠశాల, మండలకేంద్రంలోని బాలుర ఎస్సీ వసతి గృహాన్ని తహశీల్దారు నాగరాజు బుధవారం ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. నేటి నుండి ప్రభుత్వ పాఠశాలలు ప్రారంభం కానున్న నేపథ్యంలో పాఠశాలలో విద్యార్థులకు సరైన వసతులు కల్పించాలని, విద్యార్థులకు ఇబ్బందులు కలుగకుండా చూడాలని పాఠశాల హెచ్.ఎంలకు, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్‌లకు సలహాలు, సూచనలు అందించారు. విద్యార్థులకు మౌళిక వసతుల విషయంలో ఎలాంటి అసౌకర్యం కలుగకుండా చూడాలని, ఏమైనా ఇబ్బందులు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని వారికి సూచించారు.



## చీకట్లో ఇసుక అక్రమ రవాణా

**-కంచె చేను మేసినట్లు అధికారుల తీరు**

చిన్నగూడూరు,జూన్11,(ప్రభాతవార్త):



చిన్నగూడూరు మండలకేంద్రంలో ఆకేరువాగు నుండి అక్రమ ఇసుక రవాణా అక్రమార్కులకు మూడు పువ్వులు ఆరుకాయలు అన్న చందంగా జోరుగా సాగుతుంది. ఇటీవల కాలంలో ఉన్నతాధికారుల సూచనలతో అక్రమ ఇసుక రవాణాకు అడ్డుకట్ట పడింది. అయితే గత మూడు రోజుల నుండి అక్రమార్కులు యదేచ్ఛగా అక్రమ ఇసుక తరలింపుకు తెరలేపారు. చీకటి పడిందంటే చాలు వందలకొద్ది ట్రాక్టర్లలో అక్రమ ఇసుక రవాణా జరుగుతుందని ఇంతా జరుగుతున్నా అధికారులు తమకేమి తెలియనట్లు వ్యవహరిస్తున్నారని ప్రజలు బహటంగానే చర్చించుకుంటున్నారు. అక్రమార్కులు పెట్రోల్‌బంక్ పరిసర ప్రాంతాలను అడ్డాలుగా మార్చుకొని జిల్లా కేంద్రానికి దర్జాగా అక్రమంగా ఇసుకను రవాణా చేస్తున్నారు. రాత్రి 10 దాటితో అక్రమ ఇసుక రవాణా ట్రాక్టర్ల వేగంతో రోడ్డుమీద నుండి సామాన్య ప్రయాణికులు వెళ్లాలంటే బిక్కుబిక్కు మంటూ వెళ్లాల్సి వస్తుందని అంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు అక్రమ ఇసుక రవాణా దందాను అరికట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## టిబి క్షయరహిత సమాజ నిర్మాణంలో ప్రతిఒక్కరు భాగస్వాములు కావాలి



గార్ల, జూన్11 (ప్రభాతవార్త): టిబి, క్షయ భారిన పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవడం కోసం ప్రభుత్వ వైద్యుల సలహా సూచనలకు సహకరిస్తు క్షయరహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని మండల వైద్యాధికారి డాక్టర్ రాజ్‌కుమార్ జాదవ్ కోరారు. టిబి ముక్త్‌భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మండల పరిధి ముల్కనూరు గ్రామపంచాయితీ కార్యాలయ ఆవరణంలో బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు 60సంవత్సరాలు పైబడిన వారు దగ్గు, దమ్ము, ఏయిడ్స్, క్షయ, డయాబెటిస్, ఆల్కహాల్ తీసుకుంటున్న వారిని గుర్తించి పరీక్షలు చేయించుకోవడానికి ప్రతి ఒక్కరు వైద్యులకు సహకరించాలని సూచించారు. టిబి క్షయవ్యాధి సోకకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, సరియైన ఆహారపు అలవాట్లను పాటించాలని, మద్యం, దూమపానం వంటి చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని ఆయన సూచించారు. టిబి భారిన వారు ఆందోళన చెందకుండా ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా రోగనిర్ధారణ చేయించుకొని, అందించే ఉచితమందులను వైద్యుల సలహా, సూచనలు పాటించాలని కోరారు. టిబి, క్షయవ్యాధి నిర్మూలనకు ప్రతి ఒక్కరు సహకరించాలని ఆయన కోరారు. ఈకార్యక్రమంలో ముల్కనూరు ప్రాథమిక వైద్యాధికారి టి. శివకుమార్, సూపర్‌వైజర్లు ఇస్మాయిల్ బేగ్, జయరాం, ఏఎన్ఎంలు, ఆశాకార్యకర్తలు, పంచాయితీ కార్యదర్శి రామకృష్ణ, తదితరులున్నారు.

## విప్లవాలకు నాంది పండిట్ రాంప్రసాద్ బిస్మిల్



మహబూబాబాద్ టౌన్,జూన్11,(ప్రభాతవార్త): స్వాతంత్ర్య కాంక్షకై ఎదురుచూస్తున్న దేశ ప్రజలలో విప్లవ జ్వాలను రగిల్చిన వీరుడు పండిట్ రాంప్రసాద్ బిస్మిల్ అని నేతాజి సేవా సమితి వ్యవస్థాపకుడు డాక్టర్ కందుల నాగరాజు అన్నారు. బుధవారం బిస్మిల్ 128వ జయంతిని పురస్కరించుకొని నేతాజి సేవా సమితి ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సాయుధ పోరాటం ద్వారానే స్వతంత్ర్యం రాగలదని నమ్మి అందు కోసం మాత్రివేది అనే విప్లవాత్మక సంస్థను ఏర్పాటు చేశారని అన్నారు. దేశంలో ప్రతి ఒక్కరు రాంప్రసాద్ బిస్మిల్ యొక్క బలిదానం గురించి తెలుసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సమితి ప్రధాన కార్యదర్శి కుదురుపాక వివేక్, ఆర్గనైజింగ్ సెక్రటరీ బొనగిరి లక్ష్మీనారాయణ, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలపై ప్రజలకు నమ్మకం కలిగించాలి

**-జిల్లా అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో**



మరిపెడ,జూన్11,(ప్రభాతవార్త): ప్రభుత్వ పాఠశాలలపై ప్రజలకు నమ్మకం కలిగించే విధంగా వ్యవహరించాలని మహబూబాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్‌టొప్పో అన్నారు. బుధవారం మరిపెడ మున్సిపాలిటి కేంద్రంలోని వివిధ విద్యాసంస్థలు, అంగన్వాడి కేంద్రాలు, వేసవి సెలవుల అనంతరం పున:ప్రారంభం నేపథ్యంలో ప్రత్యేక అధికారుల పర్యవేక్షణలో శానిటేషన్, పాఠశాలల ప్రారంభోత్సవ ఏర్పాట్లను క్షున్నంగా పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్యతోపాటు, పుస్తకాలు, నోట్‌బుక్స్, ఏకరూప దుస్తులు, సన్నబియ్యంతో భోజనం అందిస్తున్నామన్నారు. సీజనల్ వ్యాధులు దరిచేరకుండా పాఠశాల యాజమాన్యం తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎప్పటికప్పుడు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదన్నారు. వారి వెంట మున్సిపల్ కమిషనర్ కంచర్ల నరేష్‌రెడ్డి, ఎంపిడిఓ విజయ, ఏఓ బోడ వీరాసింగ్, ఏపిఎం రాములు తదితరులు పాల్గొన్నారు.

## ఓ ప్రమాదం జీవితాన్నే మార్చేసింది

### ఓ యువకుని దీనగాథ

ఇనుగుర్తి,జూన్ 11,(ప్రభాతవార్త



ఒక ఘటన జీవితాన్ని అగాధంలోకి నెట్టి వేస్తుంది. జీవితం ఇప్పుడే మొదలవుతోంది అనుకున్న వయసులోనే వెనకటి కష్టాలన్నీ దాటి ముందుకు అడుగుపెడతానని కలలు కన్న వయసులోనే ఒక్క ప్రమాదం కలల్ని ఛిద్రం చేసింది. ఇప్పుడ ప్రాణంతో పోరాటానికి అతని జీవితం సిద్ధమైంది. ఇప్పుడు ప్రతి శ్వాసే ఒక ఆశ, ప్రతి సహాయమే ఒక జీవితంగా మారింది. మనసున్న మారాజులు తోచినసాయం చేసి, నిండు జీవితాన్ని నిలబెట్టడానికి కలసిరండి. మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి మండలం చిన్న ముప్పారం గ్రామానికి చెందిన బానోత్ సంతోష్ నాయక్(25) అవివాహితుడు. నిరుపేద కుటుంబం. తల్లిదండ్రులు కూలినాలి చేసుకుని జీవితాన్ని గడుపుతున్నారు. కొద్ది రోజుల క్రితం సంతోష్ కొత్తగా కడుతున్న ఇంటి పై నుంచి ప్రమాదవశాత్తు జారి పడిపోయాడు. ఈ ప్రమాదంలో అతనికి తలకి తీవ్ర గాయాలు, మెదడులో రక్తస్రావం, వాపు, అలాగే వెన్నుపూసకు డ్యామేజ్ అయ్యింది. ప్రస్తుతం ఇతను హన్మకొండలోని అమృత హాస్పిటల్ ఐసీయూలో అత్యంత ప్రమాదకర స్థితిలో చికిత్స పొందుతున్నాడు. డాక్టర్లు అత్యవసర శస్త్రచికిత్స చేయాలని తెలిపారు. కానీ చికిత్స ఖర్చులు చాలా ఎక్కువగా ఉండటంతో కుటుంబం తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటోంది. వీరికి మనం చేసే చిన్న సహాయం అతని ప్రాణాన్ని కాపాడే ఆశగా మారుతోంది. దాతలు ఎవరైనా బానోత్ సంతోష్ నాయక్ 96189 29857 నంబర్ కు గూగుల్ పే లేదా ఫోన్ పే చేసి ఒకరి జీవితానికి వెలుగునిద్దాం.

## కేసీఆర్ పై కాంగ్రెస్ కక్ష సాధింపు

నర్సింహులపేట,జూన్11 (ప్రభాతవార్త:



కేసీఆర్ పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని నర్సింహులపేట బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మైదం దేవేందర్ ఒక ప్రకటనలో ఆరోపించారు. బుధవారం నర్సింహులపేట మండలం నుంచి బిఆర్ఎస్ నాయకులు కేసీఆర్ కు సంఘీభావంగా హైదరాబాద్ బి ఆర్ కే భవన్ కు పెద్ద సంఖ్యలో తరలి వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయంగా కేసీఆర్ ను ఎదుర్కోనే దమ్ములేకనే ఎలాంటి లోపాలు లేని కాళేశ్వరం ప్రాజెక్టుపై విషం కక్కుతూ ఆయనకు నోటీసులు జారీ చేయడం కాంగ్రెస్ కుట్రలో భాగమేనని అన్నారు. గద్దెనెక్కిన తొలి రోజు నుంచి కక్ష సాధింపుల పర్వానికి తెరలేపిన సీఎం రేవంత్ రెడ్డి ప్రజా కోర్టులో శిక్ష తప్పదని పేర్కొన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు నీటితో సాగునీటికి కొదవలేదని తెలంగాణ సస్య శ్యామలమైందని వరి పండించడంలో దేశంలోనే అగ్రగామిగా నిలిచిందని,ప్రజల తాగునీటి కష్టాలు లేకుండా మిషన్ భగీరథ పేరుతో ఇంటింటికి నల్లా ఇచ్చిన ఘనత కేసీఆర్ కే దక్కిందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నెలకుర్తి సత్తిరెడ్డి,నెలకుర్తి నరసింహారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ జాటోత్ దేవేందర్,మాజీ ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు గుగులోత్ రవి నాయక్,ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు,సోషల్ మీడియా ఇన్చార్జి మారపంగు వీరన్న,మాజీ సర్పంచులు బోడపట్ల నరసయ్య,హోలీ నాయక్,నూనావత్ కిషన్ నాయక్,మదారి కాలు నాయక్,అల్లిపురం రవీందర్ రెడ్డి,గుజ్జి వీరస్వామి,పటేల్ రామన్న గౌడ్,సలుగు వెంకటేశ్వర్లు,లింగ్యానాయక్ తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేయాలి

దుగ్గొండి, జూన్ 11, (ప్రభాతవార్త

గ్రామీణ ప్రాంతాలలో ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసే విధంగా ప్రతి ఒక్కరు పాటుపడాలని ఎంపిడీవో డా.లెక్కల అరుందతి, మండల విద్యాశాఖాధికారి వెంకటేశ్వర్లు అన్నారు. మండల ప్రశాంతి మహిళా సమాఖ్య భవనంలో బడిబాట సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్కారు పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచే విధంగా ప్రతి ఒక్కరు పాటుపడాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక వసతులు కల్పించే విధంగా చేస్తామన్నారు. డిజిటల్ తరగతి గదుల్లో విద్యార్థులకు ఉపాధ్యాయులు బోధిస్తారన్నారు. మధ్యాహ్నభోజనం రవాణా సౌకర్యం, ఉచిత విద్య, పాఠ్యపుస్తకాలు, దుస్తులు ప్రభుత్వం అందిస్తుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందేవిధంగా చేస్తామన్నారు. ప్రభుత్వ పాఠశాలను కాపాడుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎలుగొండ రామస్వామి, భద్రమ్మ, జ్యోతిలక్ష్మి, కృష్ణమూర్తి, కాళిదాస్, ఏపిఎం రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## దళిత కాలనీల అభివృద్ధికి ప్రత్యేక నిధులు

నర్సింహులపేట,జూన్11 (ప్రభాతవార్త:



దళిత కాలనీల సుందరీకరణ కొరకే రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక నిధులు మంజూరు చేసి అంతర్గత మట్టిరోడ్లను సీసీ రోడ్లుగా మారుస్తుందని నర్సింహులపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జినుకల రమేష్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో గద్దె ప్రభావతి ఇంటి వద్ద నుండి గుండాల బిక్షం ఇంటి వరకు రూ.5 లక్షల సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సి ఆర్ ఆర్(ఎస్ ఈ పీ)నిధుల నుండి మండలానికి సుమారు కోటి రూపాయల పనులు మంజూరయ్యాయని అందులో భాగంగానే నర్సింహులపేట గ్రామానికి రూ.50 లక్షల నిధులు కేటాయించారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం దళితుల అభివృద్ధి,దళిత కాలనీల సుందరీకరణకు ప్రత్యేక నిధులు కేటాయించి అభివృద్ధి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఏఈ సుగుణాకర్,పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కదుదుల రామకృష్ణ,గుండాల బిక్షం,గౌని యాదగిరి,కాస యాకయ్య,ఎర్ర రవి,దూరు యాకన్న,కొంపల్లి యాకన్న తదితరులు ఉన్నారు.

## చైతన్య మండల సమాఖ్య నూతన కమిటీ ఎన్నిక

ఖానాపురం, జూన్ 11, (ప్రభాతవార్త



చైతన్య మండల సమైఖ్య ఖానాపురం మండలంలో బుధవారం చైతన్య మండల సమాఖ్య కార్యాలయంలో తెలంగాణ పరస్పర సహకార చట్టం 1995 సవరణ బైలాను అనుసరించిన సమాఖ్యలోని వివోలు 30 ఉన్నందున బైలా ప్రకారం 9 నియోజకవర్గాలుగా ఏర్పాటు చేసుకున్నారు. అధ్యక్షురాలు పోలోజు కవిత అధ్యక్షతన చైతన్య మండల సమైఖ్య పాలకవర్గం ఎన్నుకున్నారు. అధ్యక్షురాలుగా తుడి ప్రభావతి, కార్యదర్శి ఎద్దు శిరీష, కోశాధికారిగా గంట లక్ష్మీలు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో పర్యవేక్షకుడు ఏపిఎం తోటకూరి కృష్ణమూర్తి, స్థానిక ఏపిఎం కందిక సుధాకర్, సీసీలు బొమ్మిడి కరుణ, ఎండి నూర్జిసబేగం, నల్ల నరసయ్య, అకౌంటెంట్ సంధ్యారాణి, కంప్యూటర్ ఆపరేటర్ ఏరుకొండ శ్రీను, వివో అధ్యక్షురాళ్లు పాల్గొన్నారు.

## చిన్నపిల్లలకు టీకాలు వేయించాలి

దుగ్గొండి, జూన్ 11, (ప్రభాతవార్త

చిన్నపిల్లలకు తప్పకుండా టీకాలు వేయించాలని ప్రాథమిక వైద్యాధికారి రాకేష్ అన్నారు. మండలంలోని వెంకటాపురం ఉపకేంద్రాన్ని బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా రికార్డులను పరిశీలించారు. 0 నుండి ఐదు సంవత్సరాల లోపు చిన్నపిల్లలకు టీకాలు వేయిస్తే దనుర్వాతం దరిచేరదన్నారు. ఈ వర్షాకాలంలో మన చుట్టు ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. కలుషితమైన నీరు త్రాగి అనారోగ్యాల భారిన పడవద్దన్నారు. కాచ్చి వడపోసిన నీరు త్రాగాలన్నారు. సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండి అనునిత్యం సేవలందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు రాజిత, సరిత ఆశాలు పాల్గొన్నారు.



# తొర్రూరు వార్త

## రిజర్వేషన్ ఫలాలను సంక్షేమ పథకాల్లో వర్తింపచేయాలి : మాల మహానాడు

నెల్లికుదురు,జూన్ 11, (ప్రభాతవార్త



ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ,ఎస్టీ,బిసి,మైనార్టీలకు ఇస్తామన్న రిజర్వేషన్ ప్రతిపాధికన ప్రస్తుతం ప్రభుత్వం అందచేస్తున్న రిజర్వేషన్ ఫలాలను ఇందిరమ్మ ఇండ్లు,రాజీవ్ యువశక్తి వంటి సంక్షేమ పథకాల్లో వర్తింపచేయాలని మాల మహానాడు జాతీయ కార్యదర్శి ఆశోధ బాస్కర్ డిమాండ్ చేశారు. బుధవారం స్ధానిక విశ్రాంతి భవనంలో మాలమహానాడు మండల అధ్యక్షులు కాలెం ప్రశాంత్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా అధ్యక్షులు చిట్టిమల్ల మహేష్‌తో కలిసి మాట్లాడుతూ....ఎస్సి,ఎస్టీ,బిసి,మైనార్టీలపై ఇప్పటికైన రాష్ట్రప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్లు,రాజీవ్ యువశక్తి సంక్షేమ పథకాల్లో అధిక సంఖ్యలో కేటాయించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూభారతి రెవిన్యు చట్టంతో దేవాదాయ ధర్మాదాయ భూములను గుర్తించి వాటినుండి వచ్చే ఆదాయాన్ని దేవాలయాల అభివృద్ధికి కేటాయించాలన్నారు. ఈ కార్యక్రమంలో అద్దంకి యువసేన అధ్యక్షులు బాణాల సంజీవ,గారె అనీల్,సూర్య ప్రసాద్,జి సంజీవ తదితరులు పాల్గొన్నారు.

## అమ్మా మాట..అంగన్‌వాడీ బాట

నెల్లికుదురు,జూన్ 11, (ప్రభాతవార్త



అంగన్‌వాడీ కేంద్రాల బలోపేతానికి రాష్ట్రప్రభుత్వం అమ్మామాట,అంగన్‌వాడీ బాట ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టి ఈ నెల 17వరకు కొనసాగనున్నట్లు ఏసిడిపిఓ విజయలక్ష్మి తెలిపారు. బుధవారం అమ్మామాట,అంగన్‌వాడీ బాట ప్రత్యేక కార్యక్రమాన్ని నెల్లికుదురు సెక్టార్ సూపర్‌వైజర్ నాగమణి ఆధ్వర్యంలో నెల్లికుదురులో,నర్సింహులగూడెం సెక్టార్ సూపర్‌వైజర్ మల్లేశ్వరీ ఆధ్వర్యంలో మండలంలోని వావిలాల,రాజులకొత్తపల్లి గ్రామాల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా కార్యక్రమాల్లో వారు మాట్లాడుతూ....రాష్ట్ర మహిళా,శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ కేంద్రాల బలోపేతమే లక్ష్యంగా ప్రభుత్వం కార్యచరణ చేపట్టిందన్నారు.3 నుండి 5ఏండ్లలోపు చిన్నారులందరూ కేంద్రాల్లో చేరేలా అవగాహణ కల్పించామన్నారు. ఈ నెల 11 నుండి 17వరకు ప్రతి రోజు వేర్వేరుగా అవగాహణలు,ర్యాలీలు,అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లలకు వండే ఆహార పదార్థాలు ఇంటికి పంపిణీ చేసే ఆహార పదార్థాల గురించి అవగాహనను తల్లితండ్రులకు కల్పించడం,సాముహిక అక్షరభ్యాసం,ఆటపాటలతో విద్య,పూర్వ ప్రాథమిక విద్య ప్రాముఖ్యతను వివరించుట వంటి కార్యక్రమాలను చేపట్టనున్నట్లు తెలిపారు. అంగన్‌వాడీ టీచర్లు మద్ది విజయ,ఇనుగుర్తి పద్మ,కెక్కెర్ల పద్మ,మయ్య పద్మ,తమ్మడపల్లి జ్యోతి,ఏ మాదవి తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ ఉద్యమ కుసుమం..
## కుసుమ జగదీశ్

*కొత్తగూడ జూన్ 11 ప్రభాతవార్త*

తెలంగాణ ఉద్యమాల కుసుమం..కుసుమ జగదీశ్ అని బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు కొమ్మనబోయిన వేణు అన్నారు.బుధవారం మండల కేంద్రం లో ములుగు జిల్లా మాజీ జడ్పి చైర్మన్ కుసుమ జగదీశ్ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వరాష్ట్ర




సాధన కోసం ఉధృతమైన పోరాటాలు చేసాడని అన్నారు. కెసిఆర్ నాయకత్వం లో ప్రజాభివృద్ధి లో భాగం అయ్యాడని అన్నారు. నిరంతరం ప్రజా శ్రేయస్సు కోరే నాయకుడిని కోల్పోవడం తెలంగాణ రాష్ట్రానికి తీరని లోటని అన్నారు కొత్తగూడ మండలానికి బీ ఆర్ ఎస్ ములుగు నియోజకవర్గ ఇంచార్జీ గా ఉన్నపుడు పంచాయితీ రాజ్, గిరిజన శాఖ ద్వారా వందల కోట్ల నిధులు మంజూరు చేయించి గిరిజన గ్రామాలకు అతర్గత బీ టీ రోడ్లు బ్రీడ్జ్, ముప్పై పడకల హాస్పటల్ మంజూరుకు గాను నిర్మాణాలకు జగదీష్ అన్న నే గత ప్రభుత్వంలో నివేదికలు పంపి మంజూరు చేయించారు పేద గిరిజనేరులపక్షపాతిగా ఉండేవాడని అన్నారు ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచులు బానోత్ సుగునా కిషన్, అజ్మీరా మంగమ్మ రవి, గుగలోత్ సురేశ్ నాయక్, మండల సీనియర్ నాయకులు, వాసం వెంకన్న,కాసార్ల సాంబయ్య, గుంటుక యకయ్యా, యాకూబ్ పాష, ఆవుల రమేష్, దారం వీరాస్వామి, తేజవత్ మురళి నాయక్,పిడబోయిన వీరస్వామి, బొయిని బాస్కర్,బండి శివ యాదవ్, లేంకలపల్లి శ్రీను యాదవ్, బొల్లు శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## భూ భారతి సదస్సు పై ముందస్తూ అవగాహన సదస్సు :
### న్యాయవాది వాసం ఆనంద్ కుమార్

*కొత్తగూడ జూన్ 11 ప్రభాతవా*

మ్తండలంలోని గోపాలాపురం గ్రామంలో పూనేం సందీప్ అధ్యక్షతన జరిగిన సమావేశం లో భూ సమస్యలు భూభారతి చట్టం అమలు తీరు అనే అంశంపై వాసం ఆనంద్ కుమార్ న్యాయవాది హాజరై మాట్లాడుతూ గోపాలాపురం గ్రామానికి ఈ నెల 13 తారికు రెవెన్యూ అధికారులు భూ భారతి సదస్సు కోసం వస్తున్నారని ఈ గ్రామంలో అనేక భూ సమస్యలు కుప్పలు తెప్పలుగా పడి ఉన్నాయని, ఈ భూములు సాగు చేసుకుంటున్నారే తప్ప భూమి రికార్డులలో తమ పేర్లు నమోదు కాకపోవడం, పట్టా భూములు కాస్త అటవీ భూములుగా నమోదు కావడం తో ఆనాదిగా ప్రభుత్వం నుంచి వచ్చే రైతు భరోసా, రైతు బీమా, కిసాన్ యోజన ఇలాంటి లబ్ది ఈ రైతులకు చేరటం లేదన్నారు. ధరణి స్థానంలో భూభారతి 2025 చట్టాన్ని తీసుకువచ్చకా భూ సమస్యలన్నింటికీ పరిష్కారం వైపుగా రెవెన్యూ యంత్రాంగం ప్రభుత్వ అధికారులు క్షేత్రస్థాయిలో గ్రామాలు,గూడాలలోకి వస్తున్నారు కనుక ఈ సదస్సులలో పాల్గొని ధరఖాస్తులు రెవెన్యూ అధికారులకు ఇచ్చి భూ రికార్డులు సరి చేసుకోవాలన్నారు. గత ప్రభుత్వం పోడు భూములు సాగు చేసుకుంటున్న గిరిజన రైతులకు అటవీ హక్కు పత్రాలు ఇవ్వటం జరిగింది ఈ వివరాలు అన్ని భూభారతి పోర్టల్ లో నమోదు చేసి హక్కు పత్రాలు కలిగిన గిరిజన రైతులందరికీ రైతు భరోసా ప్రభుత్వాలబ్ది చేకూరేలా రెవెన్యూ యంత్రాంగం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ దొర పూనేం రామస్వామి, పటేల్ తుర్స భద్రయ్య,గ్రామస్థులు చింత పాపయ్య, పూనేం లక్ష్మి ౣ నర్సు, తుర్స సుధాకర్, కోట్నే సాంబయ్య,సురేష్, ప్రసాద్, సమ్మక్క, సౌజన్య లు ఉన్నారు.



## గూడూరు మండలంలో కలెక్టర్ పర్యటన
### రెవెన్యూ సదస్సులు, విద్యా సంస్థల సందర్శన

*గూడూరు, జూన్ 11, ప్రభాతవార్త*

మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ బుధవారం గూడూరు మండలంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మండలంలో కొనసాగుతున్న రెవెన్యూ సదస్సులను పరిశీలించారు. అదే విధంగా పాఠశాలల పునఃప్రారంభ నేపథ్యంలో పలు విద్యా సంస్థలను,



వసతిగృహాలను సందర్శించి అక్కడి పరిస్థితులను పరిశీలించారు. మండల పర్యటనలో భాగంగా తొలుత మండలంలోని అటవీప్రాంతంలోని మట్టెవాడ గ్రామంలో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సు ను సందర్శించారు. ధరఖాస్తులు చేస్తున్న రైతులతో మాట్లాడారు. రెవెన్యూ రికార్డుల పరంగా తమకున్న భూ సమస్యల గురించి పూర్తిస్థాయి వివరాలను ధరఖాస్తుల్లో నమోదు చేయాలని కోరారు. రైతులు అందజేసిన ధరఖాస్తులను ఈ సందర్భంగా కలెక్టర్ పరిశీలించారు. రెవెన్యూ సదస్సు నిర్వహిస్తున్న డిప్యూటీ తహ సిల్దార్ కోమలతో మాట్లాడిన కలెక్టర్ పలు సూచనలు చేసారు. అనంతరం అదే గ్రామంలో గిరిజన ఆశ్రమ పాఠశాలను, అంగన్వాడీ కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించారు. వాటి ప్రాంగణాల్లో చేపట్టిన పారిశుద్య పనుల గురించి అడిగి తెలుసుకున్నారు. తరగతి గదులను పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. అక్కడి నుండి బ్రాహ్మణపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న కస్తూర్బా బాలికల గురుకుల విద్యాలయాన్ని సందర్శించి పరిసరాలను, తరగతిగదులు, డార్మెటరీ హాల్స్ ను పరిశీలించారు. ఆ తర్వాత గూడూరు మండల కేంద్రానికి చేరుకున్న కలెక్టర్ జిల్లాపరిషత్ బాలుర, బాలికల ఉన్నత పాఠశాలలను, ప్రైమరీస్కూల్‌ను, చంద్రుగూడెంలో గిరిజర బాలికల ఆశ్రమోన్నత పాఠశాలను, కొన్ని అంగన్వాడీ కేంద్రాలను సందర్శించారు. పరిసరాలను పరిశీలించి సానిటేషన్ చర్యల గురించి అడిగి తెలుసుకున్నారు. నూతన విద్యా సంవత్సరం ప్రారంభం సందర్భంగా పాఠశాలలకు వస్తున్న విద్యార్థులకు పారిశుద్య పరంగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలన్నారు. మరుగుదొడ్లు, మూత్రశాలలు ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచేవిధంగా చూడాలన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో పౌష్టికాహారం అందిస్తూ పిల్లల యొక్క అభ్యసన స్థాయిలను, శారీరక, మానసిక ఎదుగుదల తదితర అంశాలపై ధృష్టి పెట్టాలన్నారు. జిల్లా కలెక్టర్ వెంట డిఇఓ రవీందర్‌రెడ్డి, ఎమ్మీఓ రవికుమార్, సిడిపిఓ నిలోఫర్‌అజ్మీ, ఎంపిడిఓ వీరస్వామి, ఎంపిఓ సత్యనారాయణ ఉన్నారు.

## హక్కుపత్రాలున్న రైతులకు రుణాలివ్వాలి

*గూడూరు, జూన్ 11, ప్రభాతవార్త*

అటవీ హక్కు పత్రాలు కలిగి ఉన్న నిరుపేద రైతులకు పంటరుణాలు అందించాలని జాతీయ ఎస్టీ కమీషన్ సభ్యులు జాటోతు హుసేన్‌నాయక్ బ్యాంకు అధికారులను కోరారు. గూడూరులోని యూనియన్‌బ్యాంకును ఆయన బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా బ్యాంకు మేనేజర్, సిబ్బందితో సమావేశమయ్యారు. బ్యాంకులో సిబ్బంది అందుబాటు, సౌకర్యాల అందుబాటు గురించి అడిగి తెలుసుకున్నారు. ఏజెన్సీ ప్రాంతం కావడం వల్ల గిరిజనులు ఎక్కువగా బ్యాంకు పనుల కోసం వస్తుంటారని, వారికి సరైన రీతిలో బ్యాంకింగ్ సేవలు అందించాలని కోరారు. ఆర్ఓఎఫ్ఆర్ కింద వ్యవసాయభూములను సాగుచేసుకుంటున్న రైతులను బ్యాంకు షరతులతో ఇబ్బంది పెట్టకుండా పంట రుణాలు ఇవ్వాలని కోరారు. మండలం మొత్తానికి ఒకే జాతీయ బ్యాంకు ఉండడం వల్ల సిబ్బంది పని ఒత్తిడితో ఇబ్బంది పడుతున్నారని, ఇంకా సిబ్బందిని పెంచుకోవడంతో పాటు బ్యాంక్‌లో అవసరమైన సౌకర్యాలు ఏర్పాటు చేసుకునేందుకు ప్రయత్నించాలని, అందుకు తన సహకారం ఉంటుందని హుసేన్‌నాయక్ బ్యాంక్ అధికారులకు హామీ ఇచ్చారు. ఆయన వెంట స్థానిక బిజెపి నాయకులు పాల్గొన్నారు.






## రైతాంగ ర్యాలీని జయప్రదం చేయాలి

*గూడూరు, జూన్ 11, ప్రభాతవార్త*

ఎఐకెఎంఎస్ ఆధ్వర్యంలో ఈనెల 18న గూడూరులో నిర్వహిస్తున్న రైతాంగ ర్యాలీ, సదస్సులో రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బండపల్లి వెంకటేశ్వర్లు



కోరారు. గూడూరులో బుధవారం జరిగిన ఎఐకెఎంఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రస్తుత వ్యవసాయ సీజన్‌లో కల్తీ ఎరువులు, పురుగుమందులు, విత్తనాలు మార్కెట్‌లో రాజ్యమేలుతున్నాయని, ఫలితంగా రైతులు నష్టపోయే పరిస్థితి నెలకొని ఉందని అన్నారు. గ్రామాలలో విత్తనాల కంపెనీల ఏజెంట్లు తిరుగుతూ రైతులకు నమ్మబలికి వాటిని అంటగడుతున్నారన్నారు. ఇలాంటి వారిని గుర్తించి చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. ఎస్సీ, ఎస్టీ, పేద రైతాంగానికి ప్రభుత్వమే విత్తనాలు, ఎరువులు, క్రిమిసంహారక మందులు, యంత్ర పరికరాలు ఉచితంగా అందజేయాలని కోరారు. అటవీహక్కుల చట్ట ప్రకారం భూభారతిని పక్కాగా అమలు చేయాలని, పేద రైతాంగానికి ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలని డిమాండ్ చేసారు. ఈ సమావేశంలో నాయకులు భాస్కర్‌రెడ్డి, సాయిలు, యాకయ్య, రణధీర్, సాంబరాజు, రాంబాబు, నారాయణ, శ్రీను, బిక్కు, మల్లేష్, వాగ్య, కిట్టు, జనార్థన్, అశోక్, నరేష్ పాల్గొన్నారు.

## పంటలకు మద్దతు ధర పేరుతో మోసం

*గూడూరు, జూన్ 11, ప్రభాతవార్త*

పండించిన పంటలకు మద్దతు ధర పేరుతో కేంద్రంలోని మోడీ ప్రభుత్వం రైతులను మోసం చేసిందని అఖిలభారత ఐక్య రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు పూనెం ప్రభాకర్ ఆరోపించారు. గూడూరులో బుధవారం జరిగిన ఏఐయుకెఎస్ డివిజన్ ప్రథమ మహాసభలో ఆయన పాల్గొని మా ట్లాడారు. రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామంటూ ఇటీవల కేంద్రం విడు దల చేసిన ప్రకటన మోసంతో కూడుకొని ఉందని, రైతులు పండిస్తున్న 126 రకాల పంటలకు కాకుండా కేవలం 24 రకాల పంటలకే మద్దతు ధర ప్రకటించారని, అది కూడా అరకొరగా పెంచి గొప్పగా ప్రచారం చేసుకోవడం సిగ్గుచేటన్నారు. వరి, గోధుమ రైతులకు ఆశించిన మద్దతు ధర లేదన్నారు. వ్యసాయ మార్కెట్‌లను రద్దు చేసేందుకు తీసుకువస్తున్న ముసాయిదాలను తిరిస్కరించాలన్నారు. రాష్ట్రంలో అర్హులైన రైతులందరికీ రుణమాఫీ జరగలేదని, రైతు భరోసా ఇవ్వలేదని ఆరోపించారు. స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం ఈ వర్షాకాలం పంటలకు రైతులకు పంట రుణాలు ఇవ్వాలని డిమాండ్ చేసారు. ఈ సందర్భంగా సంఘం మండల నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు. అధ్యక్షుడిగా బొమ్మగాని ఎల్లయ్య, ఉపాధ్యక్షుడిగా తుపాకుల వెంకన్న, ప్రధాన కార్యదర్శిగా ఈక భిక్షం, సహాక కార్యదర్శిగా చిదరబోయిన పాపయ్య, కోశాధికారిగా పెదకాసు కొమురమల్లు, సభ్యులుగా ఈరెల్లి కొమురయ్య, మూడు రాంచందర్, కంగాల పాపయ్య, బానోతు మంగ్య, కురసం రంగయ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ప్రకటించారు. ఈ మహాసభల్లో పిఓడబ్ల్యు జిల్లా కార్యదర్శి భద్రక్క, ఎఐపికెఎంఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు ఆవుల కట్టయ్య, పివైఎల్ కుమార్ పాల్గొన్నారు.



# పండుగ వాతావరణంలో అంగన్వాడి సెంటర్లను ప్రారంభించాలి

**-అంగన్వాడి కేంద్రాలను సందర్శించిన**

**కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్**

*మహబూబాబాద్ బ్యూరో,ప్రభాతవార్త:*

నేటి నుండి పున:ప్రారంభమయ్యే అంగన్వాడి సెంటర్లను, పాఠశాలలను పండుగ వాతావరణంలో ప్రారంభించాలని మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ అన్నారు. బుధవారం జిల్లాకేంద్రంలోని ఇందిరానగర్ అంగన్వాడి సెంటర్, ప్రైమరీ స్కూల్‌లతో పాటు జిల్లాలోని పలు మండలాల్లో అంగన్వా సెంటర్‌లను, పాఠశాలలను ఆకస్మికంగా సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వేసవి సెలవుల అనంతరం విద్యాసంస్థలు, అంగన్వాడి కేంద్రాలు పున:ప్రారంభం కానున్న నేపథ్యంలో గత వారం రోజులుగా యుద్ధప్రాతిపదికన ప్రత్యేక అధికారులు విద్యాసంస్థలు, అంగన్వాడి కేంద్రాల



శానిటేషన్, పరిశుభ్రత, విద్యుత్, ఫ్యాన్స్, టేబుల్స్, మరుగుదొడ్లు, తరగతి గదులు, బ్లాక్‌బోర్డు, యూనిఫాంలు సిద్ధం చేయాలన్నారు. ఇప్పటికే ప్రభుత్వం సూచించిన మేరకు బడిబాటను వాడవాడల, గ్రామగ్రామాల నిర్వహిస్తూ ప్రభుత్వ పాఠశాలలో విద్యా బోధనలు, ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలపై తల్లిందడ్రులకు, పిల్లలకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలు, అంగన్వాడి కేంద్రాలలో బలవర్ధకమైన ఆహారంతో పాటు, అల్పాహారంగా న్యూట్రీషన్ ఫుడ్ అందజేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో హాజరుశాతాన్ని పెంచేందుకు ప్రత్యేక అధికారులు, హెచ్.ఎంలు, కాంప్లెక్స్ ఇంచార్జ్‌లు ప్రతి ఒక్కరు క్షేత్రస్థాయిలో పనిచేస్తున్నారని అన్నారు. అంగన్వాడి కేంద్రాలలో పౌష్టికాహారం అందిస్తూ పిల్లల యొక్క లెర్నింగ్ లెవల్స్, శారీరక ఎదుగుదల, మానసిక ఎదుగుదల తదితర అంశాలపై దృష్టి పెట్టాలని అంగన్వాడి టీచర్‌లకు ఆదేశాలు జారీ చేశారు. తరగతి గదులను అత్యంత పరిశుభ్రంగా ఉంచుకోవాలని, మంచి ఆహ్లాదకరమైన వాతావరణంలో పిల్లలకు విద్యను అందించాలన్నారు. ఈ తనిఖీల్లో కలెక్టర్ వెంట విద్యాశాఖ అధికారి రవీందర్‌రెడ్డి, జిల్లా వెల్ఫేర్ అధికారిణి ధనమ్మ, సిడిపిఓలు నిలోఫర్, శిరీష, సంబంధిత విద్యాసంస్థలు, అంగన్వాడి కేంద్రాల సిబ్బంది ఉన్నారు.

# బాలల హక్కులను పరిరక్షించడం ప్రతీఒక్కరి బాధ్యత

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

బాలల హక్కులను పరిరక్షించడం మనందరి బాధ్యత అని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా తెలిపారు. బుధవారం ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం కలెక్టర్ కార్యాలయంలో బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు జిల్లా కార్మిక సంక్షేమ శాఖ, జిల్లా సంక్షేమ శాఖలు సంయుక్త ఆధ్వర్యంలో పోస్టర్‌ను జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూపిల్లల బాల్యాన్ని, హక్కులను పరిరక్షించడం మనందరి బాధ్యత అన్నారు. పిల్లలు ఆటపాటలతో విద్యను అభ్యసించేలా చేయడం ప్రతీఒక్కరు బాధ్యతగా తీసుకోవాలన్నారు. జిల్లాను బాలకార్మిక రహిత



జిల్లాగా తీర్చిదిద్దే దిశగా చర్యలు తీసుకోవాలని, పిల్లలకు అనుకూలమైన విద్యా వాతావరణం కల్పించాలన్నారు. తల్లిదండ్రులు సమాజంలో బాల కార్మికత్వానికి వ్యతిరేకంగా అవగాహన పెంపొందించాలని, చట్టాలను కఠినంగా అమలు చేయడమే కాకుండా, మానవీయ దృక్పథంతో స్పందించాలని, పాఠశాలలకు దూరంగా పిల్లలు ఎవరూ ఉండరాదన్నారు. బాల్యాన్ని పరిరక్షించడమే ప్రధాన లక్ష్యంగా పెట్టుకోవాలని, సంబంధిత శాఖలు, యంత్రాంగాలు సమన్వయంతో పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో భాగంగా బాలకార్మికులపై అవగాహన కొరకు ర్యాలీలు చేపట్టాలని, అధికారులతో చర్చా వేదికలు ఏర్పాటు చేయాలని, బాల కార్మికుల గుర్తింపు కోసం ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి ఫ్లోరెన్స్ ,జిల్లా సహాయ కార్మిక శాఖ అధికారి కుమారస్వామి, జిల్లా విద్యాశాఖ అధికారి భోజన్న, బాలల సంక్షేమ కమిటీ చైర్ పర్సన్ ఉప్పలయ్య, జిల్లా బాలల పరిరక్షణ అధికారి రవికాంత్, చైల్డ్ హెల్ప్ లైన్ కోఆర్డినేటర్ రవికుమార్, స్మైప్ ఎన్జీవో కోఆర్డినేటర్ మనోజ్ కుమార్, చైల్డ్ హెల్ప్ లైన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రాజీ మార్గమే రాజ మార్గం

**- 14న జిల్లాలోని కోర్టులలో లోక్ అదాలత్**

**- జిల్లా ప్రధాన న్యాయమూర్తి బి.ప్రతిమ**

*జనగామ టౌన్, జూన్ 11 ప్రభాతవార్త :*

జనగామ జిల్లాలోని అన్ని కోర్టులలో ఈనెల 14న లోక్ అదాలత్ నిర్వహించడం జరుగుతుందని జిల్లా న్యాయసేవాధికార సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి బి.ప్రతిమ బుధవారం ఒక ప్రకటనలో తెలియచేశారు. జాతీయ న్యాయ సేవాధికార సంస్థ, న్యూఢిల్లీ, తెలంగాణ న్యాయ సేవాధికార సంస్థ, హైదరాబాద్ వారి ఆదేశాల మేరకు ఈనెల 14న (రెండవ శనివారం) రోజున జనగామ జిల్లాలోని అన్ని కోర్టులలో లోక్ అదాలత్ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇదివరకు కోర్ట్ ముందుకు రాని కేసులు, కోర్ట్ నందు పెండింగ్‌లో ఉన్న కేసులు పరిష్కరించుకునే/రాజీ చేసుకునే వేదిక ఈలోక్ అదాలత్ అన్నారు. లోక్‌అదాలత్ లో కేసు దాఖలు చేసినప్పుడు కోర్టు రుసుము చెల్లించాల్సిన అవసరం లేదని, న్యాయస్థానంలో పెండింగ్లో ఉన్న కేసు లోక్ అదాలత్‌కు పంపబడి, ఆ తర్వాత పరిష్కరించబడినట్లయితే, వాస్తవానికి



కోర్టులో చెల్లించిన కోర్టు రుసుము కూడా పార్టీలకు తిరిగి చెల్లించబడుతుందన్నారు. ఈలోక్ అదాలత్‌ల ద్వారా సమయం, డబ్బువృధా కాకుండా ఉంటుందన్నారు. ఈ జాతీయ లోక్‌అదాలత్ లో రాజీకి వడదగ్గ క్రిమినల్ కేసులు, సివిల్ కేసులు, కుటుంబ తగాదా కేసులు, డబ్బు రికవరీకి సంబంధించిన కేసులు, మోటార్ వెహికల్ యాక్సిడెంట్ కేసులు, చిట్ ఫండ్ కేసులు, ఎలక్ట్రిసిటీ కేసులు, చెక్కు బౌన్స్ కేసులు, ఇతర రాజీకి వీలున్న కేసులు పరిష్కరించుకోవచ్చునని ప్రకటన ద్వారా తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ప్రతిమ ప్రకటన ద్వారా కోరారు.

# ప్రజా సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

**మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**

**భూభారతి చట్టం ద్వారా ప్రతి ఒక్కరికి న్యాయం**

**మంత్రి సీతక్క**

**అధికారులు తప్పు చేస్తే చర్యలు తప్పవు**

*గోవిందరావు పేట ప్రభాతవార్త.*



ప్రజా సంక్షేమమే,ప్రజా ప్రభుత్వం లక్ష్యమని, రాష్ట్రంలోని నిరుపేద రైతుల భూ సమస్యలను పరిష్కరించడానికే, రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం భూభారతి చట్టాన్ని ప్రవేశపెట్టిందని, ఈ చట్టం ద్వారా ప్రతి రైతుకు న్యాయం జరిగేలా చేస్తుందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. బుధవారం గోవిందరావుపేట మండకేంద్రం లోని, రైతు వైదిక లో మంత్రి సీతక్కతో పాటు ఎంపీ బలరాం నాయక్, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్, ఎస్పీ డాక్టర్ శబరీష్ పాల్గొన్న కార్యక్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాల్గొని భూభారతి చట్టం రెవిన్యూ అవగాహన సదస్సు నిర్వహించారు. భూ సమస్యల గురించి రైతులను మంత్రి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత పాలకులు తెచ్చిన ధరణి చట్టంతో, రైతులు అనేక ఇబ్బందులకు గురయ్యారని, పేద రైతులకు



న్యాయం జరగకుండా పెద్ద రైతులకు న్యాయం జరిగిందని అన్నారు. నూతనంగా ప్రవేశపెట్టిన ఈ చట్టంలో ప్రతి సమస్యను పరిష్కరించడానికి వీలు కల్పించడం జరిగిందని, అర్హులైన వారందరికీ అండగా ఉండేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని అన్నారు. ప్రతి రైతుకు న్యాయం చేయడానికి అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని, అధికారులు తప్పు చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. మంత్రి సీతక్క మాట్లాడుతూ, వ్యవసాయం సాగు చేసుకుంటున్న ప్రతి రైతుకు పట్టాలు అందించాలన్న ఉద్దేశంతో ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి అనేక అంశాలతో భూ భారతి చట్టాన్ని పొందుపరిచారని, చట్టం అమలుపై రాష్ట్రంలోని నాలుగు మండలాలను పైలెట్ ప్రాజెక్టులుగా తీసుకొని విజయవంతం చేశారని అన్నారు. రాష్ట్రంలోని రైతులందరికీ భూములపై హక్కులు పొందడానికి చట్టం ఎంతగానో ఉపయోగపడుతుందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు మహేందర్ జి, సంపత్ రావు, ఆర్డీవో వెంకటేష్, స్థానిక తహసిల్దార్ సృజన్ కుమార్, మండల వ్యవసాయ శాఖ అధికారి జితేందర్ రెడ్డి, ఎంపీడీవో ఇంచార్జ్ ఎంపీ ఓ మమత, ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ భానోత్ రవిచందర్, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడు పన్నాల ఎల్లారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పాలడుగు వెంకటకృష్ణ, రైతులు సంబంధిత అధికారులు , తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలల పునఃప్రారంభాన్ని పండగ వాతావరణంలో జరపుకోవాలి

**-ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ టిఎస్ దివాకర**

*ప్రభాతవార్త - జయశంకర్ భూపాలపల్లి బ్యూరో*

ప్రభుత్వ పాఠశాలల పునః ప్రారంభాన్ని పండగ వాతావరణంలో జరపాలని ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ టిఎస్ దివాకర తెలిపారు. పాఠశాలలు పున ప్రారంభంపై ఆయన బుధవారం ప్రకటన జారీ చేశారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ టిఎస్ దివాకర మాట్లాడుతూ..పండగ వాతావరణంలో పాఠశాలలను పునః ప్రారంభం కావాలని తెలిపారు. విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు కలగాలని శుభాకాంక్షలు తెలిపారు. పాఠశాలలు ప్రారంభం రోజునే విద్యార్థులందరికీ పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్, వర్క్ బుక్స్, యూనిఫామ్స్ అందజేయాలన్నారు. విద్యార్థుల హాజరు నమోదును మొదటి రోజు నుంచే ఖచ్చితంగా నమోదులు చేయాలని విద్యా శాఖ అధికారులకు సూచించారు. పాఠశాలల పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని స్పష్టం చేశారు. పాఠశాలలు పునఃప్రారంభం అవుతున్నందున నేడు గురువారం అన్ని పాఠశాలల్లో పండగ వాతావరణం, సందడి ఉండాలని అన్నారు. పాఠశాలను పండగ వాతావరణంలో ప్రారంభించి విద్యార్థులను, తల్లిదండ్రులను ఆహ్వానించి వేడుకలా చేయాలని తెలిపారు. పాఠశాలల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని, పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. ప్రారంభం రోజున విద్యార్థుల తల్లిదండ్రుల భాగస్వామ్యం ఉండేలా చూడాలన్నారు. బడిబాటను పకడ్బందీగా షెడ్యూల్ ప్రకారం నిర్వహించాలని, బడి బయటి పిల్లలను గుర్తించి పాఠశాలల్లో చేర్పించాలని, పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరిగేలా చూడాలన్నారు. విద్యార్థుల నమోదును విద్యాశాఖ యాప్‌లో నమోదులు చేయాలని ఆదేశించారు. విద్యార్థుల హాజరు నమోదును మొదటి రోజు నుంచే ఖచ్చితంగా నమోదు చేయాలని స్పష్టం చేశారు. విద్యార్థుల నమోదు గత సంవత్సరం కంటే పెరగాలని ప్రభుత్వ పాఠశాలల్లో కల్పిస్తున్న సౌకర్యాలు గురించి ప్రజలకు వివరించాలని తెలిపారు. ఉచిత పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్స్, యూనిఫామ్స్, వర్క్ బుక్స్, సన్న బియ్యంతో మధ్యాహ్న భోజనం అలాగే శిక్షణ పొందిన ఉపాధ్యాయులచే బోధన అంశాలను, ప్రభుత్వ పాఠశాలల్లో అందిస్తున్న నాణ్యమైన విద్య, సౌకర్యాలు తెలియచేసి ఎక్కువ సంఖ్యలో విద్యార్థులు నమోదు జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

# హసన్ పర్తి లో కాంగ్రెస్ నాయకుడి మొరం దందా

### అర్ధరాత్రి పట్టుకున్న పోలీసులు, కాపు కాసి పట్టించిన భాజపా నాయకులు.

హసన్ పర్తి, జూన్ 11, ప్రభాతవార్త

.గ్రేటర్ వరంగల్ పరిధిలోని 66వ డివిజన్ హసన్ పర్తి లో అనేక ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీకి చెందిన డివిజన్ అధ్యక్షుడు యదేచ్చగా మొరం దందాను కొనసాగిస్తున్నాడు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో సైతం ఆ నాయకుడు అనేకసార్లు ప్రభుత్వ స్థలాల్లో, కుంటల్లో, చెరువులలో అర్ధరాత్రి దొంగ చాటుగా మొరం తీసి వ్యాపారం చేస్తూ దొరికిన సందర్భాలు అనేకం. స్థానిక తహసిల్దార్ అనేక మార్లు శిక్షలు వేసిన ఆ ఆ నాయకుడి బుద్ధి మారలేదు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం చెరువులను కుంటలను కబ్జా చేసిన, అక్రమంగా మట్టి తీసిన కఠినమైన శిక్షలు ఉంటాయని హెచ్చరించినప్పటికీ, వాటిని లెక్కచేయకుండా అధికార పార్టీ డివిజన్ అధ్యక్షుడిగా ఉంటూ అడ్డు అదుపు లేకుండా అక్రమ మొరం దందాను కొనసాగిస్తున్న ఆ వ్యక్తిని స్థానిక భాజపా నాయకులు మంగళవారం అర్ధరాత్రి పోలీసుల సహాయంతో స్థానిక ఆవుసులోని కుంట లో ప్రత్యక్షంగా పట్టుకోవడం జరిగింది. ఈ సమయంలో కుంటలో మొరం తీస్తున్న జెసిబి, ట్రాక్టర్స్ ను పోలీసులు స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేసినట్లు తెలిపారు. అధికార పార్టీ డివిజన్ అధ్యక్షుడు అక్రమంగా మొరం దందాను కొనసాగిస్తున్నప్పటికీ ఎమ్మెల్యే నాగరాజు మందలించకపోవడం అనేక అనుమానాలకు దారితీస్తుందని భాజపా నాయకులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా ఇలాంటి ప్రభుత్వ వ్యతిరేక పనులను చేయకుండా కార్యకర్తలను అదుపు చేయాలని ఎమ్మెల్యే ను వారు కోరారు.

# బస్ చార్జీల పెంపు ఉపసంహరించుకోవాలి

### బిజెపి జిల్లా అధ్యక్షుడు సంతోష్ రెడ్డి.

పరకాల జూన్ 11 (ప్రభాత వార్త)

పేద, మధ్యతరగతి ప్రజల విద్యార్థుల నడ్డి విరిచేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిన్న రాష్ట్ర వ్యాప్తంగా బస్ పాస్ ఛార్జీలను 20 శాతం పెంచుతూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని బిజెపి జిల్లా అధ్యక్షుడు సంతోష్ రెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం బస్టాండ్ చౌరస్తా లో బిజెపి పరకాల పట్టణ అధ్యక్షుడు గాజుల నిరంజన్ ఆధ్వర్యంలో బిజెపి నేతలు కాంగ్రెస్ ప్రభుత్వం పై నిరసన తెలిపి దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకుడు డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డాక్టర్ విజయ చందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పేద, మధ్యతరగతి ప్రజలు, విద్యార్థులు మాత్రమే నిరంతరం లక్షలాది మంది బస్సు ప్రయాణం చేస్తుంటారని, కానీ ప్రభుత్వం ఈరకంగా పేద మధ్యతరగతి ప్రజల నడ్డివిరిచేందుకు బస్ పాస్ ఛార్జీలను పెంచడం సిగ్గు చేటని మండ్డిపడ్డారు. నెలవారి రూట్ పాస్(రూ. 100 నుంచి రూ. 200), నెల వారి రూట్ పాస్ (జిల్లా బస్సులు) రూ.100 నుంచి రూ. 300 వరకు, విద్యార్థుల జనరల్ పాస్ ఏకంగా రూ.200 పెంచడం,జనరల్ పాస్ రూ.250 వరకు పెంచడం ప్రభుత్వానికి, ఆర్టీసీకి తగదని అన్నారు. అదే సమయంలో టోల్ ప్లాజా యూజర్ ఛార్జీలు ఒక్కో ప్రయాణికుడి నుంచి రూ.10 వసూలు చేసి, పేద, మధ్యతరగతి ప్రజలను ప్రభుత్వం ఇబ్బందులకు గురి చేస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఒక్క వైపు మహాలక్ష్మి ్మ పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్ ప్రయాణం కల్పిస్తున్నామని గొప్పలు చెప్పుకుంటూ, మరో వైపు ఛార్జీలను పెంచి, సామాన్య ప్రజలపై తీవ్ర భారాన్ని మోపడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. వెంటనే పెంచిన బస్ పాస్ ఛార్జీలను ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని బీజేపీ పార్టీ పక్షాన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి పరకాల మండల అధ్యక్షుడు రాజకుమార్, నడికూడ మండల అధ్యక్షుడు ఎరుకల దివాకర్, చందుపట్ల రాజేందర్ రెడ్డి,కాచం గురు ప్రసాద్, దేవనూరి మేఘనాథ్, ఆర్పి జయంత్ లాల్ ,మార్త రాజభద్రయ్య ,కొలనుపాక భద్రయ్య, బెజ్జంకి పూర్ణ చారి, బండి రవి ,సంగా పురుషోత్తం ,పాలకుర్తి తిరుపతి ,తిప్పారపు సుధీర్, జంగిలి రాజేందర్ రావు, దండు సురేష్, వేముల సధారాణి ,ఎర్ర రామన్న ,భాసాని సోమరాజు, భాస్కరాచారి, ఆకుల రాంబాబు, నాగేల్లి రంజిత్ ,దంచనాల కిరణ్ , ధర్నాసునీల్ , పావుశెట్టి శ్రీనివాస్ ,పైండ్ల రంజిత్ ,కుంట మల్ల గణేష్, బూర వెంకటేశ్వర్లు, ఆకుల శ్రీధర్, సదా మధుకర్ ,పిట్ట కిషోర్, సంగా నరేష్ ,సారంగ నరేష్, సంగా ప్రభాకర్, ముత్యాల దేవేందర్, ఆకుల రాజేందర్, నరేందర్ ,తడకపూర్ణ చందర్ ,దామ సతీష్. గుండెబోయిన నర్సయ్య ముస్కె దేవేందర్ సలెంద్ర భాస్కర్ దేవరాజ్ , వంగ బిక్షపతి ఎకు సదయ్య , రాంబాబు , లింగయ్య , సాయికుమార్ నగేష్ , పరకాల పట్టణ, పరకాల రూరల్, నడికూడ మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# అంగన్వాడి సెంటర్ లో ఎగ్ బిర్యానీ ప్రారంభించిన ఎంపీడీఓ

పరకాల జూన్ 11 (ప్రభాత వార్త)

పరకాల మండలంలోని నాగారం అంగన్వాడి సెంటర్ లో ఎగ్ బిర్యానీ మెనూ ను పరకాల యంపీడీఓ పెద్ది ఆంజనేయులు ప్రారంభించారు.ఐసిడిఎస్ పరకాల ప్రాజెక్ట్ పరిధిలోని నాగారం సెక్టార్ సూపర్వైజర్ రాణి ఆధ్వర్యంలో అంగన్వాడి సెంటర్ లో పిల్లలకు ఎగ్ బిర్యానీ యంపీడీఓ ఆంజనేయులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద పిల్లల కోరిక మేరకు రాష్ట్రం లోని అన్ని అంగన్వాడీ సెంటర్ లలో వారానికి రెండు రోజులు ఎగ్ బిర్యానీ ఏర్పాటు చేయాలని ఉత్తర్వులు జారీ చేశారని తెలిపారు. అనంతరం అంగన్వాడి బడిబాట కార్యక్రమాన్ని నాగారం గ్రామంలోని అంగన్వాడి కేంద్రాలు కలిసి అంగన్వాడీ బడిబాట ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇంటింటి సర్వే నిర్వహించి రెండున్నర సంవత్సరాల నుండి ఐదు సంవత్సరాల పిల్లలు అందరూ అంగన్వాడికి రావాల్సిందిగా అంగన్వాడీ ద్వారా పూర్వ ప్రాథమిక విద్యా పాఠశాలలుగా మార్చి అందిస్తున్నటువంటి సేవలు గురించి మహిళా సంఘం సభ్యులకు తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంగన్వాడీ నుండి ఆరోగ్యలక్షి ్మ పథకం ద్వారా గర్భిణీ బాలింతలకు ప్రీస్కూల్ పిల్లలకు అందిస్తున్న భోజనంలో ఇకనుండి వారానికి రెండు రోజులు ఎగ్ బిర్యానీ అందించాలని ప్రభుత్వాన్ని నిర్ణయించిందనీ, నాగారం గ్రామంలో గర్భిణీ బాలింతలకు పిల్లలకు ఎగ్ బిర్యానీ అందించడం జరిగిందన్నారు . ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కట్కూరి స్రవంతి దేవేందర్ రెడ్డి, ఐకెపిసిసి రమాదేవి, అంగన్వాడీ టీచర్లు ప్రసన్న, రమాదేవి ,కవిత ,శ్రీలత ,లక్షి ్మ ,రజిత, వివో ఏ విజయ, శారద అంగన్వాడి హెల్పర్స్ , మహిళా మండలి సభ్యులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# బీఆర్ కే భవన్ వద్ద పరకాల నేతలు

పరకాల జూన్ 11 (ప్రభాత వార్త)

తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ కమిషన్ ముందట హాజరుకాబోతుండగా పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బండి సారంగపాణి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం హైదరాబాద్ తరలి వెళ్లారు. పార్టీ కార్యాలయం నుండి బీఆర్ కే భవన్ వరకు సాగిన ర్యాలీలో పాలుపంచుకొని మద్దతు నిలిచారు. 60 ఏళ్ల పాలనలో వెనుకబడిన తెలంగాణ లో బీడు భూములకు గోదావరి జలాలను ఎత్తిపోసి సస్యశ్యామలం చేసి దేశానికి ఆదర్శంగా నిలిచిన కేసీఆర్ పై ఎన్ని కుట్రలు చేసినా కుతంత్రాలు చేసిన ప్రజలు నమ్మబోరని మాజీ మార్కెట్ చైర్మన్ బండి సారంగపాణి అన్నారు. ఈ కార్యక్రమంలో పరకాల పట్టణ మహిళా అధ్యక్షురాలు గంట కళావతి, బిఆర్ఎస్ పరకాల మండల అధ్యక్షుడు చింతిరెడ్డి మధుసూదన్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు చందుపట్ల సుజాత సాయి తిరుపతి రెడ్డి,శనిగరపు రజిని నవీన్, అడప రాము, గొర్రె స్రవంతి రాజు, పట్టణ ఉపాధ్యక్షుడు దుంపేటి నాగరాజు, నడికూడ అధ్యక్షుడు దూరిశెట్టి చంద్రమోళి, వెంకన్న నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ కార్యకర్తలకేనా ఇందిరమ్మ ఇండ్లు

పరకాల జూన్ 11 (ప్రభాత వార్త)



ఇందిరమ్మ ఇండ్లను ధనికులకు, కాంగ్రెస్ కార్యకర్తలకే కేటాయిస్తున్నారని సిపిఎం పట్టణ నాయకుడు మడికొండ ప్రశాంత్ ఒక ప్రకటనలో ఆరోపిఁచారు. అర్హులైన వారికి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వకుండా అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు. గుడిసెల్లో ఉంటున్న పేదవారికి ఇల్లు కేటాయించక పోవడం అన్యాయమన్నారు. పరకాల పట్టణంలో అర్హులకు ఇండ్లు ఇవ్వకుండా కాంగ్రెస్ కార్యకర్తలకు కేటాయించడంపై మండిపడుతూ ఇదేనా ఇందిరమ్మ రాజ్యం అని ప్రశ్నించారు. అనర్హులను తొలగించి అర్హులకు ఇండ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.

# పైలట్ గ్రామంపై శిక్షణ

బచ్చన్నపేట, జూన్ 11 ప్రభాతవార్త :

సల్వాపూర్ గ్రామ పంచాయతీలో విజయవంతమైన శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. బుధవారం గృహ నిర్మాణానికి నియమించబడిన పైలట్



గ్రామమైన సల్వాపూర్ గ్రామ పంచాయతీలో పంచాయతి కార్యదర్శి ఎం.మధు ఆధ్వర్యంలో జరిగిన శిక్షణా కార్యక్రమానికి డి.ఇ (హౌసింగ్) బజరగ్లాల్, ఎంపిడివో వెంకటమల్లికార్జున్, ఎఈ ఈశ్వర్ హాజరయ్యారు. కార్యక్రమంలో సల్వాపూర్ బచ్చన్నపేట మండలానికి చెందిన అన్ని గ్రామ పంచాయతీ కార్యదర్శులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. వీరి సందర్శనలో కొనసాగుతున్న గృహ నిర్మాణ స్థలాలు, సమగ్ర శిక్షణా కార్యక్రమం ఉన్నాయి.

# సదస్సులను సద్వినియోగం చేసుకోండి

నర్మెట, జూన్ 11 ప్రభాతవార్త :

భూభారతి రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని నర్మెట మండలకేంద్రంలో బుధవారం నిర్వహించే సదస్సుతో సదస్సులు



ముగుస్తాయని తహసిల్దార్ కలకుంట్ల వెంకట రామానుజాచార్యులు అన్నారు. మండలంలోని గండిరామారంలో బుధవారం నిర్వహించిన సదస్సుకు 213ఫిర్యాదులు అందాయని ఆయన తెలిపారు. కార్యక్రమంలో డిటి కురికాల వేణు, సీనియర్ అసిస్టెంట్ కలాటి యాదయ్య, ఎంఆర్ఐ సింగారం సాయిబాబా, జూనియర్ అసిస్టెంట్లు రాజశ్రీ, కవితా బాలకృష్ణ, రాజ్ కుమార్, వీఆర్ఏలు ఐలయ్య, అబ్బయ్య, రాజు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ట్రాక్టర్ల తాళం చెవులు అప్పగింత

నర్మెట, జూన్ 11 ప్రభాతవార్త :

ప్రభుత్వం చెత్త సేకరణ కోసం గ్రామపంచాయతీలకు అందించిన ట్రాక్టర్ల తాళం చెరువులను కార్యదర్శులు ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా మండల సంఘం అధ్యక్షుడు దామెర వంశీ ఆధ్వర్యంలో 13మంది కార్యదర్శులు మండల పరిషత్ కార్యాలయ జూనియర్ అసిస్టెంట్ రవీందర్‌కు వాటిని అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ డిఎస్ఆర్ ఆప్‌ను తొలగించాలని ఉపాధి పనులను కార్యదర్శులకు అప్పగించరాదన్నారు. కాగా, మండలంలో 17గ్రామ పంచాయతీల గాను 13మంది మాత్రం అందజేయగా నర్మెట, మల్కపేట, సూర్యబండ తండా, ఇసుకబాయ తండా కార్యదర్శులు తాళం చేవులు అప్పగించలేదని, అలాగే ఈ కార్యక్రమానికి హాజరు కాలేదని తెలిపారు. కార్యక్రమంలో భవాని అనిల్ రెడ్డి, రిజ్వాన్, సుజాత, శ్రీకాంత్, గణేష్, మల్లేష్, చలపతి, యాకూబ్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# సేంద్రీయ ఎరువు ద్వారానే సుస్థిరమైన దిగుబడులు సాధించవచ్చు

## -వరంగల్ జిల్లా ప్రాంతీయ వ్యవసాయ ప్రముఖ శాస్త్రవేత్త డా.నాగభూషణం

*సంగెం, జూన్ 11, ప్రభాతవార్త*

సేంద్రీయ ఎరువు ద్వారానే సుస్థిరమైన దిగుబడులను సాధించవచ్చునని వరంగల్ జిల్లా ప్రాంతీయ వ్యవసాయ ప్రముఖ శాస్త్రవేత్త డా.నాగభూషణం తెలిపారు. ఇటీవల తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వం ఒక వినూత్నమైన కార్యక్రమాన్ని వ్యవసాయ రంగంలో అధిక దిగుబడులు తీసుకురావాలనే నేపథ్యంలోనే నాణ్యమైన విత్తనం రైతన్నకు నేస్తం అనే వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఈ నేపథ్యంలోనే రాష్ట్రంలోనే ఆయా మండల కేంద్రంలో, ఆయా గ్రామాల్లో రైతులకు విస్తృత సమావేశాలు నిర్వహిస్తుంది. ఇందులో భాగంగానే సంగెం మండల పరిధిలోని తీగరాజుపల్లి గ్రామ ఏఈవో ఏ.సరిత ఆధ్వర్యంలో రైతుల విస్తృత సమావేశ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా వరంగల్ జిల్లా ప్రాంతీయ వ్యవసాయ శాస్త్రవేత్త నాగభూషణం ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాగభూషణం మాట్లాడుతూ రైతులు వ్యవసాయ రంగంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా వారు కూడా వ్యవసాయంలో మెలుకువలు పాటించాలని రైతులు ఎల్లప్పుడు ఒకే పంటపై ఆదారపడవద్దని ప్రతి సంవత్సరం పంట మార్పిడి చేసుకోవాలని రైతులు ఎక్కువ శాతం రసాయనిక ఎరువులపై ఆధారపడవద్దని అధిక దిగుబడులు రావడానికి సేంద్రీయ ఎరువులు వాడాలని సేంద్రీయ ఎరువు కోసం పూర్వ కాలం నాటి విధానాన్ని పాటించాలని పాడిపశువులు, గేదెలు ప్రతి రైతు పెంచుకోవడం అలవర్చుకోవాలని, వాటి ద్వారా ఉత్తమమైనటువంటి సేంద్రీయ ఎరువు లభిస్తుందని పూర్వ కాలం నాటి పద్దతితో పశువుల పెంట నల్ల రేగడిని భూముల్లో పోసుకున్నట్లయితే అధిక దిగుబడులు సాధించడమే కాక ఆరోగ్యవంతమైన జీవనం గడుపుతారని ఎలాంటి అనారోగ్యాలకు గురికాకుండా నాణ్యమైన దాన్యం లభిస్తుందని, దీంతో రోగనిరోధక శక్తి పెరిగి ఆరోగ్యంగా ఉంటారన ఆయన సూచించారు. దీంతో పాటు నూతన వంగడాలు ఎంచుకోవాలని, వ్యవసాయ పరిశోధన శాస్త్రవేత్తలు అనేక రకాలైన కొత్త విత్తనాలు తీసుకురావడం జరుగుతుందని ఇందులో అధిక దిగుబడులు వచ్చే విత్తనాలను ఎన్నుకోవాలని, ముఖ్యంగా ఈ సారి వరి రకాలు వరంగల్ డబ్ల్యూజీఎల్ 44, డబ్ల్యూజీఆర్ఇ 121 కంది విత్తనాలు తీసుకురావడం జరిగినందున వీటిని రైతులు వాడుకొని అధిక దిగుబడులు సాధించవచ్చునని ఆయన తెలిపారు. ప్రస్తుతం సంగెం మండలంలో 17 రెవిన్యూ గ్రామాలకు డబ్ల్యూజీఎల్ 44 వరి రకం 34 బస్తాలు, డబ్ల్యూయూజిఆర్ఇ రకం 121 కంది విత్తనాలు పంపిణి చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ వంగడాలు రాష్ట్రంలోని ప్రతి రెవిన్యూ గ్రామంలో ముందుగా అభ్యుదయ రైతులకు శాంపిల్‌గా వ్యవసాయ పరిశోధన సంస్థ ద్వారా ఉత్పత్తి చేసిన ఈ నూతన వంగడాలను అందించడం జరుగుతుందని తెలిపారు. వీరికి విత్తనోత్పత్తి పై వ్యవసాయ శాస్తవేత్తలు ఎప్పటికిప్పుడు సలహాలు సూచనలు అందిస్తారని, ఈ విధంగా విత్తన సాంకేతికతను గ్రామస్థాయికి తీసుకుపోయి ప్రతి రైతుకు నూతన వంగడం అందించడం జరుగుతుందని రానున్న మూడు సంవత్సరాలలో ప్రతి గ్రామంలో విత్తన స్వయం సమృద్ధిగా అధికదిగుబడులు సాధించినప్పుడే తెలంగాణ రాష్ట్రం విత్తన పరిశోధన భద్రతలో దేశానికే ఆదర్శంగా నిలిచే లక్ష్యంతో ముందుకు సాగుతుందని ఆయన తెలిపారు. ఈ పథకాన్ని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేవ్వర్‌రావు ద్వారా ఈ నెల జూన్ 2వ తేదిన అధికారికంగా ప్రారంభించడం జరిగిందని ఆయన అన్నారు. రైతులు ఒకే పంటపై ఆధారపడకుండా పప్పు ధాన్యాలు, చిరుధాన్యాలు, కూరగాయాలు, వేరుశనగ, పచ్చజొన్న, ఆముదాలు, ఉలువలు, దనియాలు, పలు రకాలైనటువంటి పంటలు వేసినప్పుడే అధికదిగుబడులు వస్తాయని ఆయన సూచించారు. రైతులు ప్రతి సంవత్సరం మట్టి నమూన పరీక్షలు చేయించాలని మట్టి పరీక్ష సేవా కేంద్రాలు జిల్లాలోనే కృషి విజ్ఞాన కేంద్రం వద్ద అందుబాటులో ఉందని వీటిలో రైతులకు మట్టి నమూనాలు పరీక్షించి ఫలితాలు రైతులకు అందజేస్తారని ఈ ఫలితాల్లో నేల ఉదాసని, ఈసీ కార్బన్ పదార్థం, నత్రజని, బాస్వరం, పొటిషియం, ఎన్‌కేపి, సూక్ష్మ పోషకాలతో పాటు ఉప్పుతనం వంటి అంశాలపై మట్టి నమూనాలను పరీక్షించి వీటిపై రైతులకు అవగాహన కల్పిస్తారని సలహాలు సూచనలు చేశారు. పంటల మార్పిడి వల్ల పచ్చిరొట్టె ఎరువులు, కవర్ కాప్స్ వంటి పద్దతులను పాటించినట్లయితే భూమి సాంద్రత పెరిగి అధిక దిగుబడులు వస్తాయని ఆయన మరోసారి రైతులకు సూచించారు.ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా ప్రాంతీయ వ్యవసాయ శాస్త్రవేత్త సంధ్యాకిషోర్, ఐసిఎఆ మామునూరు శాస్త్రవేత్తలు సౌమ్య, సంగెం మండల వ్యవసాయ అధికారి సిహెచ్ యాకయ్య, తదితర వ్యవసాయ శాస్త్రవేత్తలు, అధికారులు, రైతులు పాల్గొన్నారు.




# గడువు లోపు ఆర్ఓబి పనులు పూర్తి చేయాలి

## -- బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి

*కమలాపూర్, ప్రభాత వార్త:*

కమలాపూర్ మండల పరిధిలోని ఉప్పల్ రైల్వే ఓవర్ బ్రిడ్జి (ఆర్ఓబి) నిర్మాణ పనులను బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి బుధవారం స్థానిక బిజెపి శ్రేణులతో కలిసి పరిశీలించి గడువు లోపు పనులు పూర్తి చేయాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన రైల్వే అధికారులు, ఆర్ఓబి నిర్మాణ సంబంధిత కాంట్రాక్టర్ తో మాట్లాడి పనులు ఎప్పటిలోగా పూర్తి చేస్తారనే విషయంపై వాకబు చేశారు. ఉప్పల్ ఆర్ఓబి నిర్మాణం



దాదాపు 10 ఏళ్లుగా మందకొడిగా సాగుతోందని, దీనివల్ల ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని ఆయన అన్నారు. నిర్మాణం కోసం సుమారు 70 కోట్ల నిధులు కేటాయించినప్పటికీ పనులు ఇన్నేళ్లుగా జాప్యం అవుతున్నాయని తెలిపారు. ఇటీవల అమృత్ భారత్ రైల్వే స్టేషన్ల ప్రారంభోత్సవం సందర్భంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ఉప్పల్ ఆర్ఓబి నిర్మాణ పనుల అలసత్వంపై సంబంధిత రైల్వే అధికారుల పై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసి ఆగ్రహం వ్యక్తం చేసిన విషయాన్ని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. నెలరోజుల్లోపు ఉప్పల్ ఆర్ఓబి నిర్మాణ పనులు పూర్తి చేయకపోతే జెసిబి తో తామే కూల్చివేస్తామని కేంద్ర మంత్రి బండి సంజయ్ హెచ్చరించారని గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో గంగాడి కృష్ణారెడ్డి రైల్వే అధికారులను, కాంట్రాక్టర్ ను త్వరితగతిన పనులు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్ రెడ్డి, కమలాపూర్ మండల అధ్యక్షులు ర్యాకం శ్రీనివాస్, జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి బండి కోటేశ్వర్, మండల ప్రధాన కార్యదర్శి భూపతి ప్రవీణ్ పాల్గొన్నారు.

# విద్యార్థులకు కరాటేలో నైపుణ్య శిక్షణ ఇచ్చిన కరాటే మాస్టర్ యాదయ్య

*జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:*

భారతదేశంలోనే కరాటే లో కరీంనగర్ జిల్లాలో జమ్మికుంట పట్టణానికి చెందిన అరుదైన అనుభవం కలిగిన డాక్టర్ సుంకరి యాదయ్య మాస్టర్ ఆధ్వర్యంలో సమ్మర్ క్యాంపులో భాగంగా ఉచితంగా 35 మందిని ఉన్నతమైన స్థానంలో కరాటేలో ప్రావీణ్యం పొందే విధంగా సూచనలు, సలహాలతో పాటు కరాటే ను నేర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా డాక్టర్ తిరుపతయ్య ఐడియాట్రిక్ స్పెషలిస్ట్, మాజీ బీజేవైఎం రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ దొడ్డే వేణుగోపాల్, మల్లయ్య, మహేందర్ తదితరులు ఈ ప్రోగ్రాంలో



ఉన్నతమైన విద్యార్థులకు అర్హతకు సంబంధించిన విద్యార్థులకు సర్టిఫికెట్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య అతిథుల అందరికి డాక్టర్ యాదయ్య ఆధ్వర్యంలో అభినందనలు తెలియజేశారు.

# పిల్లలను అంగన్వాడీలో చేర్పించండి కలెక్టర్ పమేలా సత్పతి

*కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:*

పిల్లల పరిపూర్ణ మానసిక వికాసానికి,శారీరక ఎదుగుదలకు అంగన్వాడీలో చేర్పించాలని కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.రాష్ట్రవ్యాప్తంగా బుధవారం నుండి అంగన్వాడీ కేంద్రాలు పున: ప్రారంభమైన నేపథ్యంలో నగరంలోని కార్ఖానా గడ్డ అంగన్వాడి కేంద్రంలో ప్రారంభ వేడుకలుపండుగ వాతావరణంలో ఘనంగా నిర్వహించారు. కొత్తగా అంగన్వాడిలో చేరిన పిల్లల తల్లిదండ్రులను కేంద్రాలకు ఆహ్వానించారు. చిన్నారుల సందడిలో వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ వేడుకలకు హాజరైన కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ 3 నుండి ఆరేండ్ల లోపు పిల్లందరినీ అంగన్వాడీ కేంద్రాల్లో చేర్పించాలన్నారు. ప్రైవేట్, కార్పొరేట్ కు ధీటుగా అంగన్వాడీ కేంద్రాల్లో ఆట పాటలతో కూడిన విద్య అందిస్తారని తెలిపారు. నూతన సిలబస్ తో సమగ్ర శిక్షణ పొందిన టీచర్లు బోధిస్తున్నారని అన్నారు. ప్రతి రోజూ పోషకాలతో కూడిన ఆహారం అందించడంతో పాటు పిల్లల వయస్సుకు తగిన ఎత్తు, బరువుతో ఉండేలా చూస్తారని, ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహిస్తారని తెలిపారు. ఈ నెల 17 వరకు అమ్మ మాట అంగన్వాడీ బాట కార్యక్రమం ద్వారా అంగన్వాడీ కేంద్రాల్లో ఎక్కువ మంది చేరేలా చూడాలని ఐసిడిఎస్ సిబ్బందికి సూచించారు. అంగన్వాడీ పునః ప్రారంభం సందర్భంగా పిల్లలకు కోడిగుడ్డు బిర్యానీ సిద్ధం చేయగా కలెక్టర్, అడిషనల్ కలెక్టర్ చేతుల మీదుగా పిల్లలకు వడ్డించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, సీడీపీఓ సబిత పాల్గొన్నారు.




# జాతీయ స్థాయి డాన్స్ పోటీలో ప్రతిభ ప్రదర్శించిన జమ్మికుంట విద్యార్థులు

*జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:*

బుధవారం హన్మకొండ అంబేద్కర్ భవన్ లో మెగా కమల క్రాంతి వారి ఆధ్వర్యంలో జరిగిన నేషనల్ లెవల్ కూచిపూడి డాన్స్ జూనియర్ సోలో విభాగంలో స్పెషల్ కన్సోలేషన్ అవార్డును చిన్నారి బాదెల జోష్వీక, బాదెల యశస్విని గెలుచుకున్నారు. వీరు జమ్మికుంట జోష్వీక నాట్య కళాక్షేత్రం తరపున పాల్గొన్నారు. వీరి గురువు స్వప్న లత బాదెల ఈ కార్యక్రమానికి ప్రముఖ సినీ నృత్య దర్శకులు భాను అతిథిగా వచ్చి చిన్నారులకు అవార్డులను అందజేశారు.



# అంగన్‌వాడీ దారి..అభివృద్ధికి రహదారి

**-పిల్లల భవిష్యత్ అంగన్‌వాడీ విద్యతోనే ప్రారంభం**

**-మహదేవపూర్ సిడిపిఓ ఆర్.రాధిక రెడ్డి**

**-గ్రామాల్లో అమ్మ మాట అంగన్‌వాడీ బాట కార్యక్రమాలు**

*మహదేవపూర్, జూన్ 11, ప్రభాతవార్త*

అమ్మ మాట అంగన్‌వాడీ బాట కార్యక్రమాలలో భాగంగా మహదేవపూర్ ప్రాజెక్టు పరిధిలోని అన్ని అంగన్‌వాడీ కేంద్రాలలో నిర్వహించడం జరుగుతుందని మహదేవపూర్ సిడిపిఓ ఆర్.రాధిక రెడ్డి తెలిపారు. మహదేవపూర్ మండలంలోని ఎలికేశ్వరం, మేడిగడ్డ అంగన్‌వాడీ కేంద్రాలలో నిర్వహిస్తున్న అమ్మ మాట అంగన్‌వాడీ బాట కార్యక్రమానికి సిడిపిఓ రాధిక రెడ్డి ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈసందర్భంగా సిడిపిఓ



మాట్లాడుతూ..రెండున్నర సంవత్సరాల నుండి 5సంవత్సరాల లోపు పిల్లలను అంగన్‌వాడీ కేంద్రాలకు పంపించాలని తల్లులకు వివరించారు. 3సంవత్సరాలు నిండిన పిల్లలను, తల్లులను అంగన్‌వాడీ సెంటర్‌కు ఆహ్వానించారు. సెల్ఫీ విత్ మై అంగన్‌వాడీలో పిల్లల తల్లులతో ఫోటో దిగడం జరిగిందన్నారు. అదేవిధంగా గ్రామాల్లో అంగన్‌వాడీ బడిబాట ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించారు. అంగన్‌వాడీ కేంద్రాలలో ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా పూర్వ ప్రాథమిక విద్య అందించడం జరుగుతుందని వివరించారు. సెంటర్‌లో ఫ్రీ స్కూల్ కిట్, వర్క్‌బుక్స్ పిల్లలకు బుక్స్‌తో సైన్స్, తెలుగు, ఇంగ్లీష్, గణితం, ఆర్ట్స్ అండ్ క్రాఫ్స్ బుక్స్‌తో టీచర్లు నూతన సిలబస్‌ను బోధించడం జరుగుతుందన్నారు. ఫ్రీ స్కూలు పిల్లలకు ఆట, పాట, కథ, సృజనాత్మకత శాస్త్రీయ పరిజ్ఞానం ద్వారా పిల్లలకు సమగ్రాభివృద్ధి అంగన్‌వాడీ కేంద్రం లోనే జరుగుతుందన్నారు. కావున రెండున్నర సంవత్సరాల నుండి 5సంవత్సరాల లోపు పిల్లలందరిని అంగన్‌వాడికి 100% నమోదులు జరగాలని వివరించారు. వారానికి రెండు రోజులు అంగన్‌వాడీ కేంద్రంలో ఎగ్ బిర్యాని పెడుతున్నారని వివరించారు. అన్ని అంగన్‌వాడీ కేంద్రాలలో గంట కొట్టడం జరుగుతుందని వివరిస్తూ బడిబాట ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్ రమాదేవి, స్కూల్ టీచర్స్, పంచాయతీ కార్యదర్శి, ఏఎన్ఎం, ఆశావర్కర్, అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు, తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.

## ఆరుగురు యువకులు మరణించడం విషాధకరం

**-పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ**

**-బాధిత కుటుంబాలకు ఎంపీ పరామర్శ**

*మహముత్తారం/మహదేవపూర్, ప్రభాతవార్త*



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలోని మేడిగడ్డ బ్యారేజీలో ఈతకు వెళ్లి ప్రమాదవశాత్తు మృతిచెందిన బాధిత కుటుంబాలను బుధవారం పెద్దపెల్లి పార్లమెంట్ సభ్యుడు గడ్డం వంశీకృష్ణ పరామర్శించాడు. ముందుగా ఎంపీ మహాదేవపూర్ మండలంలోని అంబట్ పల్లి గ్రామానికి చెందిన పట్టి మధుసూదన్, పట్టి శివమనోజ్, తోగరి రక్షి త్, కర్ణాల సాగర్‌ల కుటుంబ సభ్యులను పరామర్శించి బాధిత కుటుంబాలకు ధైర్యం చెప్పి ఆర్థిక సాయం అందించారు. అలాగే మహముత్తారం మండలం కొర్లకుంట గ్రామానికి బొల్లెడ్ల పండు, స్తంభంపల్లి(పివి) గ్రామానికి చెందిన పసుల రాహుల్ కుటుంబ సభ్యులను పరామర్శించి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకుని ఆర్థిక సాయం అందించారు. అనంతరం ఎంపీ మాట్లాడుతూ..ఇంత చిన్న వయసులో ఆరుగురు యువకులకు ఇలాంటి విషాదం జరగడం దురదృష్టకరమన్నారు.బాధిత కుటుంబాలు అధైర్య పడద్దని తాను ఎల్లవేళలా సహకరిస్తూ అండగా ఉంటానని భరోసానిచ్చారు.

## రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి

**-కాటారం తహాశీల్దార్ ఏ.నాగరాజు**

**-భూ భారతి రెవెన్యూ సదస్సులలో దరఖాస్తుల వెల్లువ**

*కాటారం, జూన్ 11, ప్రభాతవార్త*



భూ సమస్యలు కలిగిన ప్రతి ఒక్కరూ మండలంలో నిర్వహిస్తున్న భూ భారతి రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని కాటారం తహాశీల్దార్ ఏ.నాగరాజు అన్నారు. బుధవారం కాటారం మండలంలోని కంబలపాడు, గుంద్రాత్‌పల్లి సదస్సులను నిర్వహించారు. కంబాలపాడు 87 దరఖాస్తులు, గుంద్రాత్‌పల్లి 85 మొత్తం కలిపి 172దరఖాస్తులు వచ్చినట్లు తహాశీల్దార్ తెలిపారు. ఈసందర్భంగా తహాశీల్దార్ నాగరాజు మాట్లాడుతూ.. దరఖాస్తులు వచ్చిన వాటిలో సాధ్యసాధ్యాలను పరిశీలించి పరిష్కరానికి కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. భూ సమస్యలు కలిగి ఉన్న వారు మీ గ్రామాలలో ఏర్పాటు చేస్తున్న సదస్సులలో దరఖా స్తులు అందించి సమస్యలను పరిష్కరించుకోవాల్సిందిగా తెలిపారు. వారితో పాటు నాయబ్ తహాశీల్దార్ మార్క రామ్ మోహన్ గౌడ్, భూ భారతి మండల కో-ఆర్డినేటర్ కొట్టె శ్రీహరి, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## నాగరాజు మృతికి కారకులైన వారిని సస్పెండ్ చేయాలి

**-బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు కేదారి గీత**

*మహదేవపూర్, జూన్ 11, ప్రభాతవార్త*



వైద్యుల నిరక్ష ్యంతో మృతిచెందిన ఎల్కేశ్వరంకి చెందిన నాగరాజు నాగరాజు మృతి చెందినట్లు బిఆర్ఎస్ పార్టీ మంథని నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు కేదారి గీత ఆరోపించారు. నాగరాజు మృతికి కారకులైన వైద్యులను వెంటనే సస్పెండ్ చెయ్యాలని డిమాండ్ చేస్తున్నట్లు బుధవారం ప్రకటనలో పేర్కొన్నారు. వారి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నుండి పేదవాడికి ఆరోగ్యం బాగా లేక ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్తే పట్టించుకునే నాధుడే కరువయ్యారన్నారు. రోగం నయమవడం కాదు కదా స్మశానానికి పంపుతున్నారని, స్థానిక మంత్రి స్పందించి వెంటనే నాగరాజు మృతికి కారకులైన డాక్టర్‌ను వెంటనే సస్పెండ్ చేసి, నాగరాజు కుటుంబాన్ని ఆదుకోవడంతో పాటు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని, మృతుని కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లు, అలాగే మృతుని సోదరునికి ఉద్యోగం ఇప్పించాలని బిఆర్ఎస్ పార్టీ నుండి డిమాండ్ చేస్తున్నామన్నారు. మృతుని బంధువులు కలెక్టరేట్ ముందు ధర్నా చేసిన పట్టించుకున్న వారే లేరని, పేదవాడి చావు ప్రభుత్వానికి ఇంత నిరక్ష ్యమా అని అన్నారు. చాలా బాధాకరమైన సంఘటన మహదేవపూర్ సామాజిక ఆసుపత్రి వద్ద ఎక్కడ ఉద్రిక్త పరిస్థితి నెలకొంటుందని, డెడ్ బాడీకి పోస్టుమార్టం నిర్వహించి అంబులెన్స్‌లో పోలీసులను ఇచ్చి స్వగ్రామానికి తరలించి హడావుడిగా అంత్యక్రియలు నిర్వహించడం ఆశ్చర్యానికి లోను చేస్తుందన్నారు. ఈ సంఘటన చాలా బాధాకరమైనదని, జిల్లా కలెక్టర్ అలాగే స్థానిక మంత్రి చర్యలు చేపట్టి ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.

## పుట్టిన రోజు వేడుకల్లో పాల్గొన్న పక్కల సడవలి

*మహముత్తారం, జూన్ 11, ప్రభాతవార్త*

మహముత్తారం మండలం నర్సింగాపూర్ గ్రామానికి చెందిన హట్కర్ శ్రీనివాస్ కుమారుడు(విరాట్) మొదటి పుట్టిన రోజు వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పక్కల సడవలి పాల్గొని ఆశీర్వదింపజేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లక్కిరెడ్డి శ్రీనివాసరెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు ఖయ్యూం, మాజీ వార్డుమెంబర్లు సుధాకర్ రెడ్డి, నరేష్, సీనీయర్ నాయకులు పుల్లారెడ్డి, యువజన కాంగ్రెస్ నాయకులు రాజు, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌తో గేదె మృతి

*కాటారం, జూన్ 11, ప్రభాతవార్త*



కాటారం మండలంలోని బయ్యారం గ్రామంలో విద్యుత్ షాక్‌తో గేదె మృతి చెందిన సంఘటన బుధవారం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన చినాల సమ్మయ్య అనే రైతుకు చెందిన గేదె విద్యుత్ స్థంభం సపోర్టు వైరుకు తగిలి అక్కడికక్కడే మృతి చెందింది. దీంతో బాధిత రైతు, స్థానికులు ప్రభుత్వం తరపున నష్టపరిహారం అందేవిధంగా చూడాలని కోరారు.

## భూ సమస్యల పరిష్కారం కోసమే భూభారతి

**-అదనపు కలెక్టర్ సంధ్యారాణి**

*నల్లబెల్లి, జూన్ 11, ప్రభాతవార్త*

భూ సమస్యలను పరిష్కరించడం కోసమే రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భూభారతి కార్యక్రమాన్ని చేపట్టిందని ఈ కార్యక్రమాన్ని అన్నదాతలు సద్వినియోగపరుచుకోవాలని వరంగల్ జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణి రైతులకు సూచించారు.మండలంలోని ముచింపుల, కొండాపూర్ గ్రామాలలో మంగళవారం భూభారతి రెవెన్యూ సదస్సులు జరిగాయి.ముచింపుల,కొండాపూర్ గ్రామంలోని రెవెన్యూ సదస్సును జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణి పరిశీలించిన అనంతరం రైతుల సమస్యలను అడిగి తెలుసుకోవడంతో పాటు దరఖాస్తుల స్వీకరణ పారదర్శకంగా జరగాలని అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత చాలా సంవత్సరాల నుండి భూ సమస్యలతో ఇబ్బంది పడుతున్న రైతులకు ఆ సమస్యలను పరిష్కరించడం కోసమే ఈ భూ భారతి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఈ కార్యక్రమాన్ని రైతన్నలు సద్వినియోగపరచుకోవాలన్నారు.అనంతరం రైతు భూ సమస్యలపై ఆమె అవగాహన కల్పించారు.ఈ నేపథ్యంలో ముచింపుల గ్రామం నుండి 205 దరఖాస్తులు రాగా కొండాపూర్ గ్రామం నుండి 112 దరఖాస్తులు వచ్చినట్లు ఎక్కువగా లావుని పట్టా,సాదాబైనామా,వారసత్వం,డిజిటల్ సంతకాల దరఖాస్తులు వచ్చినట్లు తాసీల్ధార్ ముప్పు కృష్ణ తెలిపారు.అనంతరం కొండాపూర్ గ్రామంలోని ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులను తాసీల్ధార్ ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు.



## ఎంపిని కలిసిన మాలమహానాడు నాయకులు

*కాటారం, జూన్ 11, ప్రభాతవార్త*

పెద్దపల్లి ఎంపి గడ్డం వంశీకృష్ణను బుధవారం మాలమహానాడు నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా శాలువతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో మాలమహానాడు నాయకులు పంతకాని సడవలి, మెండ మల్లికార్జున్ రావు, బోడ బాపు, బోడ రాజు, బాణాల మల్లేష్‌తో పాటు తదితరులు ఉన్నారు.

## ట్రాక్టర్‌ల తాళాలను అప్పగించిన పంచాయతీ కార్యదర్శులు

*కాటారం, జూన్ 11, ప్రభాతవార్త*

రాష్ట్ర పంచాయతీ కార్యదర్శుల జేఏసీ కార్యచరణలో భాగంగా బుధవారం గ్రామ పంచాయతీలలో ఆర్థిక నిధుల కొరత దృష్ట్యా ట్రాక్టర్‌ల తాళాలను పంచాయతీ కార్యదర్శులు కాటారం ఎంపిడిఓ అడ్డూరి బాబుకు అప్పగించినట్లు తెలిపారు. ట్రాక్టర్‌లలో డిజీల్ పోసి నడపలేని స్థితిలో గ్రామ పంచాయతీ కార్యదర్శులం ఉన్నామని కావున సంబంధిత గ్రామ పంచాయతీ ట్రాక్టర్‌ల తాళాలను అప్పగించడం జరిగిందని పంచాయతీ కార్యదర్శులు తెలిపారు.